# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 14


గురువారం, అక్టోబర్ 19, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## పవన్‌తో కిషన్ రెడ్డి భేటీ



**హైదరాబాద్, అక్టోబరు 18, (వాయిస్ టుడే):** లంగాణ ఎన్నికల్లో బీజేపీ గేర్ మార్చినట్టు కనిపిస్తోంది. ఓ వైపు అభ్యర్థులను ఖరారు చేసే కసరత్తు చేస్తూనే మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తోంది. అందులో భగంగానే జనసేన మద్దతు కోరారు. పవన్ కల్యాణ్తో ప్రత్యేకంగా సమావేశమైన బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. ఈ ఎన్నికల్లో మద్దతు ఇవ్వాలని రిక్వస్ట్ చేసినట్టు తెలుస్తోంది.తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే రానుంది. ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించేసి రాజకీయ రణ క్షేత్రంలో దూసుకెళ్తోంది. కాంగ్రెస్ కూడా మొదటి జాబితాను ప్రకటించింది. ఇవాళ్టి నుంచి రాహుల్ , ప్రియాంక తెలంగాణలో పర్యటించనున్నారు. ఇప్పుడు బీజేపీ కూడా స్పీడ్ పెంచినట్టు కనిపిస్తోంది.



# ప్రణయ్‌కు ప్రభుత్వ ఉద్యోగం


### ప్రవల్లిక కుటుంబానికి అండగా ఉంటాం: కేటీఆర్ భరోసా

**హైదరాబాద్, అక్టోబరు 18, (వాయిస్ టుడే):** ప్రవలిక అనే అమ్మాయి చనిపోతే కొందరు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. ప్రవలిక కుటుంబం తన దగ్గరకు వచ్చారని తెలిపారు. ప్రవలికను కొందరు వేదించారని చెప్పారని అన్నారు. ప్రవలిక కుటుంబానికి న్యాయం చేస్తానని హామీ ఇచ్చామని తెలిపారు. ప్రవలిక తమ్మునికి ఉద్యోగం ఇస్తామని చెప్పామని మంత్రి కేటీఆర్ అన్నారు.



# కమలాకర్ అన్నపై పోటీ చేసేందుకు ధైర్యం లేదు

### కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే రాష్ట్రం ఆగమైతది.. కరీంనగర్ ప్రజా ఆశీర్వాద సభలో కేటీఆర్



- 50 ఏళ్ల కింద మన తాతలు చేసిన తప్పులు ఇప్పుడు మళ్లీ చేయొద్దు
- జాబ్ క్యాలెండర్‌తో ఏటా కొలువుల భర్తీ.. అవసరమైతే టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన
- విద్య, వైద్యం, సంక్షేమం, అభివృద్ధిలో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం
- కేసీఆర్ బీమాతో 93 లక్షల కుటుంబాలకు లబ్ధి

**కరీంనగర్:** తొమ్మిదన్నరేళ్ల పసిగుడ్డు తెలంగాణను ఇతరుల చేతుల్లో పెట్టవద్దని.. మన తాతలు చేసిన తప్పులను ఇప్పుడు మీరు చేయవద్దని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కె.తారకరామారావు ఓటర్లకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే తెలంగాణ ఆగమవుతుందని పేర్కొన్నారు. గత తొమ్మిదిన్నరేళ్లలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని.. ఇది ఇలాగే కొనసాగాలంటే మరోసారి కారును, కేసీఆర్‌ను ఆశీర్వదించాలని కోరారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో గంగుల కమలాకర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాఆశీర్వాద సభలో కేటీఆర్ ప్రసంగించారు. ఈ వివరాలు ఆయన మాటల్లోనే.. "2009 నవంబర్ 29న కేసీఆర్ కరీంనగర్‌లో తలపెట్టిన దీక్షతో రాష్ట్రంలో అగ్గిరేగింది. ఈసారి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు పార్టీ పుట్టించే మంటల్లో కాంగ్రెస్, బీజేపీ దహించుకుపోవాలి. కరీంనగర్‌లో రోడ్లు, డ్రైనేజీ బాగయ్యాయి. నాణ్యమైన కరెంటు, సాగునీరు, తాగునీరుకు ఢోకాలేదు. కాళేశ్వరం నుంచి నీటిని ఎత్తిపోయడంతో దిగువ, మధ్య మానేరు రిజర్వాయర్లు కళకళలాడుతున్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సజీవ జలధారగా మార్చిన అపర భగీరథుడు కేసీఆర్. ఒక్క మెడికల్ కాలేజీ లేని పాత ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నేడు నాలుగు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు వచ్చాయి. గంగుల కమలాకర్ నేతృత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం 1,001 గురుకులాలను ప్రారంభించుకున్న ఏకైక రాష్ట్రం మనది. గిరిజనులకు 6 నుంచి 10 శాతానికి రిజర్వేషన్లు పెంచుకున్నాం. తండాలను పంచాయతీలుగా చేసుకున్నాం.

**మతం పేరిట వచ్చేవారికి చెంపపెట్టు**

గంగుల కమలాకర్ మీద పోటీ అంటే పోచమ్మ గుడి ముందు పొట్టేలు కట్టేసినట్టే ఉంది. కాంగ్రెస్, బీజేపీలు పోటీ కోసం బీఫారాలు ఇస్తామన్నా మాకొద్దంటూ ఆ పార్టీల వాళ్లు తప్పించుకుపోతున్నారు. ఇక్కడున్న - 2లో




రాష్ట్రంలో మైనార్టీ పిల్లల కోసం ఏర్పాటు చేసిన 205 స్కూళ్లలో 75,000 మంది నాణ్యమైన విద్య అభ్యసిస్తున్నారు. కొందరు ఆరోపిస్తున్న ట్లుగా బీజేపీతో బీఆర్ఎస్ చెలిమి చేస్తే.. మైనార్టీల కోసం రూ.13,000 కోట్లు ఖర్చు చేస్తామా? ఇవతల చావు నోట్ల తలపెట్టి తెలంగాణను సాధించిన కేసీఆర్ ఉన్నారు.. అవతల ఉద్యమంలో రాజీనామా చేయాలంటే అమె రికా పారిపోయిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఓటుకునోటు కేసులో అడ్డంగా దొరికిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనే థర్డ్ క్లాస్ క్రిమినల్ ఉన్నారు. తెలంగాణ ఎవరి చేతిలో ఉండాలో మీరే ఆలోచించాలి.

# బీజేపీ తొలి జాబితా రెడీ!

### నేటి రాత్రి పార్టీ సీఈసీ భేటీలో గ్రీన్‌సిగ్నల్ వచ్చే చాన్స్

### ఢిల్లీ వెళ్లిన కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, డీకే అరుణ, ఈటల, ఇతర నేతలు

**హైదరాబాద్:** బీజేపీ అసెంబ్లీ అభ్యర్థుల తొలి జాబితాపై రాష్ట్ర స్థాయిలో కసరత్తు పూర్తయింది. గురువారం రాత్రి ఢిల్లీలో జరగనున్న పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) భేటీలో, లేదా ఉన్నతస్థాయి సమావేశంలో అభ్యర్థులపై చర్చించి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రాధాన్యతాంశాల వారీగా తెలంగాణ అభ్యర్థుల జాబితాపై చర్చ రాత్రికల్లా ముగిస్తే వెంటనే 40మందితో తొలి జాబితా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని ముఖ్య నేతలు చెప్తున్నారు. ఒకవేళ ఆలస్యమైతే శుక్రవారం ఉదయం లేదా తర్వాతిరోజున - 2వ పేజీలో



# నా మీద పోటీ చేయండి

**హైదరాబాద్, అక్టోబరు 18, (వాయిస్ టుడే):** దమ్ముంటే నా మీద నువ్వు పోటీ చెయ్యి ఓవైసీ అంటూ గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ సవాల్ విసిరారు. గోషామహల్ లో అభ్యర్థులను నిలబెట్టాలని ఎంఐఎం నేతలకు రేవంత్ రెడ్డి అడుగుతున్నాడని కీలక వ్యాఖ్యలు చేశారు. గోషామహల్ లోనే దారుసలెం, ఎంఐఎం ఆఫీస్ లు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోషామహల్ లో అభ్యర్థులను ఎందుకు నిలబెట్టరు అని రేవంత్ రెడ్డి అడుగుతున్నడని తెలిపారు. రేవంత్ రెడ్డి అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పే ధైర్యం ఒవైసీలకు లేదని అన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ ప్రభుత్వ కాళ్ళు పట్టుకొని, ఇల్లీగల్ దందాలు చేసే చరిత్ర ఒవైసీ లది అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. అభ్యర్థులను నిలబెట్టి బ్లాక్ మెయిల్ దందాలు మొదలు పెట్టింద్రని అన్నారు. ఒవైసీ కుటుంబమే అభివృద్ధి చెందుతోంది తప్ప ముస్లిం వర్గాలు కాదని కీలక వ్యాఖ్యలు చేశారు. ముస్లింలను ఓట్లు అడగను, వాళ్ళు నాకు ఒట్లేయరు, వాళ్ళ ఓట్లు నాకు అవసరం లేదని అన్నారు గోషామహల్ లో ఓవైసీ అభ్యర్థులతో బిజినెస్ చేస్తాడని అన్నారు. ఇక్కడ ఎవరికి టికెట్ ఇవ్వాలి, ఎవరు నిలబడాలో ఎంఐఎం పార్టీ ఆఫీస్ నుంచే డిసైడ్ అవుతదని తెలిపారు. 2014 ఎన్నికల్లో ముకేష్ గౌడ్ కు మద్దతు ఇచ్చేందుకు ఒవైసీ డబ్బులు తీసుకున్నాడని అన్నారు. 2018 ఎన్నికల్లో బీఅర్ఎస్ అభ్యర్థిని దారుసలేం నుంచే డిసైడ్ - 2వ పేజీలో



# శ్రీశైలం ఎవరి జాగీరు కాదు..

- రైతుబంధు, దళితబంధుకు రాంరాం
- జడ్చర్ల, మేడ్చల్ ప్రజా ఆశీర్వాద సభల్లో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ విమర్శలు
- కర్ణాటకలో 20 గంటలు కరెంటు ఇస్తామని కాంగ్రెస్ మాట తప్పింది... ఆ పార్టీ వల్లే తెలంగాణలో 60 ఏళ్లు గోస.. మళ్లీ నమ్మితే మోసపోతాం
- కోర్టుల్లో కేసులు వేసి ప్రాజెక్టులను ఆపాలని చూశారు
- పాలమూరు ఎత్తిపోతలకు సొర్సుగా ఎంపిక చేశాం

**మహబూబ్‌నగర్/ మేడ్చల్ జిల్లా:** నిన్నగాక మొన్న కర్ణాటకలో గెలిచిన కాంగ్రెస్ పార్టీ 20 గంటలు కరెంటు ఇస్తామని మాట తప్పిందని.. ఒకవేళ ఇక్కడ కూడా కాంగ్రెస్ వస్తే కాటగలుస్తామని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు వ్యాఖ్యానించారు. వ్యవసాయానికి మూడు గంటల కరెంటు చాలని కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడే మాట్లాడాడని గుర్తు చేశారు. వాళ్లొస్తే కరెంటుకు కటకట తప్పదని.. రైతుబంధుకు రాంరాం, దళితబంధుకు జైభీం అంటూ ఆపేస్తారని ఆరోపించారు. అడ్డం పొడుగు ఏదో మాట్లాడి గోల్‌మాల్ చేయాలని చూస్తున్న వారి మాటలను నమ్మి మోసపోవద్దని పేర్కొన్నారు. అందరికీ - 2లో

# కాంగ్రెస్ పార్టీని గెలిపించండి




### రామాంజాపూర్ సభలో రాహుల్, ప్రియాంక పిలుపు

- బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలు ఒక్కటే..
- మోదీ రిమోట్ ద్వారా నడుస్తోంది
- విపక్ష నేతలందరిపై కేసులు పెట్టినా కేసీఆర్‌పై ఒక్క కేసు పెట్టలేదు
- ఆరు గ్యారంటీ స్కీమ్‌లు అమలు చేసి తీరుతాం
- సమ్మక్క, సారలమ్మ జాతరను జాతీయ పండుగగా నిర్వహిస్తాం

**వరంగల్:** స్వాతంత్ర్యం కోసం సాగిన పోరాటంలోంచి పుట్టిన కాంగ్రెస్, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే క్రమంలో ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందని, కానీ ఇది ప్రస్తుతం దొరల తెలంగాణగా మారిందని ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు ధ్వజమెత్తారు. దొరల తెలంగాణను ప్రజల తెలంగాణగా మార్చేందుకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతిచ్చి గెలిపించాలని విజ్ఞప్తి - మిగతా 2వ పేజీలో

# 130 కోట్లకు చేరిన సొమ్ము



**హైదరాబాద్, అక్టోబరు 18, (వాయిస్ టుడే):** తెలంగాణ వ్యాప్తంగా తనిఖీల్లో 130 కోట్ల నగలు, నగదును సీజ్ చేశారు పోలీసులు. గుట్టలుగుట్టలుగా పట్టుబడు తున్న డబ్బును చూసి అధికారులు సైతం అశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లు దాగిన బ్లాక్ మనీ సొమ్ము.. ఇప్పుడు ఒక్కొక్కటిగా బయటపడు తున్నాయ్. చెక్ పోస్టుల వద్ద నోట్ల కట్టలు గుట్టలుగా బయటకొస్తున్నాయి. తెలంగాణ దంగల్లో మనీ, మందు పంపిణీపై ఈసీ నిఘా పెంచింది. ఈసీ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా తనిఖీలు ముమ్మరమయ్యాయి. టచ్ చేస్తే క్యాష్ కోట్లలో పట్టుబడుతోంది. నగదుతో పాటు ఈసారి నగలు జిగల్మే న్నాయి. మియా పూర్లో ఓ కారులో 17 కేజీల బంగారం.. 17 కేజీల వెండిని స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఇక కవాడీగూడలో 2 కోట్ల 9 లక్షల క్యాష్ పట్టుపడింది. తనిఖీల్లో క్యాష్ కన్నా గోల్డ్ ఎక్కువగా తళుక్కుమంటోంది. ఇప్పటి వరకు దాదాపు 56 కోట్ల నగదు పట్టుపడింది. అందుకు దీటుగా దగ్గర దగ్గర 39కోట్ల విలువైన నగలను సోదాల్లో సీజ్ చేశారు అధికారులు. పట్టుబడిన బంగారం 2లో




# అరవింద్ X కవిత

**నిజామాబాద్, అక్టోబరు 18, (వాయిస్ టుడే):** తెలంగాణ రాజకీయాల్లో నిజామాబాద్ ఎప్పుడూ హాట్ హాట్గానే ఉంటుంది. అక్కడ ఎంపీగా ఉన్న బీజేపీ నేత అరవింద్ సమయం వచ్చినప్పుడల్లా బీఆర్ఎస్పై విమర్శలు చేస్తుంటారు. నేరుగా కేసీఆర్ ఫ్యామిలీని టార్గెట్ చేస్తుంటారు. ముఖ్యంగా కవితపై ఆరోపణలు చేస్తుంటారు. ఇప్పుడు ఎన్నికలు నడుస్తున్న టైంలో కామెంట్స్ స్థాయి పెరిగింది. అదే నిజామాబాద్ పొలిటికల్ సర్కిల్లో డిస్కషన్ 2లో

వాయిస్ టుడే
జనగళం - మనసేత్రం
హైదరాబాద్
గురువారం, అక్టోబర్ 19, 2023

# షర్మిల@కొడంగల్



- సామాజిక - ప్రాంతీయ సమీకరణలు తనకు కలిసి వస్తాయని..
- రేవంత్ వర్సస్ పట్నం మధ్య పోటీ...
- షర్మిలకు కలిసి వస్తుందనేది నేతల అంచనా...
- సర్వేలు చేయంచుకుంటున్న షర్మిల

*ఎన్నికల ముహూర్తం దగ్గర పడటంతో తెలంగాణ రాజకీయం వేడెక్కుతోంది ... కాంగ్రెస్ అభ్యర్థుల కసరత్తు తుది దశకు చేరుకుంది... కేండెట్ల తొలి జాబితా ప్రకటనతో టీపీసీసీ చీఫ్ రేవంత్‌ను సొంత పార్టీ సీనియర్లు టార్గెట్ చేస్తూ..పార్టీని వీడుతున్నారు. అటు కాంగ్రెస్ లో విలీనం కోసం ప్రయత్నించిన షర్మిల ఇప్పుడు ఒంటరి పోరుకు సిద్ధమయ్యారు... పాలేరు నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించిన షర్మిల రెండో స్థానం నుంచి కూడా పోటీకి రెడీ అవుతున్నరంట... ఆ క్రమంలో షర్మిల ఇప్పుడు కొడంగల్ నుంచి పోటీకి సిద్ధం అవుతున్నట్లు జరుగుతున్న ప్రచారం ప్రాధాన్యత సంతరించుకుంది.*

*- హైదరాబాద్, అక్టోబరు 18, (వాయిస్ టుడే)*





తెలంగాణ కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుంది... ఇప్పటికే తొలి లిస్ట్ ప్రకటించిన కాంగ్రెస్ ఫైనల్ లిస్టులపై కసరత్తు మొదలుపెట్టింది... ఈ సారి కాంగ్రెస్ అధికారంలోకి ఖాయమని పార్టీ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు... మల్కాజ్‌గిరి ఎంపీ, టీపీసీసీ చీఫ్ రేవంత్ కొడంగల్ నుంచి మరోసారి పోటీకి సిద్ధమయ్యారు. 2018 ఎన్నికల్లో కొడంగల్ నుంచి రేవంత్ ఓడిపోయారు. అక్కడ గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి ఈ ఎన్నికల్లో మరోసారి గులాబీ పార్టీ అభ్యర్థిగా ఖరారయ్యారు ... పార్టీ అధ్యక్షుడిగా ఈ ఎన్నికల్లో రేవంత్‌కు ఇక్కడ గెలుపు అత్యంత ప్రతిష్టాత్మకంగా తయారైంది...

ఈ సమయంలోనే కొడంగల్ కేంద్రంగా సమీకరణాలు మారుతున్నాయి ... వైటీపీ అధినేత్రి షర్మిల ఇప్పటికే పాలేరు నుంచి పోటీకి సిద్ధమయ్యారు.. ఆమె రెండో స్థానంగా కొడంగల్ వైపు చూస్తున్నట్లు సమాచారం. వైటీపీపిని కాంగ్రెస్‌లో విలీనం చేయటానికి సిద్ధపడినా..రేవంత్ కారణంగానే షర్మిల ప్రతిపాదనలను కాంగ్రెస్ అమోదించలేదని చెబుతున్నారు ... తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల్లో షర్మిల జోక్యం వద్దంటూ రేవంత్ తన మద్దతు దారులతో కాంగ్రెస్ హైకమాండ్ వద్ద బలంగా వాదించారంట... అయితే తాను తెలంగాణకే పరిమితం అవుతానని షర్మిల తేల్చి చెప్పారు. ఫలితంగా కాంగ్రెస్‌తో షర్మిల ప్రయత్నాలు ఫలించలేదు.

దీంతో, ఇప్పుడు రేవంత్‌కు కొడంగల్‌లోనే షాక్ ఇవ్వాలని షర్మిల భావిస్తున్నారంట... తన పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని షర్మిల ప్రకటించారు ... తొలి నుంచి చెబుతున్నట్లుగా పాలేరుతో పాటుగా మరో స్థానం నుంచి పోటీ చేస్తానని ప్రకటించారు ... కొడంగల్‌లో సామాజిక - ప్రాంతీయ సమీకరణలు తనకు కలిసి వస్తాయని అంచనా వేస్తున్న షర్మిల..ఇప్పటికే అక్కడ సర్వేలు చేయించారనే ప్రచారం సాగుతోంది. రేవంత్ 2014లో కొడంగల్‌లో గెలిచారు ... 2018 ఎన్నికల్లో ఆయనకు షాక్ తగలింది .. ఈ సారి కూడా రేవంత్‌ను ఓడించేందుక బీఆర్ఎస్ పక్కా వ్యూహాలు అమలు చేస్తోంది ... తాజాగా రేవంత్ టార్గెట్‌గా మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేసారు... షర్మిల కొడంగల్‌లో పాదయాత్ర చేసిన సమయంలోనూ రేవంత్‌ను టార్గెట్ చేసారు... ఓటుకు నోటు కేసును ప్రస్తావించారు. మాజీ ఎమ్మెల్యే గుర్నాథరెడ్డి ఆ సమయంలో షర్మిలకు మద్దతుగా నిలిచారు.

**ఇప్పుడు గుర్నాథరెడ్డి తిరిగి కాంగ్రెస్‌కు మద్దతుగా నిలుస్తున్నా.. షర్మిల బరిలో ఉంటే ఆయన పాత్ర కీలకం కానుంది. సామాజిక సమీకరణాలు... పార్టీల బలాబలాల్లో రేవంత్ వర్సస్ పట్నం మధ్య పోటీ... షర్మిలకు కలిసి వస్తుందనేది వైటీపీ నేతల అంచనా... ఆ క్రమంలో అక్కడ సర్వేలు చేయంచుకుంటున్న షర్మిల .. వాటి ఫలితాల ఆధారంగా కొడంగల్ పైన తుది నిర్ణయం ప్రకటించే అవకాశం కనిపిస్తోందంటున్నారు..**

# 130 కోట్లకు చేరిన సోమ్ము

(మొదటి పేజీ తరువాయి)

జువెలర్స్ షాప్లకు సంబంధించిందని గుర్తించారు. ఐతే రశీదులు, సరైన వివరాలు చెప్పకపోవడంతో పట్టుబడిన బంగారు నగల్ని స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో వుందని తెలిసినా కూడా లెక్కా పత్రాల్లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు, నగదు బట్వాడా చేయడం సరికాదన్నారు. సరైన వివరాలు చెప్పకపోవడం వల్లే ఆ సొత్తును సీజ్ చేయాల్సి వచ్చిందన్నారు పోలీసులుఇప్పటి వరకు తనిఖీల్లో 130 కోట్ల విలువైన నగలు, నగదు స్వాధీనం చేసుకున్నట్టు ప్రకటించారు పోలీసులు. 72 కేజీల బంగారం..422 కిలోల వెండితో పాటు ఖరీదైన 42 డైమండ్లను స్వాధీనం చేసుకున్నారు. క్యాష్, గోల్డ్తో పాటు 2 కోట్ల 60 లక్షల విలువ చేసే మద్యాన్ని కూడా చేశామన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వారంలోనే 100 కోట్లకు పైగా సొత్తు దొరకడం తీవ్ర కలకాలంరేపుతుంది. ఇటు హైదరాబాద్ సహా జిల్లాల వారీగా తనిఖీలను ముమ్మరం చేశారు అధికారులు. ఎక్కడికక్కడ చెక్ పోస్టులను ఏర్పాటు చేసి ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా సోదా చేస్తున్నారు. మరోవైపు మనీ, మద్యం పంపిణీపై పొలిటికల్ సవాళ్లు- ప్రతిసవాళ్ల మోత మోగుతోంది. తెలంగాణ ఎన్నికల సంఘం నిర్వహించిన ఆల్ పార్టీ మీటింగ్లో పలువురు ఇదే అంశంపై ప్రధానంగా ఫిర్యాదు చేశారు. ఈసీ ఆదేశాలతో ఈసారైనా ప్రలోబాల పర్వానికి కళ్లెం పడుతుందా? లేదంటే మనీ, మద్యం ప్రవాహం మరింత కట్టలు తెగుతుందా?

# బీజేపీ తొలి జాబితా రెడీ!

(మొదటి పేజీ తరువాయి)

విడుదల చేయనున్నారని పేర్కొంటున్నారు. అయితే సీఈసీ/ఉన్నతస్థాయి భేటీకన్నా ముందే.. అంటే గురువారం ఉదయం బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీనడ్డాతో రాష్ట్ర పార్టీ ముఖ్య నేతలు ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. అభ్యర్థుల తొలి జాబితాకు సంబంధించి తమ కసరత్తు, 40మంది అభ్యర్థుల ముసాయిదాపై చర్చించి.. సీఈసీకి సమర్పించే జాబితాకు తుదిరూపం ఇవ్వనున్నట్టు తెలిసింది. వీలైతే సాయంత్రం ప్రధాని మోదీతోనూ రాష్ట్ర నేతల బృందం సమావేశమయ్యే అవకాశాలు ఉన్నట్టు సమాచారం.

**రోజంతా కసరత్తు చేసి..:** బీజేపీ ముఖ్య నేతలు బుధవారం పొద్దంతా హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి ప్రకాశ్ జవదేకర్ నివాసంలో, పార్టీ కార్యాలయంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ సమక్షంలో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేశారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్, రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ జి.వివేక్ వెంకటస్వామి తదితరులు ఈ సమావేశాల్లో పాల్గొన్నారు. బీసీ ఎజెండాతో తెలంగాణ ఎన్నికలకు వెళ్లాలన్న ప్రధాని మోదీ సూచనల మేరకు.. 40కి మందికిపైగా బీసీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిసింది.

**ఈ సీట్లపై ఏకాభిప్రాయం:** రాష్ట్ర నేతల చర్చల సందర్భంగా పోటీలేని, బలమైన క్యాండిడేట్లు ఉన్న నియోజకవర్గాలపై ఏకాభిప్రాయానికి వచ్చినట్టు తెలిసింది. ఇందులో అంబర్‌పేట (కిషన్‌రెడ్డి), హుజూరాబాద్ (ఈటల రాజేందర్), గద్వాల (డీకే అరుణ), దుబ్బాక (ఎం.రఘునందన్‌రావు), మునుగోడు (కోమటిరెడ్డి రాజగో పాల్‌రెడ్డి), మహబూబ్‌నగర్ (ఏపీ జితేందర్‌రెడ్డి), సూర్యాపేట (సంకినేని వెంకటేశ్వర్ రావు), కల్వకుర్తి (టి.ఆచారి), నిర్మల్ (మహేశ్వర్‌రెడ్డి), వరంగల్ ఈస్ట్ (ఎర్రబెల్లి ప్రదీప్‌రావు), వర్ధన్నపేట (కొండేటి శ్రీధర్), బోథ్ (సోయం బాపూరావు), ఖానాపూర్ (రమేశ్ రాథోడ్), మహబూబాబాద్ (హుస్సేన్‌నాయక్), చొప్పదండి (బోడిగె శోభ), మహేశ్వరం(అందెల శ్రీరాములు యాదవ్), భూపాలపల్లి (చందుపట్ల కీర్తి) తదితర నియోజకవర్గాలు ఉన్నాయి. మరికొన్ని నియోజకవర్గాలకు సంబంధించి రెండు పేర్లలో జాబితాను రూపొందించినట్టు తెలిసింది. ఇక బీఆర్ఎస్ నుంచి కేసీఆర్, కేటీఆర్ వంటి ముఖ్యనేతలు పోటీచేసే సెగ్మెంట్ల విషయానికొస్తే.. కామారెడ్డిలో ధర్మపురి అర్వింద్, గజ్వేల్‌లో ఈటల రాజేందర్, సిరిసిల్లలో బండి సంజయ్.. ఇలా బీజేపీ ముఖ్య నేతలను బరిలో నిలపాలనే అంశం కూడా చర్చకు వచ్చినట్టు తెలిసింది.

# అరవింద్ X కవిత

(మొదటి పేజీ తరువాయి)

పాయింట్గా మారిపోయింది. నిజామాబాద్లో మరోసారి ఎంపీ అరవింద్, ఎమ్మెల్సీ కవిత మధ్య వర్డ్స్ వార్ నడుస్తోంది. ఎన్నికల మేనిఫెస్టోలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీపై విమర్శలు చేసిన అరవింద్ హాట్ కామెంట్స్ చేశారు. జీవిత బీమా పేరుతో ప్రజలకు ఇవ్వడం ఏమో కానీ... కవితను ఉద్దేశిస్తూ నువ్వు చచ్చిపోతే 20 లక్షలు ఇస్తా... మీ అన్న చచ్చిపోతే పది లక్షలు ఇస్తా... మీ నాన్న చచ్చిపోతే అని మాట్లాడేశారు. చావు విమర్శలపై కవిత తీవ్రంగా స్పందిస్తున్నారు. ఎమోషన్ అయ్యారు. ప్రజలారా! మీ ఇంట్లో ఆడబిడ్డలను అంటే ఊరుకుంటారా? అని ప్రశ్నించారు. కవిత ఇంకా ఏమన్నారంటే...” తెలంగాణ ప్రజలకు నేను ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఆడబిడ్డనైన నన్ను అరవింద్ అనే మాటలు మీ ఆడపిల్లలను అంటే మీకు సమ్మతమేనా? నేను రాజకీయాల్లో ఉన్నా కాబట్టి, సీఎం కేసీఆర్ బిడ్డను కాబట్టి నన్ను ఏది అన్నా ఒప్పుకుందామా ? తెలంగాణలో ఇలాంటి రాజకీయాలను అనుమతిద్దామా ? “ అని ప్రజలను అడిగారు. నిజామాబాదులో ఓడిపోయిన తర్వాత హుందాగా ఉన్నానని చెప్పుకొచ్చారు కవిత. తన స్థాయి తాను సేవ చేసుకొని వెళ్లాలనన్నారు. కానీ ఎంపీగా విజయం సాధించిన వ్యక్తి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం మానేసి తనను, తన కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ విమర్శలు చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. ప్రజాసేవలో ఉన్నప్పుడు పని చేయకపోతే ప్రజలు ప్రశ్నిస్తారని, ప్రతిపక్షాలు నిలదీయాలని కానీ చచ్చిపోతే 20 లక్షలు ఇస్తా... మీ అన్న చచ్చిపోతే పది లక్షలు ఇస్తా... మీ నాన్న ఇట్లా అనడమేంటని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి భాషాప్రయోగం రాజకీయాల్లో ఎంత వరకు సమంజమని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమం టైంలో కూడా ఆంధ్రప్రదేశ్ వారిని ఇలా అమర్యాదగా మాట్లాడలేదన్నారు. ఎప్పుడైనా ఇష్యూబేస్డ్‌నే స్పందించామని గుర్తు చేశారు. అలాంటి మర్యాదతోనే రాజకీయాలు జరగాలని కోరుకునే వ్యక్తిగా ఓ వ్యక్తిని టార్గెట్ చేసే రాజకీయాలు వద్దని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇంకా ఏమన్నారంటే...”ఇదేం సంస్కారం అరవింద్! మీ లాంటి బూజు పట్టిన వ్యక్తులను మార్చాల్సిన టైం వచ్చేసింది. మేము మహిళలను రాజకీయాల్లోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్న సమయంలో... నిజామాబాద్ ఎంపీ మాట్లాడిన మాటలు మహిళలను రాజకీయాల్లోకి రాకుండా కట్టడి చేసేలా ఉన్నాయి.” అన్నారు. సానుభూతి కోసం కవిత ఎంత తాపత్రయ పడ్డా ప్రయోజనం లేదన్నారు ఎంపీ అరవింద్. వారి ఫ్యామిలీపై ఎలాంటి భాషతో తిట్టినా ప్రజలలో కనీసం ముగ్గురు కూడా బాధపడబోరని అన్నారు. మోడీ నుంచి కిషన్ రెడ్డి, తమ వరకు అందరినీ ఇష్టమొచ్చినట్టు అడ్డమైన భాష వాడి తిట్టిన తిట్ల సంగతి ఏంటని ప్రశ్నించారు. ఇప్పుడు మాత్రం ఎలక్షన్ల టైంలో సుభాషితాలు చెప్తే సానుభూతి రాదన్నారు.

# ప్రవల్లిక ఆత్మహత్య..13 మంది నేతలపై కేసులు

**హైదరాబాద్, అక్టోబరు 18, (వాయిస్ టుడే):** ప్రవళిక ఆత్మహత్య ఘటనలో పలువురు రాజకీయ నాయకులు, విద్యార్థి నేతలపై చిక్కడపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. విద్యార్థులు పెద్ద సంఖ్యలో సంఘటనా స్థలానికి చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ధర్నాకు దిగారు. అయితే విద్యార్థులకు మద్దతుగా అక్కడికి చేరుకున్న రాజకీయ నేతలు, విద్యార్థి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆందోళన చేసిన మొత్తం 13 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వారిపై ఐపిసి సెక్షన్స్ 143, 148, 341, 332 , 149 కింద కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్, అనిల్ కుమార్ యాదవ్, ఫిరోజ్ ఖాన్, కార్పొరేటర్ విజయ రెడ్డి, ఓయూ నేత సురేష్ యాదవ్, భాను ప్రకాష్, నీలిమ, జీవన్ లపై కేసులు నమోదు చేసిన్లు తెలిపారు. పోలీసులపై రాళ్లు రువ్వారని అభియోగాలపైన కేసులు నమోదైనట్లు తెలిపారు.



# శ్రీశైలం ఎవరి జాగీరు కాదు..

(మొదటి పేజీ తరువాయి)

మేలు చేసే పార్టీ బీఆర్ఎస్ ఒక్కటేనని, కారుకు ఓటేసి గెలిపించాలని కోరారు. బుధవారం జడ్చర్ల, మేడ్చల్‌లలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. ఆ అంశాలు ఆయన మాటల్లోనే.. “కాంగ్రెస్ పార్టీ నిన్నగాక మొన్న కర్ణాటకలో గెలిచింది. 20 గంటలు ఉచిత కరెంట్ ఇస్తామని హామీ ఇచ్చింది. ఏమైంది? కర్ణాటక ముఖ్యమంత్రి ఐదు గంటల కరెంటు ఇస్తామంటున్నారు. పొద్దున సగం, రాత్రి సగమని చెప్తున్నారు. ఉచిత కరెంటు ప్రధాన మంత్రికి సైతం చేతకావడం లేదు. ఆయన సొంత రాష్ట్రంలోనూ కరెంట్ లేదు. రైతులు రోడ్ల మీద నిరసనలు చేస్తున్నారు. దేశం మొత్తంలో రైతాంగానికి 24 గంటలు కరెంట్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటే. కాళేశ్వరం పూర్తి చేసుకున్నాం. సీతారామ పూర్తవుతోంది. మంచినీళ్ల బాధ కూడా పోయింది. తలసరి ఆదాయంలో, విద్యుత్ వినియోగంలో దేశంలోనే నంబర్ వన్‌గా ఉన్నాం. కులమతాలకు అతీతంగా పేదలందరినీ ఆదుకుంటున్నాం. ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుంది. ఈ అభి వృద్ధి ఇలాగే కొనసాగాలి. అలాంటిది కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మళ్లీ కరెంట్ బాధలు వస్తాయి, పరిశ్రమలు దెబ్బతింటాయి.

**ఇక్కడి బాధలు చూసి పాట రాశా..:** ఒకనాడు జయశంకర్ సార్, నేను నారాయణపేట ప్రాంతం పోయి హైదరాబాద్ వెళ్లడానికి నవాబ్‌పేట అడవి గుండా వస్తున్నాం. అమ్మవారి గుడి ఉంది అక్కడ. పక్కన చిన్న అడవిలో ఉన్న ఆ దేవాలయం దగ్గర లైట్ల వెలుగు అంత దూరం కనిపించింది. మహబూబ్‌నగర్‌లో మనుషులే కాదు.. చివరికి అడవి కూడా బక్కపడిందని బాధపడ్డాం. మహబూబ్‌నగర్‌లో గంజి, అంబలి కేంద్రాలు పెడుతుంటే గుండెలవిసేలా బాధకలిగేది. పక్కనే కృష్ణానది పారుతున్నా ఎందుకీ దుర్గతి? ఆ బాధలు చూసి “పక్కన కృష్ణమ్మ ఉన్నా ఫలితమేమి లేకపాయె.. పాలమూరు, నల్లగొండ, ఖమ్మం ఎట్లా పంటలు ఎండిపాయె..” అంటూ పాట రాశా. మహబూబ్‌నగర్ దరిద్రం పోవాలంటే పాలమూరు నుంచి ఎంపీగా పోటీ చేయాలని, ప్రజలు గెలిపిస్తారని జయశంకర్ సార్ చెప్పారు. ఇదే జిల్లా నుంచి పోటీ చేశా. ఆనాడు నన్ను గెలిపించినది లక్ష్మారెడ్డిగారే. 15 ఏళ్లు పోరాటం చేసినప్పటికీ మహబూబ్‌నగర్ ఎంపీగా ఉంటూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కీర్తి నిలిచిపోయింది.

**దద్దమ్మ ఎమ్మెల్యేలు అడగక నష్టపోయాం**

ఉమ్మడి రాష్ట్రంలో పాలమూరులోని దద్దమ్మ ఎమ్మెల్యేలు నోరు తెరవక, అడగలేక నష్టపోయ్యారు. అడిగేవారు లేక నాటి పాలకులు జూరాల నుంచి పాలమూరుకు నీళ్లు తీసుకోవాలని సోర్స్ ఇచ్చారు. జూరాల బెత్తెడు ప్రాజెక్టు.. అందులో ఉండే నీళ్లు 9-10 టీఎంసీలే. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా మనం రోజుకు రెండు టీఎంసీలు తీసుకోవాల్సి ఉంది. ఆ లెక్కన జూరాలలో నీళ్లు మూడ్నాలుగు రోజుల్లో అయిపోతాయి. అందుకే పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టుకు శ్రీశైలంను సోర్సుగా ఎంపిక చేశాం. ఆ ప్రాజెక్టు ఎవరి జాగీరు కాదు. రైతుల బాధలు తీర్చేందుకు ప్రాజెక్టుకు నేనే డిజైన్ చేశా. కానీ ఇక్కడి దద్దమ్మ కాంగ్రెస్ నాయకులు కేసులు వేసి పాలమూరు ప్రాజెక్టును ఆపాలని చూశారు.



# కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఇది దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణ మధ్య జరుగుతున్న సమరంగా అభివర్ణించారు. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణను ప్రధాని మోదీ కనుసన్నల్లో ధ్వంసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంలు ఒక్కటేనని అన్నారు. కాంగ్రెస్‌ను ఓడించేందుకు ఆ మూడు పార్టీలూ ఒక్కటయ్యాయని చెప్పారు. దేశంలో మోదీ, రాష్ట్రంలో కేసీఆర్ జనాభా దామాషా ప్రకారం సామాజిక న్యాయం కల్పించడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు. కులగణన చేయనిదే సామాజిక న్యాయం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. బుధవారం ములుగు జిల్లా వెంకటాపూర్(ఎం) మండలం రామాంజాపూర్ నుంచి వారు కాంగ్రెస్ ఎన్నికల శంఖం పూరించారు. తొలుత రామప్ప రామలింగేశ్వరస్వామి ఆ లయంలో రాహుల్, ప్రియాంక పూజలు చేశారు. అనంతరం బస్సు యాత్రను ప్రారంభించారు. ఆ తర్వాత రామాంజాపూర్‌లో ఏర్పాటు చేసిన విజయ భేరి బహిరంగసభలో మాట్లాడారు.

**నిరుద్యోగుల ఆత్మహత్యల బాట: రాహుల్**

‘ఇచ్చిన మాటను నిలబెట్టుకునే క్రమంలో మా అమ్మ సోనియాగాంధీ రాజకీయ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చినా తన రాజనీతిని మరువలేదు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది. కానీ ఇక్కడి ప్రభుత్వం 40 లక్షల మంది నిరుద్యోగులకు మొండిచేయి చూపడంతో వారు ఆత్మహత్యల వైపు పయనించే ప్రమాదం నెలకొంది. ఉద్యోగ ఖాళీలు నింపలేక, కుటుంబ పాలన కోసం కోసం పాటుపడే క్రమంలో 18 శాఖలు తమ చేతుల్లో పెట్టుకొని, జనాభాల్లో బీసీలు 50 శాతం ఉంటే ముగ్గురు బీసీలకు మాత్రమే కేబినెట్ మంత్రి పదవులు ఇవ్వడం సామాజిక న్యాయాన్ని విస్మరించారనేందుకు నిదర్శనం. ఉద్యమాలకు నిలయమైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో టీచింగ్, నాన్ టీచింగ్ అధ్యాపకులను నింపకుండా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు పెద్దపీట వేసి పేదలకు ఉన్నత విద్యను దూరం చేస్తున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీలు దూరదృష్టితో ఐఐటీ, ఐఎంఎ వంటి సంస్థలను నెలకొల్పితే మోదీ సర్కారు బీహెచ్‌ఈఎల్, రైల్వే వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేస్తోంది..’ అని రాహుల్ ధ్వజమెత్తారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే పోటీ**

‘తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్యే పోటీ ఉంటుంది. బీజేపీ, బీఆర్ఎస్‌లు మిలాఖత్ అయ్యాయని, అవి ఎంఐఎంతో కలిసి ఉన్నాయనడానికి పార్లమెంటులో బీజేపీ ఏమి కోరుకుంటే బీఆర్ఎస్ దానికి మద్దతు పలకడమే నిదర్శనం. కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు ఆ మూడు పార్టీలు కుట్రలు పన్నుతున్నాయి. బీఆర్ఎస్‌కు ఓటేస్తే బీజేపీకి వేసినట్టే. బీఆర్ఎస్ పాలన మోదీ రిమోట్ ద్వారా నడుస్తోంది. విపక్ష నేతలందరిపై కేసులు పెట్టినా.. మీ ముఖ్యమంత్రి కేసీఆర్ మీద సీబీఐ, ఈడీ, ఇన్‌కమ్ టాక్స్ కేసులు లేవు. నన్ను మా నేతలను మాత్రం కేంద్రం వేధిస్తోంది. నా ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేసి 24 కేసులు పెట్టారు. అయినా సిద్ధాంతాలతో కూడిన లౌకిక పార్టీ కాంగ్రెస్‌ను ఎవరూ ఏమీ చేయలేరు..’ అని రాహుల్ అన్నారు.

# అన్నపై పోటీ చేసేందుకే ధైర్యం లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఎంపీ (బండి సంజయ్‌ను ఉద్దేశిస్తూ..) గత అసెంబ్లీ ఎన్నికల్లో కమలాకర్ చేతుల్లో చావుదెబ్బ తిన్నాడు. అవే ఏడుపులతో ఎంపీ ఎన్నికల్లో గెలిచాడు. కానీ ఒక్క నవోదయ, కేజీబీవీ, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీ తెచ్చారా? కనీసం గుడి అయినా తెచ్చారా? ఆయన మాట్లాడితే మసీదులు తవ్వుదాం అంటారు. తవ్వాల్సింది మసీదులు కాదు. కాలువలు, డబుల్‌బెడ్రూం ఇళ్లు, పాఠశాలలు, ఆలయం, మసీదులు, చర్చిల కోసం పునాదులు తవ్వాలి. గత ఎన్నికల్లో మతం పేరిట ఓట్లేయించుకున్న వారికి చెంపపెట్టు లాంటి సమాధానం రావాలి. ఆనాడు ప్రధాని మోదీ జన్‌ధన్ ఖాతాలు తెరిస్తే.. ధనాధన్ ఒక్కొక్కరి ఖాతాల్లో రూ.15 లక్షలు వేస్తా అన్నారు. ఆ రూ.15 లక్షలు వచ్చినవాళ్లంతా బీజేపీకి ఓటేయాలి. అదే రైతుబంధు వచ్చిన వారంతా కారు గుర్తుకు ఓటేయాలి.

**పేదలందరికీ బీమా, సన్నబియ్యం:** బీఆర్ఎస్ మళ్లీ గెలిచాక ఆసరా పింఛన్లు రూ.5వేలు చేసుకుందాం. రైతుబీమా తరహాలోనే తెల్లరేషన్ కార్డున్న కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వమే బీమా చేయించేలా ‘కేసీఆర్ బీమా’పేరిట ఎల్ఐసీతో ఒప్పందం చేసుకుంటుంది. రేషన్‌కార్డుదారులు అందరికీ సన్నబియ్యం పంపిణీ చేస్తాం. ‘సౌభాగ్య లక్ష్మి’పథకం కింద అర్హత కలిగిన ప్రతీ మహిళకు రూ.3,000 ఆర్థిక సాయం ప్రారంభిస్తాం. ప్రవల్లిక అనే అమ్మాయి మృతిని రాజకీయం చేస్తున్నారు. ఆమె కుటుంబ సభ్యులకు పార్టీపరంగా అండగా నిలుస్తాం, ఆమె సోదరుడికి ఉద్యోగం ఇప్పిస్తాం. రాహుల్, ప్రియాంకా గాంధీ, బీజేపీ వాళ్లు వస్తారు. ఏదేదో చెప్పి రెచ్చగొడతారు. ఆగంకాకుండా ఆలోచించండి. తొమ్మిదన్నరేళ్లలో 2.20 లక్షల ఉద్యోగాల భర్తీ నోటిఫికేషన్ ఇచ్చి, అందులో 1.30లక్షల ఉద్యోగాలు భర్తీ చేశాం. ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేస్తాం. అవసరమైతే టీఎస్సీపీఎస్సీ బోర్డును కూడా ప్రక్షాళన చేస్తాం”అని కేటీఆర్ పేర్కొన్నారు.

# నా మీద పోటీ చేయండి

(మొదటి పేజీ తరువాయి)

చేసిండని అన్నారు. 2023 ఈ ఎన్నికల్లో కూడా దారుసలెం నుంచే అభ్యర్థి ఎంపిక ఉంటుందన్నారు. దారుసలేం కు ఇంకా డబ్బుల సంచులు వెళ్తే అభ్యర్థి ఎంపిక అయిపోతోందన్నారు. ఒక పెద్ద బిజినెస్ మాన్ అసదుద్దీన్ ఓవైసీ అంటూ సం చలన వ్యాఖ్యలు చేశారు. ఇంకా ఎంత డబ్బు సంపాదించుకుంటావ్ ఓవైసీ. నా నియోజక వర్గంలో మీ అభ్యర్థిని పెట్టడానికి నీకు దమ్ము లేదా అంటూ ప్రశ్నించారు.

# నాడు నీటి గోస..నేడు జలకళ..

- అభివృద్ధికి ప్రతీక అమీన్పూర్
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- కె ఎస్ ఆర్ కాలనీలో ఇంటింటి ప్రచారం..
- ఘన స్వాగతం పలికిన కాలనీ ప్రజలు..



అమీన్పూర్, వాయిస్ టుడే న్యూస్ అక్టోబర్ 18 : అమీన్పూర్ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంతో పాటు సుమారు 200 కోట్ల రూపాయలతో అభివృద్ధికి తార్కానంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కె ఎస్ ఆర్ కాలనీలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పరిపాలన వికేంద్రీకరణ ద్వారా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న సమున్నత లక్ష్యంతో సీఎం కేసీఆర్ అమీర్ పూర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా రూపొందించడం జరిగిందని తెలిపారు.

మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం ప్రతి కాలనీలో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు.

ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించాలని లక్ష్యంతో మూడు బస్తీధవకానాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సైతం మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు.

గత ప్రభుత్వాల హయాంలో బిందెడు నీటి కోసం రోజుల తరబడి వేచి చూసే పరిస్థితుల నుండి ప్రతిరోజు ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్న ఘనత కేవలం బిఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు.

మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా గత నాలుగు సంవత్సరాల కాలంలో పది మిలియన్ లీటర్ల సామర్థ్యంతో ఐదు భారీ రిజర్వాయర్లు నిర్మించి, మెరుగైన మంచినీటి సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని తెలిపారు.

కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్ళీ తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం బీరంగూడ గోశాలలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**విగ్రహ ప్రతిష్టాపనలో..**

అమీన్పూర్ మండలం పటేల్ గూడ గ్రామ పరిధిలోని బిఎస్ఆర్ కాలనీలో నూతనంగా నిర్మించిన శివాలయం, హనుమాన్, వినాయక దేవాలయాల్లో ఏర్పాటు చేసిన విగ్రహ ప్రతిష్టాపనల కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కాలనీ ప్రజలు ఘన స్వాగతం పలికి ఆత్మీయ సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో అమీన్పూర్ ఎంపీపీ దేవానందం, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మనోహర్ రెడ్డి నివాసంలో సమావేశమైన కాట దంపతులు..

పటాన్ చెరు, వాయిస్ టుడే న్యూస్, అక్టోబర్ 18 : పటాన్ చెరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే నరసింహారెడ్డి తనయుడు మనోహర్ రెడ్డి ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, ప్రజలకు సంక్షేమాన్ని అందించే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ కార్డు పోస్టర్ ను ఆవిష్కరించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మరియు సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్స్ సుధాకర్ గౌడ్, వడ్డె క్రిష్ణ, టౌన్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, ఎంపీటీసీలు నరేందర్ రెడ్డి, గోపాల్, సర్పంచ్ పెంటయ్య, మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, స్టేట్ ఎస్ సి సెల్ కన్వీనర్ నరసింహ, సంగారెడ్డి జిల్లా మైనారిటీ ప్రెసిడెంట్ హబీబ్ జానీ, శ్రీహరి, రాజి రెడ్డి, అశోక్, శ్రీనివాస్, రాజశేఖర్, యువరాజ్, కుంచాల కిషన్, ధీరజ్ రెడ్డి, డాక్టర్ ఆదిత్య రెడ్డి, యాదగిరి, వెంకట్ గౌడ్, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.



## మందకృష్ణ పాదయాత్రకు మద్దతుగా తరలి వెళ్లిన ఓయూ విద్యార్థులు



సికింద్రాబాద్, అక్టోబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ తలపెట్టిన మాదిగల విశ్వరూప మహా పాదయాత్రకు ఓయూ విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ మేరకు బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల నుండి ఎమ్మెస్ఎఫ్, టిఎస్యు, పిడిఎస్యు, డిబిఎస్ఎ, ఏఐఎస్ఎఫ్, విద్యార్థి సంఘాల నాయకులు పాదయాత్రకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థి నాయకులు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మందకృష్ణ మాధిగా గత 29 సంవత్సరాలుగా సుదీర్ఘ పోరాటం నడిపిస్తున్నారని చెప్పారు. ఎస్సీ జాబితాలో ఉన్న అన్ని కులాలకు వారి, వారి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు దక్కాలంటే వర్గీకరణ సరైన మార్గమని పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ సమావేశాలలో బిల్లు పెట్టి, వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, వలిగొండ నరసింహ, కృష్ణ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

### సుభాష్ నగర్ డివిజన్ లో పర్యటించిన
## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 18) : సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని అపురూప కాలనీ, ఎస్.ఆర్ నాయక్ నగర్ లో ఈరోజు మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పర్యటించి స్థానికులతో సమావేశమయ్యారు.

ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చి, తనను గెలిపించాలని కోరారు. రెండు సార్లు కేపీ వివేకానందకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టాడని, ఈసారి అతనికి బుద్ధి చెప్పాలని కోరారు.

తనను గెలిపిస్తే కాలనీలో సమస్యలు పరిష్కరించి అత్యాధునిక మౌలిక సౌకర్యాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎమ్మెస్ వాసు, కంది శ్రీరాములు, గుబ్బల లక్ష్మీనారాయణ, మల్లేష్ గౌడ్, బొబ్బ ప్రసాద్, కుమ్మరి శంకర్, అడబాల వెంకట రత్నం, రమణ, విగ్నేష్, అనుక్, మాలాద్రి, బీమరాజు, శ్రీనివాస్ గుప్తా, చంద్రశేఖర్, వల్లూరి ప్రసాద్, కులకర్ణి, బాబు గౌడ్, కాలనీ వాసులు తిప్పా రెడ్డి, గణేశన్, కుంచె కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# బీసీ నాయకులు సంఘటితం కావాలి

## పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప

- మన వాటా మనం సాధించుకుందాం.....
- శేరిలింగంపల్లి బీసీలకు ఎమ్మెల్యే సీటు స్థానికులకే ఇవ్వాలి భేరీ రామచందర్ యాదవ్ డిమాండ్



రంగారెడ్డి అక్టోబర్ 18 వాయిస్ టుడే ప్రతినిధి: బీసీ ఐక్యవేదిక కార్యవర్గ నేతలు ఆత్మీయంగా జగదీశ్వర్ గౌడ్ ను బుధవారం ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్నందున బీసీ జన జాగరణ ఐక్యవేదిక సన్మానం చేయడం జరిగిందని . శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీసీ అభ్యర్థి ఎమ్మెల్యే ఉండాలని బీసీల కోరిక మేరకు జగదీశ్వర్ గౌడ్ ను కలవడం జరిగిందనిబీసీ జనగారణ ఐక్యవేదిక చైర్మన్ భేరి రామచందర్ యాదవ్ సంయుక్తంగా సన్మానించారు. నాయకులు కార్యకర్తలు ఏకకంఠంతో జగదీశ్వర్ గౌడ్ ను ఆశీర్వదించి సహాయ సహకారాలతో గెలిపించుకుంటామని మద్దతు తెలిపారు. స్వాతంత్రం వచ్చి సంబరాలు జరుపుకుంటున్న బీసీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చేశాయన్నారు. ఐక్యవేదిక చైర్మన్ భేరి రామచందర్ యాదవ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్. కే సాయన్న, శేరిలింగంపల్లి బీసీ అధ్యక్షులు అడ్వకేట్ రమేష్, మియాపూర్ అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్, మెదక్ జిల్లా అధ్యక్షులు తెలుగు నర్సింలు ముదిరాజ్, మీడియా ఇంచార్జ్ రామకృష్ణ గౌడ్, మహిళా అధ్యక్షురాలు వెంకటమ్మ, మియాపూర్ ఉపాధ్యక్షులు నాగరాజు, శేరిలింగంపల్లి కార్యదర్శి కె. నరసింహ యాదవ్, ఎండి కమల్ పాషా, తదితరులు పాల్గొన్నారు. చైర్మన్ రామచందర్ యాదవ్ మాట్లాడుతూ బీసీల వాటా బీసీలకు దక్కే వరకు పోరాటమాగదని అన్నారు.బీసీ ఎమ్మెల్యే గెలవాలని బీసీ లందరూ పట్టుదలతో ఉన్నారని బీసీ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని తెలియజేశారు. మీ అందరి సహాయ సహకారాలు అందించాలని జగదీశ్వర్ గౌడ్ కోరారు.



## బ్యూటీ పార్లర్ ను ప్రారంభించిన కార్పొరేటర్ సుజాత నాయక్

వనస్థలిపురం, వాయిస్ టుడే: ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలోని హస్తినాపురం సౌత్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్యూటీ పార్లర్ ను స్థానిక కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వ్యాపారంలో అంచెలంచలుగా మహిళలు ఎదగాలని సూచించారు. అదేవిధంగా వినియోగదారులకు నాణ్యతతో కూడిన సేవలను అందించి వారి మనలను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పూర్ణిమ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల వద్ద ఘనంగా బాల్క సుమన్ జన్మదిన సంబరాలు



సికింద్రాబాద్, అక్టోబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి):(తెలంగాణ ఉద్యమ విద్యార్థి రథసారథి, ప్రభుత్వ విప్, చెన్నూరు ఎమ్మెల్యే డా. బాల్క సుమన్ జన్మదినం సందర్భంగా బుధవారం రోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల రవి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, వివిధ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేకల రవి మాట్లాడుతూ బాల్క సుమన్ సాధారణ విద్యార్థి నాయకుని నుంచి గతంలో ఎంపీగా, ప్రస్తుతం ఎమ్మెల్యే కాకుండా ప్రభుత్వ విప్ అవటం విద్యార్థి ఉద్యమకారులు గర్వపడే విషయమని సుమన్ రాబోయే ప్రభుత్వంలో మంత్రి కావాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శులు శిగావెంకటేష్ గౌడ్ , ఎర్రవ%శీ%ల్ల కృష్ణ, శ్రీకాంత్, జంగయ్య, కొంపెల్లి నరేష్, బిఆర్ఎస్వి విద్యార్థి నాయకులూ మిద్దె సురేష్, షఫీ, సత్యం, రాజశేఖర్, తదితర విద్యార్థి నాయకులూ పాల్గొన్నారు.

## బీ-ఫారం అందుకున్న ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, వాయిస్ టుడే: ఎల్బీనగర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి టిఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ బీ-ఫారాన్ని అందజేశారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మేయర్ బండ కార్తిక రెడ్డి



సికింద్రాబాద్, అక్టోబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): దేవి శరన్నవరాత్రుల సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గం లోని సీతాఫల్ మండి డివిజన్ లో అమ్మవారి పూజా కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీ దుర్గా భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని బండ కార్తీక రెడ్డి ప్రారంభించారు.

## 16వ వార్షికోత్సవం సందర్భంగా మాత జాగరణ కార్యక్రమం..

అంబర్ పేట: అక్టోబర్ 18 ( వాయిస్ టూ డే) అంబర్పేట్ మహంకాళి అమ్మవారి ఆలయం వద్ద ఈ 19 వ తేదీన సాయంత్రం 16వ వార్షికోత్సవం సదర్భంగా మాత జాగరణ కార్యక్రమం.. దేవిక మల్లికార్జున్ దంపతుల ఆదర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈపూజా కార్యక్రమం భగవాన్ బాయ్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్నట్లు తెలిపారు. కావున భక్తులు ఈపూజా కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

హైదరాబాద్
గురువారం, 19 అక్టోబరు, 2023

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం



# నీలం మధుకు భరోసా ఇస్తున్న అన్ని వర్గాల ప్రజలు

- మీ బిడ్డకు ఒక్క అవకాశం ఇవ్వండి..
- మన అభివృద్ధి మనమే చేసుకుందాం..
- నీలం మధు ముదిరాజ్..
- మూడవరోజు సక్సెస్ ఫుల్ గా సాగిన పాదయాత్ర...



పటాన్ చెరు, వాయిస్ టుడే న్యూస్ (అక్టోబర్ 18) : మూడవ రోజు నీలం మధు ముదిరాజ్ పాదయాత్ర గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట, అన్నారం గ్రామంలో కొనసాగింది..

సబ్బండ వర్గాల ప్రజల ఆత్మగౌరవ పోరాట నినాదంతో మీ ఇంటి బిడ్డ మీ కుటుంబంలో సభ్యునిగా నీలం మధు నిర్వహిస్తున్న పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.గడపగడపకు వెళ్లి తనకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ నీలం మధు ప్రజల మద్దతు కోరుతున్నారు. ముందుగా కానుకుంట గ్రామంలో టీ స్టాల్ వద్ద టీ తాగుతూ ప్రజలతో చిట్ చాట్ నిర్వహిస్తూ గ్రామ ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పాదయాత్రలో భాగంగా కుమ్మరి సోదరుల వద్దకు వెళ్లి కుండలు చేస్తు వారి సమస్యలు కనుకున్నారు.

రాజకీయ ప్రయాణంలో తాను చేసిన స్వచ్ఛంధ సేవ కార్యక్రమాలతో పాటు, ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాన్ని, తాను ఎమ్మెల్యేగా గెలిస్తే చేయబోయే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఆయా గ్రామలలో ఇంటింటికి వివరించారు.

గ్రామాలలో ఇంటింటికి వెళ్తున్న నీలం మధు ముదిరాజ్ ను స్థానిక ప్రజానీకం అక్కున చేర్చుకుంటున్నారు. బహిరంగంగా సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు. జీవితంలో ఎన్నో కష్టాలను ఓర్చి, అంచెలంచలుగా ఎదుగుతూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి కష్టంలో తమకు అండగా నిలబడ్డ మా గరీబోళ్ల బిడ్డ నీలం మధు ముదిరాజ్ కు మా మద్దతు అని స్పష్టం చేస్తున్నారు. ఆత్మగౌరవ నినాదంతో ముందడుగు వేస్తున్న నీలం మధు ఈ ధర్మ పోరాటంలో వెనకడుగు వేయొద్దని, తామంతా దండు కట్టి నీ వెనకాల నిలబడి గెలిపించుకుంటామని భరోసా ఇస్తున్నారు.

ఈ సందర్భంగా పాదయాత్రలో నీలం మధు మాట్లాడుతూ తనను కన్నబిడ్డల ఆదరిస్తున్న మీ ప్రేమాభిమానాలు మర్చిపోలేనన్నారు. తను నమ్ముకున్న పార్టీ తనను మోసం చేసిన తాను అండగా నిలబడి సహాయం చేసిన ప్రజలు మాత్రం తన వైపు నిలబడడం గర్వంగా ఉందన్నారు. ఒక్కసారి మీ బిడ్డగా ఓటు వేసి గెలిపించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

మన ఓటు మనమే వేసుకుంటే మన ఊరు, వాడలలో మన అభివృద్ధి మనమే చేసుకుందామని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే గుడ్ మార్నింగ్ పటాన్ చెరు పేరుతో ప్రతినిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఒక కుటుంబ సభ్యుని వలె అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కుల సంఘాలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కె పి వివేకానంద్‌ని బారి మెజారిటీతో
## హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటాం

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 18) : ఈ రోజు 126 జగద్గిరిగుట్ట డివిజన్ శివ నగర్ పరిధిలోని రాధా కృష్ణ కురుమ యాదవ సంఘం అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కె పి వివేకానంద్ ని తన నివాస కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసారు.

ఈ సందర్బంగా ఎమ్మెల్యే కే పి వివేకానంద్ మాకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అడిగిన వెంటనే తమ కాలనీ లో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధికి సహకరిస్తూ సంక్షేమ పథకాలను బస్తి వాసులుకు అందరికి అందించడానికి కృషి చేస్తునందుకు గాను రానున్న ఎన్నికలలో బస్తి వాసులు అందరు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కలిసికట్టుగా పనిచేసి ముచ్చటగా మూడవసారి అత్యధిక బారి మెజారిటీ తో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని మా బస్తి అభివృద్ధిని ఇలాగె కొనసాగించు కుంటామని ఏకగ్రీవ తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ఆంజనేయులు యాదవ్, మాణిక్ యాదవ్, పండరి యాదవ్, శివ యాదవ్, విట్టల్ యాదవ్, బీరప్ప యాదవ్, సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.








### పాతనగర మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో
## ఘనంగా కార్తీక వనభోజన కార్యక్రమాలు

హైదరాబాద్ బీ అక్టోబర్ 18(వాయిస్ టుడే) పాతనగర మున్నూరుకాపు సంఘం కార్యవర్గ సమావేశాన్ని ఉప్పుగూడలోని సంఘం కార్యాలయంలో అధ్యక్షులు తిరుపతి శివకుమార్ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. కోవిడ్ కారణంగా సంవత్సరాల నుండి కార్తీక వనభోజ కార్యక్రమాలను జరుపలేకపోయామని, ఈసారి ఘనంగా జరపాలని కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించిందని, అదే విధంగా ఐదు మంది సభ్యులతో కూడిన ఒక "కోర్ కమిటీ"ని ఏర్పాటు చేయాలని పాతనగర మున్నూరుకాపు సంఘం కార్యవర్గ సమావేశం మరో తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు 'కోర్ కమిటీ సభ్యులను' నియమిస్తారని, వీరు పాతనగర మున్నూరుకాపు సంఘం దశ, దిశా నిర్దేశించడంతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు పరచడంలో తగు సలహాలు, సూచనలను అందజేస్తారని, అత్యవసర సమయంలో కీలక నిర్ణయాలు తీసుకొని అమలు పరుస్తారని, ఈ సమావేశంలో పాతనగర మున్నూరు కాపు సంఘం, ప్రధాన కార్యదర్శి చుక్క అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు, మడిగల భాస్కర్, ఆరే దత్తు, సున్నపు అశ్విన్, కొప్పుల అనిల్, తోట అశోక్, పుప్పాల రామ్మోహన్, గడ్డి పాంచజన్యం, పొన్న బాలరాజ్, పొన్న చలపతి ముత్యాల సత్యనారాయణ, కెడల దినేష్, పొన్న చలపతి, సుమన్, పుప్పాల మధుసూదన్, మామిడి రామకృష్ణ, సలహాదారులు భుజం జానకిరామ్, కొండూరు వినోద్ కుమార్, కొంతం సురేష్ బాబు, కంతం రమేష్, కావేటి గోవిందరాజ్, కె ఎస్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. మహిళా నాయకురాలు, పాతనగర మున్నూరుకాపు సంఘం కార్యవర్గ సభ్యురాలు, దావ కళమ్మ మృతి పట్ల విచారాన్ని వ్యక్తపరుస్తూ కార్యవర్గ సభ్యులు రెండు నిమిషాల మౌనాన్ని పాటించటించారు, భగవంతుడు వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించి, ఆమె ఆత్మకు శాంతి కలిగించాలని కోరారు.

### ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలుకు ఆకర్షితులై
## బీఅర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు

**గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కేపి వివేకానంద్...**

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 18) : 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని దత్తాత్రేయ నగర్ కు చెందిన బీజేపి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి,అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఈరోజు ఎమ్మెల్యే కేపి వివేకానంద్ సమక్షంలో ఉత్తరయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సుమారు 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కార్యకర్తలకు అండగా ఉంటామని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే ఈ రాష్ట్రానికి, దేశానికి శరణ్యమన్నారు. కేసీఆర్ అభివృద్ధి పితామహుడని, తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో అగ్రగామిగా నిలిపిన దార్శనిక పాలకుడని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతీ ఒక్కరూ బీఆర్ఎస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెన్ బుడుగే జంగన్న, ఉత్తరయ్య , ఎల్లేష్, స్టీపీన్, జానీ, రవి, అశోక్, కోటి, సాయమ్మ, చంద్రమ్మ, లక్ష్మి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## బూత్ కమిటీ సభ్యులందరూ కలిసికట్టుగా నిబద్ధతతో పనిచేయాలి

### కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



కూకట్పల్లి :అక్టోబర్ 18(వాయిస్ టుడే) బూత్ కమిటీ సభ్యులందరూ కలిసి కట్టుగా పనిచేయాలని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుదవారం వినాయక నగర్, సాయి నగర్ కు సంభందించిన 11 కొండు బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో బూత్ కమిటీ సభ్యులు అందరూ నిబద్ధతతో పనిచేయాలని రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బలపరిచి అలాగే భారీ మెజార్టీతో హ్యాట్రిక్ అభ్యర్థులైన సీఎం కెసిఆర్ మరియు ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావును గెలిపించాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలకుపై ఎత్తులు వేస్తూ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, రాబోయే ఎన్నికల్లో బూత్ కమిటీ సభ్యుల పాత్ర కీలకమన్నారు. బూత్ స్థాయిలో పార్టీ కార్యకర్తలు పార్టీ విజయం కోసం కష్టపడి పనిచేయాలని కోరారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో గత పదేళ్లుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించామని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బూట్ కమిటీ సభ్యులతో పాటు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు దర్శనం శాకయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఖాజా, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ మందడి సుధాకర్ రెడ్డి మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ లో సిఎం కేసీఆర్ ప్రజాశీర్వాద సభకు భారీగా తరలిన ఎమ్మెల్యే గులాబీ సైన్యం..

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 18) : ఈ రోజు మేడ్చల్ లో జరుగనున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాశీర్వాద సభకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కే పి వివేకానంద్ ఆధ్వర్యంలో వందలాదిగా బయలుదేరిన గులాబీ సైన్యం. కొంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి 500 కార్ల బైకులతో తో భారీగా తరలిన నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు.

## జనసేన అధ్వర్యంలో ఘన సన్మానం



కూకట్పల్లి : అక్టోబర్ 28(వాయిస్ టుడే) బెంగళూరులో జరిగిన ప్రపంచ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ 2023 లో బంగారు పతకం సాధించిన సందర్భముగా బుధవారం కె పి హెచ్ బి కాలనీ ఫేస్ 5 లో గల విష్ణు శ్రీ హోటల్లో జరిగిన అభినందన కార్యక్రమంలో జన సైనికుడు ఈగల తిరుపతిరావు కి కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు కొల్లా శంకర్, తుమ్మల మోహన్ కుమార్ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కోఆర్డినేటర్లు కొల్లా శంకర్ మరియు తుమ్మల మోహన్ మాట్లాడుతూ ఈగల తిరుపతిరావు ఇంటర్నేషనల్ కాంపిటీషన్ లో కూడా ప్రతిభను సాధించాలని ఇలాంటి యువకులకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ మరియు జనసేన సైనికుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని, క్రీడా రంగంలో ప్రోత్సహిస్తున్న గురువులకు మరియు తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా పవర్ లిఫ్టింగ్ లొ ప్రతిభగల యువతి , యువకులను రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు గుర్తించి తగు సదుపాయాలతో ఆర్థికంగా సహకరించి ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యాక్రమంలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు114 డివిజన్ ప్రెసిడెంట్ కలిగినిడి ప్రసాద్, కళ్యాణ్, నాని తెలగారెడ్డి, శివాజీ కందుల, సతీష్, రవి మరియు జన సైనికులు పాల్గొన్నారు.

## అమ్మ ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశవరరావు**



కూకట్పల్లి : అక్టోబర్ 18(వాయిస్ టుడే) కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ వీర హనుమాన్ యూత్ అసోసియేషన్, వినాయక నగర్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన భవాని మాత మండపాలను బుదవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశవరరావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్బంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ అమ్మవారి దయతో అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని, మాత దయతో, ప్రజల అండతో బీజేపీ పార్టీ విజయం సాధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీష్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, జిల్లా సెక్రటరీ డాక్టర్ కిరణ్, డివిజన్ జనరల్ సెక్రటరీ లక్ష్మణ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు శివరంజని, బస్వరాజు, చందు, శ్రీనివాస్, అనిల్, అసోసియేషన్ సభ్యులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వివేకానంద్ ని కలిసిన ప్రజలు



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 18) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ కాలనీ, బస్తీలకు చెందిన సంక్షేమ సంఘం సభ్యులు ఈరోజు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ని మర్యాదపూర్వకంగా కలిసి తమ కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించినందుకు అలాగే అర్హులైన తమ కాలనీ బస్తి వాసులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని, వివిధ శుభ కార్యాలకు రావలసిందిగా ఎమ్మెల్యే కి వినతి పత్రాలు అందజేశారు.

# బీఆర్ఎస్ అభ్యర్థి బాగోతం బట్టబయలు చేసిన ఆర్ టీ ఐ యాక్ట్



రంగారెడ్డి అక్టోబర్ 18 వాయిస్ టుడే ప్రతినిధి: అయిదు సంవత్సరాలలో ఏమ్మెల్యే సీడీపీ నిధులతో 28 కోట్ల అభివృద్ధి చేశానని చెప్పడం అంతా అసత్యమని బిజెపి సీనియర్ నాయకురాలు బొబ్బనవతారెడ్డి వ్యాఖ్యానించారు.

అయిదు సంవత్సరాలలో సీడీపీ నిధులతో చేసిన అభివృద్ధి పనూలు కేవలం కోటి రూపాయలు మాత్రమేనని తెలిపారు. బుధవారం ఆమె స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్ని ఆధారాలతో సహా నిరూపిస్తామని ఆపద్ధర్మ ఎమ్మెల్యే చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. శేరిలింగంపల్లి నియోజికవర్గంలో క్రితం ఎన్నికల సమయంలో పెట్టిన శిలాపలకాలే పనుల నిర్మాణం చేపట్టక పోవడంతో శిధిలమవుతున్నాయన్నారు. తిరిగి ఇప్పుడు ఎన్నికల వేళ హడావుడిగా శేరిలింగంపల్లిలో సుమారు 300-400 కోట్ల రూపాయలతో 100కు పైగా శిలాపలకాలు ఏర్పాటు చేశారన్నారు, పనుల నిర్మాణాలు చేపట్టకపోవడంలో నిధులు లేవని వీటికి నిధులు కాంట్రాక్టర్లు సమ్మె చేస్తున్నారని అసత్య మాటలు చెప్పి ప్రజలను నమ్మిస్తున్నాడని ఆరోపించారు.కొన్ని పనులకు మంజూరు కాలేవని అసత్యపు ప్రకటనలు చేస్తూ వీధులలో తిరుగుతున్న ప్రజలకు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.పని చేయటానికి కాంట్రాక్టర్లు సిద్ధంగా లేరని.ఇంతకు ముందు చేసిన పనులకు బిల్లులు రాలేదని సమ్మెలోకొనసాగుతున్నారని చెప్పడంతో ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారన్నారు.గత 5 సంవత్సరాలుగా చేయలేని అభివృద్ధి ఎన్నికల ముందు శిలాపలకాలు పెట్టి అభివృద్ధి చేస్తాను ఓట్లు వేయండని ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు .28 కోట్ల రూపాయల సీడీపీ నిధుల ద్వారా అభివృద్ధి చేశానని ఎమ్మెల్యే చెప్పుకోవడం సమంజసం కాదన్నారు.5 సంవత్సరాలలో కేవలం సీడీపీ నిధుల ద్వారా పూర్తి చేసిన పనులు కేవలం కోటి రూపాయలు మాత్రమే.ఆధారాలతో సహా నిరూపిస్తాం చర్చకు సిద్ధమా నవతారెడ్డి నిలదీశారు. ఆర్ టి ఐ ఆక్ట్ ప్రకారం ద్వారా కలెక్టర్ కార్యాలయంలో సేకరించిన వివరాలను పత్రిక సమావేశంలో అందించడం జరిగిందన్నారు.అభివృద్ధి పనుల శిలాపలకాలు ఏర్పాటుకు జిహెచ్ఎంసి కి సంబంధం లేదని అధికారులు స్పష్టంగా చెప్పారన్నారు. అలాంటి సమయంలో శిలా ఫలకంపై అధికారుల పేర్లు, ప్రజా ప్రతినిధుల పేర్లు ఎందుకు నమోదు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే సూచన మేరకు శిలాపలకాలను ఈ.ఈ,డి.ఈ, ఏ.ఈ, వర్క్ ఈన్స్పెక్టర్లు కలసి ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని దీనికి ఈ.ఈ, డిప్యూటీ కమిషనర్ సమాధానం చెప్పాలన్నారు. శిలాపలకాలను ఏర్పాటులో ప్రజాప్రతినిధులకు సహకరించిన అధికారులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి. ఇప్పుడు ఏర్పాటు చేసి శిలాపలకాలు పెట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.5 సంవత్సరాలలో 2018 నుండి 2023 వరకు ఏమ్మెల్యే సీడీపీ నిధుల ద్వారా చేసిన పనుల వివరాలు ఇలా ఉన్నాయని తెలిపారు. మంజూరు చేసిన 69 పనులు మాత్రమే నన్నారు.

నిధులు మంజూరైనా పనులు - 19.పూర్తి చేసిన పనులు -14 కాగా నిధులే విడుదల కానీ పనులు 36 మిగిలిపోయాయన్నారు. ఈ సమావేశంలోకన్వీనర్ రాఘవేంద్రరావు,ఓబీసీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ త్రినాధ్,రంగారెడ్డి జిల్లా ఎగ్జిసిటివ్ చందర్ రావు, మైనారిటీ జి. ఎస్ గౌస్,చందానగర్ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు మల్లేష్ గౌడ్, జనార్దన్ మూర్తి,అనంత రెడ్డి,కృష్ణ దాస్, విజయ్, మాజీ వార్డ్ మెంబెర్ రమణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 18) : రంగారెడ్డి నగర్ 127 డివిజన్ పరిధి లోని విజయనగర్ కాలనీ, శ్రీశ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో మానసా దేవి - మరియు నాగ దేవత ల ప్రతిష్ట మహోత్సవ ఉత్సవానికి మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై, అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా విజయనగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు శ్రీశైలం గౌడ్ ని ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆశీస్సులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్య నిర్వాహకులు శ్రీమతి శ్రీ మల్లం జ్యోతి శ్రీ - శ్రీనివాస్ గౌడ్, నాయకులు పరుష వేణు, గరిగే శేఖర్ ముదిరాజ్, జగన్ మోహన్ రావ్, ఏర్వవెంకట్, షాకీర్, తోకల శ్రీను, తోట శ్రీనివాస్, తోట శ్రీనివాస్, గోపినాథ్ ఆచారి, లక్ష్మి రెడ్డి, శ్రీధర్, దశరథ్ రెడ్డి, మహేష్, విజయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీశైలం గౌడ్ కి మద్దతు తెలిపిన శ్రీరాములకుంట వాకర్స్, యువకులు, సీనియర్ సిటిజన్స్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 18) : నిజాంపేట్ లోని శ్రీరాములు కుంట పార్క్ లో ఈరోజు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వాకర్స్ ను కలిశారు. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. రెండు సార్లు బీఆర్ఎస్ పార్టీకి అధికారమిస్తే రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని అన్నారు. కుత్బుల్లాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే తొమ్మిదేండ్లుగా మోస పూరిత హామీలు తప్ప ప్రజలకు చేసిందేమి లేదన్నారు. స్వచ్ఛందంగా చాల మంది యువకులు, సీనియర్ సిటిజెన్స్ శ్రీశైలం గౌడ్ వద్దకు వచ్చి తమ మద్దతు బీజేపీ కె ఉంటుందని, ఈసారి కుత్బుల్లాపూర్ లో మిమ్మల్ని గెలిపించుకుంటామని, బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు బుద్ది చెప్తామన్నారు. అనంతరం స్ప్రింగ్ విల్లీ కాలనీ, జర్నలిస్ట్ కాలనీల్లో మాజీ ఎమ్మెల్యే పర్యటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బుచ్చిరెడ్డి, డా.రాజు, ఆకుల సతీష్, సులోచన, దాసి నాగరాజు, రాంచందర్ నాయక్, బిక్షపతి, సాయికృష్ణ రెడ్డి, అశోక్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ పార్టీల నుండి బిజెపిలోకి భారీ చేరికలు..

### కాషాయ కండువా కప్పి బీజేపీలోకి స్వాగతించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 18) : జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి అంజయ్య నగర్ నుండి టిఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఐ పార్టీల నుండి అంజి ముదిరాజ్ ఆధ్వర్యంలో సుమారు వందమంది కార్యకర్తలు, నాయకులు ఈరోజు బిజెపి పార్టీలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సమక్షంలో చేరారు. శ్రీశైలం గౌడ్ కాషాయ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తో విసుగు చెందామని, కూన శ్రీశైలం గౌడ్ తోనే అభివృద్ధి సాధ్యమని భావించి బీజేపీ లో చేరుతున్నట్లు తెలిపారు. బిజెపి పార్టీ చేరిన సునీల్, ప్రేమ్, వంశీకృష్ణ, నికిల్, జగదీష్, సునీల్, మహేష్, మనోహర్, భాను, శ్రీకాంత్, అక్షయ్, మణికంఠ, కళ్యాణ్, రాకేష్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రఘు రెడ్డి, గుమస్తా మధుసూదన్, సురేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# రేవంత్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

- సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం వెయ్యేనుగుల బలాన్ని ఇస్తుంది.
- కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్....

మేడిపల్లి, అక్టోబర్,18 (వాయిస్ టుడే) : నాయకులంతా ఐక్యంగా ఉండి ఈ అవినీతి బిఆర్ఎస్ పాలనకు రానున్న ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడగొట్టి చరమగీతం పాడాలని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్ర రెడ్డి లు బుధవారం టి పి సి సి రాష్ట్ర అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి , మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి . చేరికతో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సాధిస్తుందని రానున్న ఎన్నికల్లో మంత్రి మల్లారెడ్డి అవినీతిని ప్రజల్లో ఎండగడుతూ మేడ్చల్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతూ నాయకులు, కార్యకర్తలు అంతా ఒక్కటై కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి. సమక్షంలో బోడుప్పల్ కాలనీ సంఘాల సమాఖ్య చైర్మన్ రాపోలు రాములు గారు,జవహర్ నగర్ కార్పోరేటర్ కారింగుల నిహారిక గౌడ్ ,ఘట్కేసర్ మండల రైతు సమన్వయ కమిటీ చైర్మన్ కొంతం బాల్ రెడ్డి , జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ ,గుండ్ల పోచంపల్లి మాజీ సర్పంచ్ బైరీ ఈశ్వర్ ,బోడుప్పల్ మాజీ ఎంపిటీసీ తోటకూర చందర్ యాదవ్ , బోడుప్పల్ కాలనీ సంఘాల సమాఖ్య అధ్యక్షుడు చెంచల నర్సింగరావు ,ఎన్ ఎఫ్ సీ నగర్ మాజీ సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్ , బొక్క ప్రభాకర్ రెడ్డి ,కొండాపూర్ మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి ,బోడుప్పల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పొన్నం రవిగౌడ్ ,తోటకూర రవిందర్ యాదవ్,కొత్త గోపాల్ గౌడ్ , రిటైర్ ఏడ్మాస్టర్ సుదీర్ రెడ్డి,ప్రతాప్ సింగారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చంద్రమౌళి ,అవుషాపూర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ ,అవుషాపూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కందుల కుమార్, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి ,కొండాపూర్ బీఆర్ఎస్ నాయకులు ఓంప్రకాష్ రెడ్డి ,రమాకాంత్ . తదితరులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గం ఏ, బి బ్లాక్ అధ్యక్షుడు,మండల్ మున్సిపల్ కార్పొరేషన్,మాజీ ప్రజాప్రతినిధులు,వైస్ ఎంపీపీ,ఎంపీటీసీ,సర్పంచులు, వార్డ్ మెంబెర్, కార్పొరేటర్లు,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్,%ం.ఎ% సెల్, బీసీ సెల్, మైనారిటీ సెల్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దానం నాగేందర్ ను కలిసిన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్

కూకట్పల్లి : అక్టోబర్ 18(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ ఖైరతాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దానం నాగేందర్ ను బుదవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కమిటీ తరపున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ ఖైరతాబాద్ నియోజకవర్గంలో దాదాపు 35 వేల పైచిలుకు మున్నూరు కాపు, కాపు ఓట్లు ఉన్నాయని కావున రేపు జరగబోయే ఎలక్షన్స్ లో నాకు మద్దతు తెలుపాలని కొండ దేవయ్య ని కోరడం జరిగిందని అన్నారు. అనంతరం కొండ దేవయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మన మున్నూరు కాపు అభ్యర్థులు ఎంతమంది అయితే ఉన్నారో వారందరినీ పార్టీలకు అతీతంగా మన కాపు సోదర సోదరీమణులు అందరూ మనవారికి ఓట్లను వేసి అధిక మెజారిటీతో గెలిపించే దిశగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆర్ వి మహేందర్ పటేల్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వాసాల వెంకటేశ్వర్లు పటేల్, స్టేట్ ఈసీ మెంబర్ వాసాల రాజు పటేల్, రాష్ట్ర కార్యదర్శి తెల్ల హరికృష్ణ పటేల్, రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి ఆకుల బాలకృష్ణ పటేల్, ప్రైమ్ 9 న్యూస్ జర్నలిస్ట్ తదితరులు పాల్గొనడం జరిగింది.





## ఘనంగా ధాండియా నైట్..

అంబర్ పేట:- అక్టోబర్ 18 (వాయిస్ టూ డే) నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఇషా కన్వెన్షన్ హాల్ లో పెద్ద ఎత్తున మహిళలు దాండియా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.

ఈవెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాండియా వేడుకలకు బాగ్ అంబర్ కార్పొరేటర్ పద్మావతి వెంకట్ రెడ్డి అతిథిగా విచ్చేసి,మహిళలతో కలసి దాండియా ఆడారు. కార్యక్రమ ఆర్గనైజర్ ప్రీతి మాట్లాడుతూ.. దసరా నవరాత్రి ఉత్సవాలు మహిళలకు ప్రత్యేకమైనవని, బతుకమ్మ,దాండియా వేడుకలు మహిళమణులకు ఉత్సాహం నింపుతాయని తెలిపారు.

## కోమటిరెడ్డి ప్రవీణ్ రెడ్డి బీజేపీ కి రాజీనామా



ఘట్కేసర్, అక్టోబర్, 18 (వాయిస్ టుడే) : ఎం.పి.పి ఏనుగు సుదర్శన్ రెడ్డి ప్రధాన అనుచరుడు కోమటిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, బిజెపి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘట్కేసర్ మండల బీ.ఆర్.ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసి బీ.జే.పి పార్టీలో చేరిన తనకు...పార్టీ విధి విధానాలు,సముచిత ప్రాధాన్యం లేనందున పార్టీకి రాజీనామా చేస్తున్నానని అన్నారు.నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ భవిష్యత్ కార్యాచరణను అతి త్వరలో తెలియపరుస్తాని అన్నారు.

## 19 వ డీవిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

ప్రారంభించిన..బోడుప్పల్ బిఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, మేయర్ సామల బుచ్చిరెడ్డి



బోడుప్పల్, అక్టోబర్ 18 (వాయిస్ టుడే) : ఈరోజు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 19వ డివిజన్ లో బొమ్మకు విశ్వనాథ్ ఆధ్వర్యంలో డివిజన్ పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంద సంజీవరెడ్డి, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ అధ్యక్షుడు, మరియు మున్సిపల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, కార్పొరేటర్లు చీరాల నరసింహ, పార్టీ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, కొత్త చక్రపాణి గౌడ్, జరిగే రమేష్, పార్టీ జనరల్ సెక్రటరీ మీసాల కృష్ణ, కాటపల్లి రామచంద్ర రెడ్డి, హాలీం, 19వ డివిజన్ పార్టీ అధ్యక్షుడు ప్రసాద్, అలిమ్, మహిళలు సీనియర్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్నికల మ్యానిఫెస్టోలో ఉద్యోగాల కల్పన, రుణమాఫీ కల్పించకపోవడం దారుణం

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 18) : అధికార బిఆర్ఎస్ పార్టీ తమ మ్యానిఫెస్టోలో నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన, రైతు రుణమాఫీ లాంటి అంశాలను చేర్చకుండా కేవలం పెన్షన్లు, ఆర్థిక అంశాలను తీసుకువచ్చి ప్రజలను ప్రభుత్వాల పై డబ్బుల కోసం ఆదరపడేలా చెయ్యడం దుర్మార్గమని విమర్శించారు. ఉద్యోగాల కల్పన గురించి, రైతు రుణమాఫీ అంశాలను చేర్చని పార్టీలను ఓడగొట్టాలని నేడు జగద్గిరిగుట్ట లో జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు, పార్టీలు ప్రజల కనీస అవసరాలైన విద్య, వైద్యం, ఉద్యోగం, వసతి ల కల్పన గురించి మాట్లాడకుండా తాత్కాలికమైన అంశాలను ప్రజల పై రుద్ది ఆలోచించకుండా చెయ్యకుండా ఇతర పార్టీల పై దుమ్మెత్తి పొయ్యాడమే తప్ప నీతిగా ప్రజల వద్దకు వచ్చి డబ్బులు, మద్యం పంచకుండా పోటీ చేసే పరిస్థితి లేదని, ప్రజలు ముఖ్యంగా యువకులు రాజకీయ నాయకులు పంచే మద్యం, డబ్బులకు ప్రలోభాలకు గురికాకుండా, పోటీ చేసే అభ్యర్థి, పార్టీ, ప్రజల కొరకు ఇంత వరకు చేసిన పనులను చూసి ఓటు వేయాలని, కుల సంఘాల నాయకులు, బస్తి లీడర్లు, కుల, మత సంఘాలు చేసే రాజకీయ ప్రచారాన్ని తిప్పికొట్టి, విద్వేష రాజకీయాలకు తావులేకుండా నిజాయితీగా ఓటు వేయ్యాలని అప్పుడే ఎన్నికైన అభ్యర్థిని సమస్యల గురించి ధైర్యంగా నిలదియ్యావొచ్చని అన్నారు, సీపీఐ కూడా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని రాష్ట్ర పార్టీ ఆదేశాలతో పోటీ చేయమంటే పోటీలో ఉంటామని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు వెంకటేష్, కోశాధికారి సదానంద్, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, అధ్యక్షుడు హరినాథ్, జిహెచ్ఎంసి నాయకులు రాములు,శాఖ కార్యదర్శి సహదేవ్ రెడ్డి,ఎఐవైఎఫ్ కార్యదర్శి వెంకటేష్, సీపీఐ నాయకులు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## నన్నపునేని నరేందర్ వాహనం తనిఖీ చేసిన పోలీసులు

వాయిస్ టుడే వరంగల్: వరంగల్ తూర్పు నియోజకవర్గంలోనీ వివిధ కార్యక్రమాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ వాహనాన్ని పోలీసులు మరియు ఎన్నికల అధికారులు పట్టణంలోని ఖిలా వరంగల్ పెట్రోల్ పంపు వద్ద వాహనాన్ని తనిఖీ చేశారు, తన వాహనాన్ని తనిఖీ చేసిన ఎన్నికల మరియు పోలీసు సిబ్బందికి బీ అర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ పూర్తిగా సహకరించారు.



## విద్యుత్ వినియోగ చార్జీలు ఆన్ లైన్‌లోనే చెల్లించాలి: ఎస్ ఈ నరేష్

తొర్రూర్ (వాయిస్ టుడే ప్రతినిధి ): తొర్రూర్ రూరల్ విద్యుత్ వినియోగ చార్జీలు వినియోగదారులందరూ ఆన్లైన్లోనే తమ యొక్క బిల్లులను చెల్లించాలని సూపరింటెంట్ ఆఫ్ విద్యుత్ అధికారి నరేష్ అన్నారు. బుధవారం మండలంలోని గుర్తురు గ్రామంలో విద్యుత్ వినియోగ బిల్లుల చెల్లింపుల్లో భాగంగా గ్రామంలో వినియోగదారులందరికీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నాణ్యమైన విద్యుత్ను అందించడానికి విద్యుత్ అధికారులు కృషి చేస్తున్నారన అందుకు తగ్గట్టుగా విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు అధికారులు వచ్చి బిల్లులు అడిగే దానికంటే ముందే తమ యొక్క మొబైల్ ఫోన్లలో ఆన్లైన్ చెల్లింపులు చేసి తమ యొక్క సమయాన్ని ఆదా చేసుకోవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, సర్పంచ్ మోత్కూరి రవీంద్ర చారి ఎంపిటిసి మెరుగు మాధవి రమేష్, డి ఈ మధుసూదన్, ఏ ఈ వంశీ, ఎస్ఏఓ సంతోష్ పాల్గొన్నారు.



## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న కొండా సురేఖ

వాయిస్ టుడే వరంగల్ : వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని కొత్త వాడలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ కి మొదటగా శాలువతో సన్మానం చేసిన భద్రకాళి యూత్ కమిటీ సభ్యులు. అనంతరం ఈరోజు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో కొలువుదీరిన దుర్గాదేవిని దర్శించుకుని మొక్కులు సమర్పించి వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ కోరుకోవడం జరిగింది... అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కొండా సురేఖ స్వయంగా తానే వడ్డించడం జరిగింది...




## బే షరతుగా ప్రదీప్ రావు క్షమాపణ చెప్పాలి

వాయిస్ టుడే వరంగల్ : ఇటీవల ఒక మీడియా ఛానల్ ఖిల్లా వరంగల్ లో జరిపిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేందర్ పై ఎర్రబెల్లి ప్రదీప్ రావు చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ కరిమాబాద్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన మున్నూరు కాపు పరపతి సంఘం సభ్యులు. రైల్వే స్టేషన్లో చాయ్ అమ్మి మోడీ ప్రధాని అయ్యాడని గొప్పలు చెప్పుకునే బిజెపి నేతలు ప్రదీప్ రావు మాట్లాడిన తప్పుడు మాటలకు సమాధానం చెప్పాలని డిమాండ్. అగ్రవర్ణ దురహంకారంతో ప్రదీప్ రావు బీసీలను అవమానించారు. తెలంగాణలో కనుమరుగైన బిజెపి పార్టీని నిలబెట్టిన ముద్దుబిడ్డ బండి సంజయ్ కూడా ఒక బి.సి అని మరిచిపోవద్దు. ఇలాంటి బీసీ వ్యతిరేక బిజెపి నాయకులు ఓట్ల కోసం ఎక్కడికొచ్చిన ప్రజలు అడ్డుకోవాలి.

# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ మరియు షార్ట్ ఫిలిం పోటీలకు ఆహ్వానం

### -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైమ్ (వాయిస్ టుడే): పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్: పరిధిలో విద్యార్థిని, విద్యార్థులకు, యువతి, యువకులకు ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ మరియు అదేవిధంగా షార్ట్ ఫిల్మిలకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇందుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ (పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 నుంచి 31 వరకు వారోత్సవాలు నిర్వహించబడుతాయని. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఈ మధ్య కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 22వ తేదీలోపు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 x 8 సైజ్ ఫోటోలను వరంగల్ పోలీసు కమిషనరేట్ పీఆర్వోకు అందజేయాలన్నారు.




ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, ఈవ్టీజింగ్, ర్యాగింగ్, కమ్యూనిటీ పోలీసింగ్, మూఢనమ్మాలు, ఇతర సామాజిక రుగ్మతలు. అత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన. ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సంద ర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2022 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు) తీసిన మూ డు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. మరిన్ని వివరాల కోసం 8712685050 నెంబర్ ద్వారా పీఆర్ఓను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు: బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ కోరారు.



## కేసీఆర్‌ని గద్దె దించాలి

### మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్

నర్సంపేట (వాయిస్ టుడే): కేసీఆర్‌ని గద్దె దించాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ అన్నారు.గొల్ల భామ తండా గ్రామంలో ఈ రోజు క్లస్టర్ ఇంఛార్జీలు అమీనాబాద్ సర్పంచ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్ ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రచార కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్,సర్పంచ్ సిద్దేన రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రం చేసిన కేసీఆర్ ని రాష్ట్రం నుండి తరుముక పోతే పేద కుటుంబం బ్రతికే పరిస్తితి లేదని అన్నారు.దొంగ హామీలు, అమలు చేయని హామీలు చేత పట్టుకొని ఊర్లో దిగుతారని 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని ఇప్పుడు ఎందుకు వస్తూన్నారని ప్రజలు నిలదీయాలి కాంగ్రెస్ మాట ఇస్తే చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు బాలు నాయక్,స్వామి,బూత్ కన్వీనర్ బాలు,ముఖ్య కార్యకర్తలు, మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

### మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



రాయపర్తి (వాయిస్ టుడే ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.మండలంలోని కొత్తూరు, బంధనపల్లి, కొండాపురం, కొండూరు, గట్టికల్, పానిష్ తండా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో పర్వతగిరి లోని ఆయన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు మరోసారి బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త సమస్యలను తీర్చే బాధ్యత తనదేనన్నారు. కార్యకర్తల కుటుంబంలో సభ్యుడిగా అండగా ఉంటానని మంత్రి ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్,జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.రి

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు



వాయిస్ టుడే వర్ధన్నపేట: ఐనవోలు మండలం కొండపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కండువా కప్పిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేరుగు రవీందర్,ఇల్లందుల వీరస్వామి,ఇల్లందుల కొమురయ్య,కట్కూరు మాధుకర్,తాళ్లపల్లి మనోహర్ జోషీ,జీడీ స్వామి,కట్కూరి రాజేష్,జీడీ పృథ్వీ,తాళ్ళపల్లి నిరంజన్,కట్కూరి కుమారస్వామి,మాదాసు కుమార్, తదితరులకు కండువా కప్పిన ఎమ్మెల్యే .. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నానని అన్నారు. ప్రజా సంక్షేమమే ఎజెండాగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజమణి బెన్షన్ ,గ్రామ పార్టీ ఆధ్యక్షులు పిట్టల సుధీర్,సీనియర్ నాయకులు సత్తిరెడ్డి,శేఖర్,శ్యామ్,అరుణ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ తూర్పు బీజేపీలో భారీ షాక్...

### 18వ డివిజన్ బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు బిఆర్ఎస్ లో చేరిక

### -బీజేపీ నాయకత్వాన్ని నమ్మలేమంటూ పార్టీకి బైబై



వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో: వరంగల్ తూర్పు నియోజకవర్గ యువత అంత బిఆర్ఎస్ వైపు ఉన్నారని కేసీఆర్ చేసిన అభివృద్ధి ఆకర్షితులై నేడు 18వ డివిజన్ చెందిన బీజేపీ యూత్ నాయకులు వస్కుల అజయ్ మిత్ర బృందం జన్ను శ్రవణ్,భుషపాక రంజిత్,జన్ను సందీప్ నేడు ఏఎస్ఎం కళాశాల వద్ద నున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.

ఈ సందర్భంగా గులాబీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... వరంగల్ తూర్పు నియోజకవర్గాన తాము చేసిన అభివృద్ధికి కేసీఆర్ నాయకత్వన నడవాలని బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందని. అన్ని వర్గాల ప్రజలను గొప్పగా ఆదుకుని ప్రజలకు గొప్పగా కాపాడుకోవడం జరుగుతుందని. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కడుపులో పెట్టుకొని కాపాడుకుంటామని పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వస్కుల అజయ్ మరియు మిత్ర బృందం మాట్లాడుతూ.. బీజేపీ తెలంగాణ పట్ల అవలభించిన తీరు వరంగల్ తూర్పు నియోజకవర్గానా బీజేపీ నాయకత్వంపై నమ్మకం లేక ఎమ్మెల్యే నరేందర్ అభివృద్ధి ఆకర్షితులై నేడు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ లో చేరడం జరిగిందని తెలిపారు. మునుముందు ఎమ్మెల్యే గెలుపుకి కృషి చేసి తూర్పున గులాబీ జెండా ఎగరేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వస్కుల బాబు,కొమ్ముల సుధాకర్,ముఖ్య నాయకులు హాజరయ్యారు.

## మునగాల పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా పరిశీలించిన ఎస్పీ

### పౌరులు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి




మునగాల అక్టోబర్ 18(వాయిస్ టుడే): ఎన్నికల నిర్వహణ, భద్రత చర్యలు పర్యవేక్షణలో భాగంగా జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మునగాల పోలీస్ స్టేషన్ ను సందర్శించినారు. ఎన్నికల నిర్వహణకు సంభందించి ప్రణాళికను, ఎన్ఫోర్స్మెంట్ పనులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల కలకోవ, నారాయణపురం, జగన్నాధపురం, నర్సింహులగూడెం, నేలమర్రి గ్రామాల చరిత్రను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మండల పరిధిలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా మానిటరింగ్ చేయాలని, సమస్యలను సృష్టించేని ఎన్నికల నియమావళి ప్రకారం ముందస్తు బైండోవర్ చేయాలి, గ్రామాలలో శాంతియుత వాతావరణం ఉండేలా యువతకు, పౌరులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. సమస్యాత్మక గ్రామాల్లో నిత్యం పర్యటిస్తూ పరిస్థితులు అదుపులో ఉంచాలని ఎస్పీ తెలిపినారు. ప్రజాస్వామ్య సమాజంలో ఎన్నికల నిర్వహణ అనేది అత్యంత ప్రధాన్యమైనది, ప్రతి ఒక్క పౌరుడు ఎన్నికల ప్రవర్తనా నీయమ నిభందనల కు లోబడి నడుచుకోవాలి, ఎవరైనా అల్లర్లు సృష్టించినా, గొడవలు ప్రేరేపించినా ఎన్నికల నియమావళి ప్రకారం చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ఎస్పీ హెచ్చరించారు. ఎస్పీ వెంట డి ఎస్ పి ప్రకాష్, సి ఐ వీర రాఘవులు, ఎస్ ఐ లోకేష్, సిబ్బంది ఉన్నారు.

## బిజెపి నాయకుని ప్రధమ వర్ధంతి లో పాల్గొన్న పార్టీ నాయకులు

హన్మకొండ ( వాయిస్ టుడే): హన్మకొండ జిల్లా బిజెపి కార్యదర్శిగుండమీది శ్రీనివాస్ ప్రధమ వర్ధంతి సందర్భంగా బిజెపి వరంగల్ జిల్లాఉపాధ్యక్షులు సిద్ధం నరేష్ పటేల్ కుటుంబ సభ్యులనుకలిసి పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమానికి వరంగల్ బీజేపీ జిల్లా అద్యక్షులు కొండేటి శ్రీధర్ , హన్మకొండ బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (66 డివిజన్ కార్పొరేటర్ ) గురుమూర్తి శివ కుమార్ మారేపల్లి రాంచందర్ రెడ్డి, తల్లా శ్యామ్, ఎర్రగొల్ల రాజు, మంతుర్తి శ్రీకాంత్, దాట్ల సునీల్, దాసరి రాజు, ఇమ్మడి కరుణాకర్, స్పుతన్ తదితరులు పాల్గొనడం జరిగింది.



## గిరిజన బందు హామీ మరచిన కెసిఆర్ ను మర్చిపోవాలి

### -డాక్టర్ గుండాల మదన్ కుమార్



నర్సంపేట(వాయిస్ టుడే): బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జి గుండాల మధన్ కుమార్ మాట్లాడుతూ గిరిజన బందు హామీని,అభివృద్ధిని మరిచిన కేసీఆర్ ను మనం కూడా మర్చిపోవాలి, టిఆర్ఎస్ పార్టీని బహుజన ప్రజలందరూ కలసి బొంద పెట్టడం కాయం.మన లక్ష్యం బహుజన సమాజ్ పార్టీ అధికారం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సీఎం చేయటం ఈ కార్యక్రమంలో ఖానాపురం మండలం కొత్తూరు గ్రామం నుండి 100 గిరిజన కుటుంబాలు బి ఆర్ఎస్ కాంగ్రెస్ నుండి గిరిజన నాయకులు మహిళలు యువత పెద్ద ఎత్తున బిఎస్పీ పార్టీ కండువను కప్పుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాసాని రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్రి సాగర్ నర్సంపేట అధ్యక్షులు ఒంటరి రాములు చెన్నారావుపేట అధ్యక్షులు తనుగుల శ్రీకాంత్ ప్రవీణ్ విజయ్ హాజరవ్వడం జరిగింది.

# పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి

## బిఆర్ఎస్ పార్టీకి గెలుపు సాధించడం ఖాయం

## మునగాల మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం



మునగాల అక్టోబర్ 18 (వాయిస్ టుడే): మునగాల మండల కేంద్రంలో బూత్ కమిటీ, ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కోదాడ ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ రవీందర్ రావు మాట్లాడుతూ కోదాడలో బొల్లం మల్లయ్య యాదవ్‌ను అధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త, ప్రతీ నాయకుడు ఈ 40 రోజులు క్రీయాశీలకంగా పని చేయాలనీ ఎన్నికల పరిశీలకులు ఎమ్మెల్సీ రవీంద్రరావు అన్నారు. ఓటర్ లను చైతన్య పరిచే బాధ్యత బూత్ లెవల్ కార్యకర్తలదే అన్నారు. పార్టీ మేనిపేస్టో గడప గడపకు ప్రచారం చేయాలన్నారు.బూత్ లెవల్ కార్యకర్తలకు ఓటర్ జాబితా పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు బూత్ లెవల్ కార్యకర్తలు శ్రమించాలని పిలుపునిచ్చారు.బూత్ లెవల్ కార్యకర్తలు సమన్వయం తో పని చేయాలన్నారు.బూత్ లెవల్ కార్యకర్తలకు అన్ని వెళలా అందుబాటులో ఉంటానన్నారు.నియోజకవర్గం లో రికార్డు స్తాయి మెజార్టీ తో గెలిపించి కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలన్నారు. టూరిస్టు రాజకీయ నాయకుల మాటలు నమ్మ వద్దన్నారు. అందుబాటులో ఉన్న నాయకుడని ప్రచారం చేయాలన్నారు. అభివృద్ధి కి ఓటు వేయాలని ప్రచారం చేయాలన్నారు.

ఎమ్మెల్యే బొల్లం మల్లన్న నుఆశీర్వదించండి .అభివృద్ధిలో భాగస్వామ్యం అవ్వండి అని రవీందర్ రావు అన్నారు. కారు గుర్తుకు ఓటేద్దాం,మన తెలంగాణలో సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పాలన కొనసాగిద్దాం అని తెలిపారు.ప్రస్తుత పథకాలను కొనసాగించడంతో పాటు... అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రూపొందించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉందని తెలిపారు. ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తోగరు రమేష్, సీనియర్ నాయకులు అజయ్ కుమార్, నల్లపాటి శ్రీనివాసరావు, ఎలక నరేందర్ రెడ్డి, కోలా ఉపేందర్,కందిబండ సత్యనారాయణ,రామ్ రెడ్డి, సీతారాములు, వెంకట్ రెడ్డి,కవిత, అంజయ్య, ఉపేందర్, ఆయా సర్పంచులు,ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శిలు, తదితరులు పాల్గొన్నారు.



## బహుజన్ సమాజ్ పార్టీ “రాజ్యాధికార గర్జన” మహా సభను విజయవంతం చేయాలి

**యూసుఫ్ నగర్ గ్రామ పెద్దలను ప్రజలను ఆహ్వానించిన నిశాంత్ కార్తికేయ**

వాయిస్ టుడే: ఇబ్రహీంపట్నం ప్రతినిధి అక్టోబర్ : 18: కోరుట్ల నియోజకవర్గం లోని మెట్టుపల్లి లో జరిగే బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథి గా విచ్చేస్తున్న కోరుట్ల మెట్ పల్లి బహుజన రాజ్యాధికార గర్జన మహా సభ మహోత్సవానికి హాజరువ్వాలని యూసుఫ్ నగర్ గ్రామ పెద్దలకు ఆహ్వానాన్ని అందించిన కోరుట్ల నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ ఇంచార్జ్ నిశాంత్ కార్తికేయ బహుజన రాజ్యాధికార గర్జన మహా సభ తేదీ 21-10-2023 శనివారం, స్థలం - అంబేద్కర్ స్టేడియం మెట్‌పల్లి, సమయం సాయంత్రం 5:00 గంటలకు మహాసభ జరుగును ఇట్టి సభకు బహుజనలందరూ హాజరై సభను విజయవంతం చేయాలని బహుజన రాజ్యాధికారం కొరకు పోరాడదాం అని బహుశా సమాజ్వాది పార్టీ అభ్యర్థులని గెలిపించుకోవాలని కోరుట నియోజకవర్గం అభ్యర్థి నిషాంత్ కార్తికేయ కోరారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ప్రజా ప్రతినిధులు

ముస్తాబాద్ అక్టోబర్. 18 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండల ప్రజాప్రతినిధులు బుధవారం రోజున నిజామాబాద్ లో రోడ్లు భవనాల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, మాతృమూర్తి నాలుగు రోజుల క్రితం అకాల మరణం పట్ల ప్రశాంత్ రెడ్డి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల ఎంపిపి జనగామ శరత్ రావు, జెడ్పిటిసి గుండం నరసయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజి రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొంపెల్లి సురేందర్ రావు , తదితరులు పాల్గొన్నారు.



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని దుర్గా కాలనీ (7 వ వార్డ్)లో ఏర్పాటు చేసిన దుర్గా మాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో మంగళవారం అమ్మవారు గాయత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారి ప్రత్యేక పూజ లో వార్డ్ కౌన్సిలర్ పొనగంటి. సారంగం పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సంతోషం గా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో వార్డ్ ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

- వాయిస్ టుడే , జమ్మికుంట

## టిఆర్ఎస్ పార్టీ నుండి రెడ్డి సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీలో చెరిక

ఇల్లంతకుంట, అక్టోబర్. 18(వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీ నుండి రెడ్డి సంఘం నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. రెడ్డి సంఘం అధ్యక్షులు చల్ల మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కట్ట గురవ రెడ్డి, సభ్యులు కరుణాకర్ రెడ్డి,మారుపాక నరసింహ చారి మొత్తం 40 మంది కార్యకర్తలు బుధవారం రోజున డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో కాంగ్రెస్ జిల్లా నాయకులు చీటీ ఆనంద రెడ్డి, మండల అధ్యక్షులు భూంపల్లి రాఘవరెడ్డి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు ఎలగందుల ప్రసాద్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## శ్రీ సరస్వతి శిషుమందిర్ స్వర్ణజయంతి ఉత్సవంలో స్వర్ణ జ్యోతి భవన ప్రారంభం

వాయిస్ టుడే - జమ్మికుంట: జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిషుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ‘ స్వర్ణజయంతి ఉత్సవంలో, స్వర్ణ జ్యోతి భవన ప్రారంభం సందర్భంగా ‘ లింగం సుధాకర్ రెడ్డి విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాప్రమానాలు తగ్గాయని విద్య మెరుగుపడాలంటే మాతృభాషలో విద్య బోధించవలసిందిగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను మరియు సనాత ధర్మ పరిరక్షణకై విద్య ఎంతో తోడుపడుతుందని అలాంటి విద్యను శ్రీ సరస్వతి శిశు మందిరాలు అందిస్తాయని పూర్వ విద్యార్థులకు పోషకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు శీలం శ్రీనివాస్, పాఠశాల వ్యవస్థాపకులు సాంబయ్య, విద్యాపీఠ రాష్ట్ర సంఘటన కార్యదర్శి పథకమూరి శ్రీనివాసరావు, పాక రాజమౌళి, కాటం రవీందర్, స్థానిక మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు, గంగాడి కృష్ణారెడ్డి సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆవల రాజారెడ్డి, ఆకుల రాజేందర్, గర్రెపల్లి అరుణ్ కుమార్, సురేందర్ రాజు, దాసరి రవీందర్ ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, స్థానిక కౌన్సిలర్ పొనగంటి.మల్లయ్య మరియు పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాయమైన కోరికలు అడిగిన జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటు

**కరీంనగర్లో రాచరిక పాలన సాగిస్తున్న మంత్రి గంగుల కమలాకర్**

**జర్నలిస్టులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి లేకుంటే ఉద్యమమే**

**సిపిఐనగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు**





కరీంనగర్ అక్టోబర్ 18(వాయిస్ టుడే)కరీంనగర్ నగరంలో గత వారం రోజుల క్రితం మంత్రి గంగుల కమలాకర్ కొంతమంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పంపిణీ చేయడం జరిగిందని ఇందులో అర్హులైన కొంతమంది కి ఇళ్ల స్థలాలు రాలేదని ఆవేదనతో కలుస్తామని మంత్రి వద్దకు వెళితే కలవనివ్వలేదని పత్రికల్లో సోషల్ మీడియాలో తమకు జరిగినఅన్యాయాన్ని ప్రశ్నించినందుకు జర్నలిస్టులపై, యూనియన్ అధ్యక్షులు, ఇతర జర్నలిస్టులపై అక్రమంగా కేసులు బనాయించడం చూస్తుంటే కరీంనగర్ నగరంలో మంత్రి అరాచక పాలన ఎలా సాగిస్తున్నాడో అర్థమవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో ఇచ్చిన ఇండ్ల స్థలాల పంపిణీలో అవకతవకలు, అక్రమాలు జరిగాయని ఆవేదన చెందుతున్న సమయంలో మనోవేదనతో ఉన్నటువంటి పత్రికల ద్వారా సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తుంటే మంత్రి పత్రికల్లో రాసిన అదేవిధంగా సోషల్ మీడియాలో పోస్ట్ చేసినటువంటి జర్నలిస్టులపై తను కేసులు పెట్టించడం చూస్తుంటే ఎంత భయానికి మంత్రి లోనవుతున్నాడో అర్థమవుతుందన్నారు. నిజాన్ని నిగ్గు తేలుస్తున్నటువంటి జర్నలిస్టు సోదరులపై మంత్రి చెప్పిన మాటలు విని పోలీసులు ఈ విధంగా కేసులు బనాయించడం చూస్తుంటే బిఆర్ఎస్ పాలన పూర్తిగా హిట్లర్ పాలనల సాగుతుందని విమర్శించారు. వెంటనే జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి పైడిపల్లిరాజు బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు.



## బిఆర్ఎస్ మేనిఫెస్టో.. అన్ని వర్గాలకు మేలు

చిట్యాల , వాయిస్ టుడే అక్టోబర్:18: త్వరలో తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం సీఎం కేసీఆర్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉందని చిట్యాల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కొలను సునీత వెంకటేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోతో కాంగ్రెస్, బీజేపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బడుగు, బలహీన వర్గాలకు మేలు చేకూర్చేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికే రైతుబంధు కింద ఇస్తున్న పెట్టుబడి సాయం కాకుండా అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.13వేలు క్రమంగా ఐదేళ్లు పెంచుతూ గరిష్టంగా ఎకరానికి రూ.16 వేలకు పెంచుతారని ప్రకటించారని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ మళ్లీ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి గడపకూ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయని వివరించారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

## కారు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు మృతి





చేవెళ్ల...అక్టోబర్ 18(వాయిస్ టుడే)శంకరపల్లి మండలం జన్వాడ గేటు దగ్గర కారు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జన్వాడ గ్రామానికి చెందిన రాజు (38) సంవత్సరాలు బైక్ పై వెళుతుండగా వెనుక నుండి అతివేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. మోత్కుపల్లి శ్రీశైలం (25) తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం నగర హాస్పిటల్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని డాక్టర్స్ తెలపడంతో మృతుల బాడీ లను పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నారు. ప్రమాదానికి కారు అతివేగమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## హుజురాబాద్ లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పాడి కౌశిక్ రెడ్డి

వాయిస్ టుడే - జమ్మికుంట: హుజురాబాద్ నియోజకవర్గంలో రాజకీయం వేడెక్కడంతో పాటు పలు అభివృద్ధి పనులకు కూడా శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు గత నెలరోజుల నుండి నిర్విరామంగా జరుగుతున్న సంగతి విధితమే కాగా హుజురాబాద్ లోని సిటీ సెంట్రల్ ను బి ఆర్ ఎస్ హుజురాబాద్ నియోజకవర్గ కార్యాలయంగా నిర్ధారించి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ ప్రజలతో మమేకమై పనిచేస్తుందని అందరితోపాటు నేను కూడా బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తనేనని ఆయన అన్నారు, పట్టణం అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా బి ఆర్ ఎస్ పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దిశ నిర్దేశాల మేరకు నడుచుకుంటూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని ఆయన తెలిపారు, ఏడేళ్ల పాలనలో హుజురాబాద్ ఎమ్మెల్యే గా ఉన్న వారు ఏం అభివృద్ధి పనులు చేశారని ఆయన ప్రశ్నించారు తనకు సూటిగా మాట్లాడడం ఒకటే వస్తుందని మాట చెప్తే కచ్చితంగా నెరవేరుస్తానని హుజురాబాద్ లో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం కడతానని తెలిపారు కార్యక్రమంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ .మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్. కొలిపాక నిర్మల శ్రీనివాస్. ఎంపీపీ ఇరుమల రాణి సురేందర్ రెడ్డి .జడ్పీటీసీ బక్కారెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలయ్య హుజురాబాద్ పట్టణ కౌన్సిలర్లు ,ఎంపీటీసీలు సర్పంచులు సీనియర్ నాయకులు ,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పోలీస్ తనిఖీలో 5 లక్షల 30వేలు పట్టివేత

వాయిస్ టుడే: ఇబ్రహీంపట్నం ప్రతినిధి అక్టోబర్: 18 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని గండి హనుమాన్, బ%శీ%డ లింగాపూర్, అంతర్ జిల్లా పోలీస్ తనిఖీ కేంద్రం వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా కారులో 5 లక్షల 30 వేల రూపాయల నగదును సరైన ధ్రువపత్రాలు లేనందువలన సీజ్ చేసి సంబంధిత జిల్లా అధికారులకు అప్పగించడం జరిగిందని. ఇబ్రహీంపట్నం ఎస్సై ఉమా సాగర్ తెలిపినారు.



# డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు...

**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కామారెడ్డి బ్యూరో అక్టోబర్18 (వాయిస్ టుడే): కౌంటింగ్ హాళ్లలో ఓట్ల లెక్కింపు, ఏజెంట్లు కూర్చునే విధంగా పకడ్బందీగా ఏర్పాటు చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. , డిసెంబర్ 3 న ఓట్ల లెక్కింపు సందర్భంగా బుధవారం ఎస్పీ సింధు శర్మ, అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, సంబంధిత అధికారులతో కలిసి ఎస్పీ కార్యాలయం సమీపంలోని కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డి, యెల్లారెడ్డి, జుక్కల్ నియోజక వార్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ఇక్కడే జరుగుతుందని, బాన్సువాడ కు సంబంధించి నిజామాబాద్ లో ఓట్ల లెక్కింపు జరుగుతుందని అన్నారు. కౌంటింగ్ హాళ్లలో అవసరమైన టేబుల్స్ ఏర్పాటు చేయుటకు మార్కింగ్ చేయాలని, ఏజెంట్లు కూర్చునే విధంగా బ్యారికేడింగ్, జాలీలు ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి, పంచాయత్ బీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. హాలు లోకి ఒక ప్రవేశ ద్వారం ఈ.వి.ఎం. లు తెచ్చే విధంగా, మరో ప్రవేశ ద్వారం ద్వారా అధికారులు, ఏజెంట్లు, అభ్యర్థులు వచ్చే విధంగా చూడాలన్నారు. డాట్ల లెక్కింపు వివరాలు ఎప్పటికప్పుడు మీడియాకు చేరవేయుటకు మీడియా కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు. కౌంటింగ్ సందర్భంగా బీగట్టి పొలిసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు.



అనంతరం ఎస్పీ ఛాంబర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా ఉంచాలని, ఏదేని సమాచారాన్ని ఫ్లైయింగ్ స్క్వాడ్ , ఎస్.ఎస్.టి. బృందాలకు తెలపాలని అన్నారు. లైసెన్స్ కలిగిని ఆయుధాలను వెంటనే డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని 125 లొకేషన్లలో గుర్తించిన సమస్యాత్మక ల్పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పొలిసు సెక్టోరల్ అధికారులు ప్రతి బుధవారం సమావేశమై పోలింగ్ బూత్ వారి రూట్ మ్యాప్ ప్రకారం రవాణా మార్గం, రహదారుల వెంట కల్వర్టులు, బ్రిడ్జిలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పెద్ద ఎత్తున మద్యం స్టాక్ చేసిన ప్రాంతాలను గుర్తించి స్వాధీనం చేసుకోవాలన్నారు. ఎన్నికల వేళలో ప్రెషర్ కుక్కర్, తదితర వస్తువులు కానుకలుగా ఇచ్చే వాటిపై వాణిజ్య పన్నుల శాఖ ఇంటలిజెన్స్ టీమ్ దృష్టి సారించాలన్నారు. సైలెన్స్ పీరియడ్ అనగా పోలింగ్ కు రెండు రోజుల ముందు చాలా గందరగోళ పరిస్థితులుంటాయని మాడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ ను చాకచక్యంగా మానిటరింగ్ చేయవలసి ఉంటుందని అన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న ప్రతి ఒక్కరు బాధ్యాతాయుతంగా పనిచేసి ఎన్నికల ప్రక్రియ సజావుగా కొనసాగేలా చూడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు,, మైనారిటీ జిల్లా అధికారి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



## ఎర్ర జెండా గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలి

**ప్రజలను దగా చేసిన కేసీఆర్ గద్దె దిగడం ఖాయం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా**

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : సిపిఐ పోటీ చేస్తున్న కొత్తగూడెం నియోజకవర్గంలో ఎర్ర జెండా గెలుపుకోసం సైనికుల్లా పనిచేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్లో బుధవారం జరిగిన సిపిఐ కొత్తగూడెం పట్టణ స్థాయి విస్తృత కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. కొత్తగూడెం నియోజకవర్గంలో గతం కంటే ప్రజాదరణ పెరిగిందని, ప్రతీ గ్రామం, బస్తీలో అనునిత్యం ప్రజలకు సేవలందించే కార్యకర్తలు ఉన్నారన్నారు. సమస్యలపై స్పందిస్తూ ప్రజా ఉద్యమాలను నిర్మించిన ఫలితంగానే జనం సిపిఐని ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో కేసీఆర్ ప్రభుత్వం చతికలపడిందని, రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీలేదని, మళ్ళీ గద్దెనెక్కినా ఓరిగేదేమీలేదన్నారు. బిఆర్ఎస్ ప్రకటించిన ఎన్నికల మెనిఫేస్టో ఒట్టి బూటకమని, ప్రజలను మభ్యపెట్టి మరోసారి మోసం చేసి గద్దెనెక్కేందుకేనని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అరకొరగా అమలు చేసిన సంక్షేమ పథకాలు సైతం గులాబీ నేతల జేబులు నింపేందుకే తప్ప ప్రజలకు బ్రతుకులు బాగుచేయలేదన్నారు. ప్రతీ పథకంలో అవినీతి చోటుచేసుకుందని ఆరోపించారు. బంగారు తెలంగాణాగా మారుస్తామని అధికారం చేపట్టిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణ గా, ఆత్మహత్యల తెలంగాణ గా, ఆకలి తెలంగాణ గా మార్చారని, రాష్ట్ర ఎందుకు సాధించుకున్నామా అనే పరిస్థితిలో ప్రస్తుతం ప్రజల్లో నెలకొందన్నారు. ప్రజలను అడుగడుగునా దగి చేసిన కేసీఆరు దఫా గద్దె దింపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి వై.శ్రీనివాసరెడ్డి, జిల్లా సమితి సభ్యులు కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, నగేష్, వంగా వెంకట్, భూక్యా శ్రీనివాస్, పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు బోయిన విజయ్ కుమార్, పి. సత్యనారాయణాచారి తదితరులు పాల్గొన్నారు.



## శీనన్నకే మా సంపూర్ణ మద్దతు

**- మొదటి బేడ గంగపుత్ర సంఘం..**

వాయిస్ టుడే ప్రతినిధి, రుద్రంగి: రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ని మొదటి బేడ గంగపుత్ర సంఘ సభ్యులు బుధవారం సమావేశమై రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఆది శ్రీనివాస్ కే తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేసి ఏకగ్రీవ తీర్మానం చేసుకున్నారు. ఈ సందర్భంగా గంగపుత్రులు మాట్లాడుతూ రుద్రంగి ముద్దు బిడ్డ ఆది శ్రీనివాస్ కె మద్దతు తెలుపుతున్నామని అన్నారు. రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఆయనకు గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. నాలుగుసార్లు ఓడిన ప్రజల కష్టసుఖల్లో పలుపంచుకుంటు అండగా నిలుస్తున్న ఆది శ్రీనివాస్ కె తమ పూర్తి మద్దతు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బెల్ట్ షాపుపై కేసు నమోదు

**బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు ఎస్ఐ సుధాకర్**



ఇల్లంతకుంట అక్టోబర్.18( వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం నర్శక్కపేట గ్రామంలో కిరాణా షాపులో బెల్ట్ షాపు నిర్వహిస్తూ అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్నాడని సమాచారం మేరకు రాత్రి పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకొని మద్యాన్ని అమ్ముతున్న ముత్యం రాములు షాపులో నుండి పదకొండు వేల రూపాయల విలువ చేసే తొమ్మిది లీటర్ల మద్యం సీజ్ చేసి, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బెల్ట్ షాపు యజమాని పైన కేసు నమోదు చేయడం జరిగిందని ఇల్లంతకుంట ఎస్సై డి.సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమతి లేకుండా అక్రమంగా ఎవరైనా మద్యాన్ని విక్రయిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై సుధాకర్ హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి పొందిన వైన్ షాపులు కాకుండా బయట ఎక్కడైనా మద్యాన్ని అక్రమంగా విక్రయించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, అటువంటి వారి సమాచారాన్ని పోలీసువారికి అందించాలని కోరారు. ఎస్సై వెంట హెడ్ కానిస్టేబుల్ భూమయ్య తిరుపతి, మధులు ఉన్నారు.

## ఇసుకు ట్రాక్టర్ పట్టివేత కేసు నమోదు

**అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై డి.సుధాకర్**

ఇల్లంతకుంట అక్టోబర్. 18(వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వల్లంపట్ల నుండి మంగళవారం రోజు రాత్రి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని సమాచారం రావడంతో ఇల్లంతకుంట ఎస్సై డి.సుధాకర్, సిబ్బంది శ్రీనివాస్, శ్రీకాంత్ తో కలిసి వెళ్లి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్ ను సీజ్ చేయడం జరిగిందని, ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా వల్లంపట్ల నుండి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమాని నాయిని శ్రీనివాస్, డ్రైవర్ ప్రదీప్ పై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని, నిందితులు ఎంతవారాలైన ఉపేక్షించబోమని ఎస్సై డి.సుధాకర్ అన్నారు . అక్రమ ఇసుక రవాణా సమాచారం సేకరించిన కానిస్టేబుల్ లను ఎసై అభినందించారు...



## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురం గ్రామానికి చెందిన గాదె నాగరాజు వయస్సు (35) బుధవారం ఉదయం గ్రామ సమీపంలోని భద్రాచలం రోడ్ నుండి మణుగూరు వెళ్ళు రైల్వే బ్రిడ్జి పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు పై నుండి కిందపడి మృతి చెందాడు. నాగరాజు సుతారి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ మృతిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. నాగరాజు మృతి పట్ల గ్రామస్తులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## పౌరులు తమ ఓటరు జాబితాలో తమ పేరును తప్పక ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కామారెడ్డి బ్యూరో అక్టోబర్18 (వాయిస్ టుడే): అందరు పౌరులు ఓటరు జాబితాలో తమ పేరును ఏ పోలింగ్ స్టేషన్ లో ఏ సీరియల్ నెంబరులో ఉందో ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా పరిశీలించుకుని తప్పక ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. రంగోలి ద్వారా ఓటు హక్కు కలిగిన పౌరులందరూ తమ నైతిక భాద్యతగా ఓటు హక్కు వినియోగించాలని సందేశం ఇచ్చుటకు స్వీప్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి ప్రలోభాలకు, డబ్బులకు, కానుకలకు లొంగక, తమ మనసాక్షి మేరకు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే విధంగా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా బలమైన ప్రజాస్వామ్యం కొరకు ఘనమైన భాగస్వామ్యం అవసరమనే అంశంతో ఓటు బీఆవశ్యకత , ఓటు విలువ ఓటు నా జన్మహక్కు అనే తదితర సందేశాలతో మహిళలు వేసిన ప్రతి ముగ్గును కలెక్టర్ తిలకించి వారిని ప్రశంసించారు. రంగోలిలో పాల్గొన్న వారికి ప్రోత్సహకంగా గిఫ్ట్ బాక్సులు అందజేశారు. సాయంత్రం జరిగి బతుకమ్మ సంబరాలలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, మండల రిసోర్స్ పర్సన్లు, మహిళలు పాల్గొన్నారు.

## కొడ్చిర్ గ్రామంలో నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో బీఅర్ఎస్ నాయకులు



కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 18 ( వాయిస్ టుడే ప్రతినిధి ) జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం కొడ్చిరా గ్రామంలోని బిఅర్ఎస్ పార్టీ మాజి అధ్యక్షులు మద్నూర్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సంగమేశ్వర్ తముడి యొక్క నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమంలో బిచ్కుంద బిఅర్ఎస్ నాయకులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు వెంకట్ రావ్, ఎంపీపీ అశోక్ పటేల్, జడ్పిటీసీ నల్చర్ రాజు, మద్నూర్ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సంగమేశ్వర్, బిఅర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## దుర్గా మాతకు విరాళం అందజేసిన సర్పంచ్ గొడిశెల జితెందర్ గౌడ్

ఇల్లంతకుంట, అక్టోబర్ 18.(వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో అంభేద్కర్ సంఘం యువకులు అంభేద్కర్ విగ్రం దగ్గర దుర్గా మాత ను ప్రతిష్టించగ వారికి స్థానిక సర్పంచ్ గొడిశెల జితెందర్ గౌడ్ బుధవారం రోజున పదివేల నూట పదహారు (10,116/-) రూ!!లను విరాళం అందజేశారు..అంభేద్కర్ సంఘం యువకులు సర్పంచ్ గొడిశెల జితెందర్ గౌడ్ కు ధన్యవాదములు తెలిపినారు..

## బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకోవాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



కామారెడ్డి బ్యూరో అక్టోబర్18 (వాయిస్ టుడే): బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మహిళలకు సూచించారు. స్వీప్ కార్యక్రమాలలో భాగంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ముగ్గుల పోటీలు నిర్వహించగా, సాయంత్రం స్వీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబురాల్లో మహిళలు బతుకమ్మలతో ఆడిపాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వీప్ బతుకమ్మను మహిళలకు అందజేస్తూ పూలను పూజించే, ప్రకృతిని ఆరాధించే పండుగ బతుకమ్మ అని అన్నారు. తీరొక్క పూలతో తీర్చిదిద్ది ఆనందోత్సవాల మధ్య జరుపుకునే జరుపుకునే ఈ పండుగ తో పాటు త్వరలో రాష్ట్ర శాసనసభకు జరగబోయే ఎన్నికలలో మీతో పాటు, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు వేసేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్ రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

# కుష్మాండ అవతారంలో భక్తులకు దర్శనం

బాసర, వాయిస్ టుడే. అక్టోబర్ 18: దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి సన్నిధిలో నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు నాల్గవ రోజు కుష్మండ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో వస్తున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు విస్తృతంగా ఏర్పాటు చేశారు.









**ఆలయంలో భక్తులకు ఉచిత ప్రసాదం అందజేత**

పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవంలో భాగంగా బుధవారం ధర్మబాద్-బాసర వ్యాపార వర్తక అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు చివరి వరకు ప్రతిరోజు అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఉచితంగా ప్రతిరోజు వివిధ రకాల మిఠాయిలను అందజేస్తున్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఉచిత ప్రసాదాల పంపిణీ ఈ సంవత్సరం కూడా చేపట్టడం జరుగుతుందని అంత అమ్మవారి దయవలన మా కష్టానికి మంచి ఫలితం రావాలని కోరుతూ ఈ మహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వ్యాపారస్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్యం కాంత్ పంపట్ వార్, శుభోధ్ శెట్ కాకాని, మహేందర్ నరేష్, బాసర గ్రామస్తులు పలువురు భక్తులు పాల్గొన్నారు

**అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

పవిత్ర పుణ్యక్షేత్రమైన చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి క్షేత్రంలో ప్రతి సంవత్సరం నిర్వహించి నవరాత్రి ఉత్సవంలో భాగంగా ఆలయ కోటి గాజుల మండపంలో భరతనాట్యం, కూచిపూడి, భక్తి సంగీతం గానం, కచేరి హిందీ, మరాఠీ, తెలుగు, భాషల్లో కళాకారులు, అదేవిధంగా మన ప్రాంతానికి చెందిన నేపథ్య సంగీత కళాకారులు, సంగీత విశారద సింది వైఖరి రాందాస్ గురూజీ హిందీ, మరాఠీ తెలుగు భాషల్లో అద్భుతమైన తమ సైదిలో పాటలు పాడగా చుట్టుపక్కల గ్రామస్తులు,అభిమానులు శిష్య బృందం తరలివచ్చారు. తమ గానంతో స్వర సంకల్పం చేస్తూ అనేక స్వరాలతో సరస్వతి దేవి సంగీతం ఉట్టిపడేలా కనబడింది. హైదరాబాద్కు చెందిన ఉమామహేశ్వరి, చింతల రవి బాలకృష్ణ కూచిపూడి కళాక్షేత్రం హైదరాబాద్ కుమారి జిష్వతి, రిషిత, కాన్షి, కరణ్య అద్భుతమైన ప్రదర్శనలు ప్రదర్శించారు. ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి. బుడిబుడి నడకలతో నడిచే చిన్నారులు నృత్యలు చేస్తూ ఉంటే, పలువురు చూపరులు మంత్రముగ్ధులయ్యారు. బాసర ఆలయ కార్యనిర్మాణాధికారి విజయరామరావు నేతృత్వంలో ఈ కార్యక్రమానికి కల్చరల్ కో-ఆర్డినేటర్ శైలేష్ కుమార్ వ్యవహరిస్తున్నారు.

# వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్



**సుమారు 12 లక్షల విలువ గల 20.5 తులాల బంగారు ఆభరణాలు.**

**43 తులాల వెండి అబరణాలు,**

**రెండు ద్విచక్ర వాహనాలు,**

**దొంగతనం చేయుటకు వాడే పరికరాలు ఐరన్ రాడ్, కట్టర్ , స్క్రూ డ్రైవర్ స్వాధీనం.**

**మీడియా సమావేశంలో వివరాల వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 18 : వరుస దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్. మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి మండలం రామారావుపల్లి గ్రామనికి చెందిన రామటంకి సారయ్యఏ వెంకటేష్ అనే వ్యక్తి జల్సాలకు అలవాటు పడి గత సుమారుగా 10 సంవత్సరాలుగా దొంగతనాలు చేస్తూ జైలు శిక్ష అనుభవించాడు. అంతే కాక 2012 సంవత్సరం నుండి 2016 సంవత్సరం వరకు బసంతనగర్ ,కొనరావుపేట ,తంగళ్ళపల్లి, చిగురుమామిడి, చొప్పదండి, రామడుగు, మానకొండూరు లో పలు దొంగతనాలు చేయగా 2017 వ సంవత్సరంలో పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపడం జరిగింది. 2019 సంవత్సరంలో జైలు నుండి బయటకు వచ్చి జమ్మూ కాశ్మీర్ వెళ్లి ఆ తర్వాత కరీంనగర్ వచ్చి కోళ్ల ఫారం కోళ్ల దొంగతనాలు చేయగా అరెస్టు చేసి పిడి యాక్ట్ పెట్టి పది నెలలపాటు జైల్లో ఉండి 2022 సంవత్సరంలో జైలు నుండి బయటకు వచ్చాడు. తరువాత జగిత్యాల జిలాల్లో కిరాయి రూమ్ లో ఉంటూ హెల్మెట్లు, అద్దాలు, రెక్సీన్ పని చేసుకుంటూ ఉన్నాడు. అయితే అతను చేసే పని సంపాదన తన జల్సాలకు సరిపోక తన గ్రామస్తుడు అయిన భూతం రాములు దగ్గరికి వెళ్లి దొంగతనాలు చేసి వచ్చిన డబ్బుతో జల్సాలు చేద్దాం అని నిర్ణయించుకున్నారూ. వారు నిర్ణయించుకున్న ప్రకారము తేదీ 27-09-2023 రోజున ఇద్దరు కలసి బస్సులో మెట్పల్లి వెళ్లి అక్కడ ఏదైనా దొంగతనం చేద్దాం అవకాశం కోసం చూస్తుండగా మెట్పల్లి గ్రామంలో ఒక మోటార్ సైకిల్ కనబడగా అట్టి మోటార్ సైకిల్ దొంగతనం చేసి వారు ఉంటున్న రూమ్ వద్దకు తీసుకోవచ్చి తేదీ 28. 8.2023 దొంగతనం చేసిన మోటార్ సైకిల్ పై దొంగతనం చేయుటకు కొండగట్టు వైపు నుండి సిరిసిల్లకు వచ్చి అక్కడ నుండి ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట ,కిష్ట నాయక్ తండ లో,తేదీ 14. 9 .2023 రోజున చందుర్తి మండలం లో గోస్కులపల్లి గ్రామంలో, తేదీ 23.9.2023 రోజున మల్యాల గ్రామంలో అదే రోజున జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో తేదీ 5.10. 2023 రోజున కమలాపూర్ మండలం కన్నూరు గ్రామంలో, పెద్దపెల్లి జిల్లా 8 ఇంక్లైన్ కాలనీ, పోతన కాలనీ నందు జరిగిన దొంగతనాలతో పాటుగా పలు దొంగతనాలకు పాల్పడటం జరిగింది.ముడపెల్లి గ్రామానికి చెందిన హన్మండ్లు,మాల్యాల గ్రామానికి చెందిన రాజయ్యలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సి.ఐ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి దర్యాప్తు లో భాగంగా 16.10.2023 రోజున ఉదయం అందజ 06 గంటల సమయంలో చందుర్తి సిఐ కిరణ్ కుమార్ కి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు నిందితులు వేములవాడ లోని నంది కమాన్ వద్ద సంచరిస్తున్నారు అని సమాచారం మీద చందుర్తి ఎస్సై అశోక్ వారి సిబ్బంది చాకచక్యంగా నిందితులను పట్టుకొని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 20 .5తులాలు బంగారు ఆభరణాలు,వెండి 43 తులాలు ద్విచక్ర వాహనాలు టీవీఎస్ స్పోర్ట్స్ నెం ఏపీ 15ఎ ఎన్ 0750 , హీరో గ్లామర్ టి ఎస్ 03 ఈ పి 4281 లను దొంగతనం చేయుటకు వాడే పరికరాలు ఐరన్ రాడ్, కట్టర్ , స్క్రూ డ్రైవర్ లు స్వాధీనం చేసుకొని విచారించగా నిందితులు తాము చేసిన దొంగతనాలు ఒప్పుకొనగా రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. రామటంకి సారయ్య ఏవెంకటేష్ గతంలో మానకొండూర్ ,ఎన్టిపిసి లక్షెట్టిపేట,బోయినపల్లి , రామగుండం, హాజీపూర్, దండేపల్లి ,ఎన్ టి పి సి, వెలగటూర్ రామడుగు , జమ్మికుంట ,గొల్లపల్లి , చొప్పదండి ,జగిత్యాల రూరల్ పరిధిలో మొత్తం 29 దొంగతనాల కేసులు ఉన్నాయన్నారు.అలాగే రెండుసార్లు పిడి యాక్ట్ ప్రకారం జైలు శిక్ష అనుభవించాడు.

దొంగలను పట్టుకొనుటలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన డిఎస్పీ నాగేంద్రచారి,చందుర్తి సిఐ కిరణ్ కుమార్,చందుర్తి ఎస్ఐ సిరిసిల్ల అశోక్, కానిస్టేబుల్స్ సతీష్ ప్రమోద్ , చందుర్తి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ చందుర్తి సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో పట్టణలాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనపడితే పోలీస్ వారికి సమాచారం అందించాలని, గుర్తు తెలియని వ్యక్తులకు రూమ్ లు అద్దెకు ఇచ్చే సమయంలో వారి యెక్క పూర్తి సమాచారం తెలుసుకోన్నా తరువాతే వారికి రూమ్ లు అద్దెకు ఇవ్వాలని,నేర నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర వహిస్తాయని ప్రతి ఒక్కరు విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ కిరణ్ కుమార్, ఎస్.ఐ అశోక్ , సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై కొరడా జులి పించరా

**అనుమతులకు మించి నిర్మాణాలు కొనసాగుతున్న పట్టించుకోని సంబంధిత అధికారులు..**

**నోటీసులు జారీ చేసిన పట్టింపు లేని వైనం**

**ప్రధాన రహదారి పక్కనే ఆకాశాన్ని అంటే లా నిర్మిస్తున్న భవనం**

**సెంట్రల్ లైటింగ్ కోసం కూల్చివేతలు ఒకవైపు మరోవైపు దర్జాగా అక్రమ నిర్మాణాలు...**



కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 18 ( వాయిస్ టుడే ప్రతినిధి): బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూరు మండల కేంద్రంలో ప్రధాన రహదారి పక్కనే దర్జాగా ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధన లను తుంగలో తొక్కి అక్రమ కట్టడాలు కొనసాగుతున్న సంబంధిత అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరించడం పట్ల ఉన్నతాధికారులు ఇటువైపు చూడకపోవడం వెనుక అసలు మతలబు ఏంటని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు సెంట్రల్ లైటింగ్ కోసం ఇండ్ల సముదాయాలు, వ్యాపార సముదాయాలు కూల్చివేస్తుండగా మరోవైపు మాత్రం అక్రమ కట్టడాలపై ఎలాంటి చర్యలు చేపట్టడం పోవడం వెనక పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి పక్కనే ఆకాశాన్నంటే భవనాలు నిర్మిస్తున్నారని ఒకరికి ఒకలా మరొకరికి మరోలా నిబంధనలు వర్తిస్తాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు ఈ విషయమై నోటీసులు జారీ చేశారని సమాచారం. కాగా పట్టణ ప్రాంతాల్లో అనుమతులకు మించి కట్టడాలు మండల ప్రాంతాలలో చేపట్టడంతో పలువురు విస్మయానికి గురవుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు సైతం చూసి చూడనట్లు వ్యవహరించడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి ఎలాంటి అనుమతులు లేకుండా ఒకరికి చూసి మరొకరు ఈ విధంగా కట్టడాలు చేపడతారని ఏదైనా ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యులని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి అక్రమ కట్టడాలపై కొరడా జరిపించాలని స్థానికులు కోరుతున్నారు.

**పంచాయతీ కార్యదర్శి వివరణ:** ఈ విషయమై బీర్కూరు పంచాయతీ కార్యదర్శిని మా ప్రతినిధి వివరణ కోరగా, అనుమతులు లేకుండా కట్టడాలు నిర్మిస్తే నోటీసులు అందజేస్తామని, అవసరమైతే చర్యలు చేపడతామన్నారు.

## ఈవీఎంల నిర్వహణపై పూర్తి అవగాహన ఉండాలి...!

**ఎన్నికల నిర్వహణలో శిక్షణ కీలకం..**

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి.ప్రావిణ్య ఆదేశాల మేరకు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం**

**వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి అశ్విని తానాజీ వాకాడే..**




వరంగల్ క్రైం బ్యూరో, అక్టోబర్ 18 (వాయిస్ టుడే): ఎన్నికల విధుల్లో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్ల నిర్వహణపై అధికారులు, సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావిణ్య ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై శిక్షణ నిర్వహించడం జరిగిందని అన్నారు. బుధవారం డి.ఆర్.డి.ఏ. సమావేశ హాలులో రిటర్నింగ్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులు, సెక్టార్ అధికారులు, మాస్టర్ ట్రైనర్ లు, ఈవీఎంల మేనేజ్మెంట్ పై మాస్టర్ ట్రైనర్ శిక్షణ ఇచ్చారు. ఈవీఎంల నిర్వహణ ఏ విధంగా చేయాలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. పోలింగ్ ప్రారంభం అయ్యే ముందు పూర్తి అయిన తర్వాత చేయాల్సిన పనుల పై డెమో శిక్షణ ఇచ్చారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివిపాట్ మిషన్ ల అనుసంధానం, కమిషనింగ్, పోలింగ్ పూర్తి అయ్యాక సీల్ చేసే పద్దతిని శిక్షణ లో భాగంగా వివరించారు. ఈవీఎం నిర్వహణ లో తరచుగా వచ్చే సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా ఈవీఎం నిర్వహణపై భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను వివరించారు. ఈవీఎంల నిర్వహణ పకడ్బందీగా చేపట్టడంలో సెక్టార్ అధికారులు, పోలింగ్ ప్రిసైడింగ్ ఆఫీసర్ ల పాత్ర కీలకం అన్నారు. ఈవీఎంల నిర్వహణ పై సెక్టార్ అధికారులు ప్రిసైడింగ్ ఆఫీసర్, సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్ అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం నిర్వహణ చేపట్టి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నర్సంపేట రిటర్నింగ్ అధికారి ఆర్డీవో కృష్ణవేణి , డి.ఆర్.డి.ఏ. పి.డి. సంపత్ రావు, జిల్లా ఎన్నికల నోడల్ అధికారి బాలకృష్ణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

## తెల్లం వెంకట్రావుని సన్మానించిన రజక సంఘం



భద్రాచలం, అక్టోబర్ 18( వాయిస్ టు డే) డాక్టర్ తెల్లం వెంకట్రావు కి భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బి ఫాం అందజేసిన సందర్భంగా రజక సంఘం ఆధ్వర్యం లో బుధవారం సత్కరించారు. తెల్లం వెంకటరావు విజయం కోసం తమ వంతు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భం గా తెల్లం మాట్లాడుతూ రజకుల సమస్యల పరిష్కారానికి అన్నీ వేళలా తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాస్తవ్యులు కాసిం హనుమంతరావు,ముదిగొండ సత్యం సేవంతల ,రాము, ఖమ్మంపాటి అరుణ్, వెంకటేశ్వర్లు, సిరికొండ సీతయ్య , రాయల శ్రీను, హరిబాబు, మండల అధ్యక్షులు అరికెల తిరుపతిరావు, మహిళా మండల అధ్యక్షురాలు జాస్తి గంగా భారతి, ప్రధాన కార్యదర్శి ములకలపల్లి మదారి, పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ ,రత్నం రమాకాంత్, చింతాడి చిట్టిబాబు, పెద్దినేని శ్రీనివాస్,మామిడి పుల్లారావు, బొంబోతుల రాజీవ్, లకావత్ వెంకటేశ్వర్లు ,కాపుల శ్రీను, గాడి విజయ్ ,వెంకట్ భానుప్రసాద్, నవాబ్ పాల్గొన్నారు.



## బిచ్కుంద మండలంలో పరామర్శలకు హాజరైనా జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

కామారెడ్డి /జుక్కల్, అక్టోబర్ 18 ( వాయిస్ టుడే ప్రతినిధి ) జుక్కల్ నియోజకవర్గం లోని బిచ్కుంద మండలం లో పరామర్శలకు హాజరైనా జుక్కల్ ఎమ్మెల్యే హన్మంతు షిండే బిచ్కుంద మండలం లో హోటల్ కశిరం భార్య చనిపోవడం ద్వారా కుటుంబానికి పరామర్శించడం జరిగిందీ. మరియు బిచ్కుంద మండలం లో కూరగాయల హన్మండ్లు ఇటి వల మరణించడం ద్వారా కుటుంబానికి పరామర్శించడం జరిగిందీ. ఎమ్మెల్యే హన్మంతు షిండే కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద మండలం ఎంపిపి అశోక్ పటేల్, జెడ్పీటీసీ నాల్చర్ రాజు, పార్టీ ప్రెసిడెంట్ వెంకట్ రావ్ దేశాయ్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బాస్వరజ్ పటేల్, వైస్ చైర్మన్ యాదయ్య, సర్పంచ్లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, యువ నాయకులు గణేష్ గొండ, రణ ప్రతాప్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.



## చిన్న కొడప్గల్ సొసైటీ ఛైర్మెన్ తల్లి మరణించడంతో పరామర్శించిన జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 18 ( వాయిస్ టుడే ప్రతినిధి ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలం చిన్న కొడప్గల్ గ్రామంలోని సొసైటీ ఛైర్మెన్ టీ. నారాయణ రెడ్డి యొక్క తల్లి మంగళవారం రోజు మరనించడం వల్ల బుధవారం రోజున ఎమ్మెల్యే హన్మంత్ షిండే కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే తో పాటు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాసరి రమేష్, చిన్న కొడప్గల్ సర్పంచ్ కవిత శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ రుక్మిణి నారాయణ, నాయకులు మానిక్ రెడ్డి, సాయగౌడ్, మరియు పలువురు కార్యకర్తలు ఉన్నారు

## జుక్కల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే



## సౌదగర్ గంగారాంకే ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలి

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): జుక్కల్ నియోజకవర్గం పెద్ద కొడప్గల్ మండలంలో జుక్కల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టికెట్ ను మాజీ ఎమ్మెల్యే సౌదాగర్ గంగారం కే టికెట్ ఇవ్వాలని పెద్ద కొడప్గల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారుతి కాంగ్రెస్ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ... జుక్కల్ కాంగ్రెస్ పార్టీ టికెట్ ను సౌదగర్ గంగారాం కు కేటాయించాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం నుంచి జుక్కల్ నియోజకవర్గంలో స్థానికులు కాని వారు తిరుగుతూ తమకే జుక్కల్ కాంగ్రెస్ పార్టీ టికెట్ వస్తుందని తప్పుడు ప్రచారం చేస్తూ కార్యకర్తలకు ఆయో మాయానికి గురి చేస్తున్నారని తెలిపారు. గత 40 సంవత్సరాల నుంచి మాజీ ఎమ్మెల్యే గంగారం కాంగ్రెస్ కార్యకర్తలకు అందుబాటులో ఉంటాడని, గెలిచిన ఓడిన గంగరాం మాత్రమే జుక్కల్ కాంగ్రెస్ పార్టీ టికెట్ కు అర్హుడని గంగారాం కే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధిష్టానం గంగరాం కు టికెట్ కేటాయిస్తే భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హనుమంత్ రెడ్డి, చిప్ప మోహన్, మాధవరావు, విట్టల్, తదితరులు పాల్గొన్నారు.

## జుక్కల్ స్వాతంత్ర అభ్యర్థి వాగ్మారే గంగాధర్ వాహనాన్నికి పోలీసులు తనిఖీ



కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 18 ( వాయిస్ టుడే ప్రతినిధి ): కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం పెద్ద కొడప్గల్ మండల కేంద్రం లో బుధవారం రోజు సాయంత్రం సమయం లో ప్రచారానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలో సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో జుక్కల్ స్వాతంత్ర అభ్యర్థివాగ్మారే గంగాధర్ యొక్క వాహనాన్ని పోలీసులు తనిఖీ చేయడం జరిగింది

## డీసీఎం బైక్ ఢీ.. కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలు



కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 18 ( వాయిస్ టుడే ప్రతినిధి ): కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం పిట్లం మండలం చిల్లర్గి గ్రామానికి చెందిన కుమ్మరి పండరి వృత్తిరీత్యా ప్రభుత్వ టీచర్ కుటుంబ సభ్యులతో కలిసి వారి అక్క ఇంటికి తడ్కాల్ వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు జంబిగే గేటు వద్ద ద్విచక్ర వాహనాన్ని డీసీఎం ఢీకొనడంతో పండరి తొ పాటు కుటుంబ సభ్యులకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం వారిని బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పండరి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అతనికి భార్య వినోద ఇద్దరు పిల్లలను నిజామాబాద్ ఆస్పత్రికి మెరుగైన చికిత్స కోసం పంపించినట్లు తెలిసింది.

వాయిస్ టుడే
జనగాత్రం - మనసేత్రం
హైదరాబాద్
గురువారం, 18 అక్టోబరు, 2023

## ఎన్నికల నియమావళిని పాటించాలి




అశ్వాపురం, అక్టోబర్ 18: (వాయిస్ టుడే): భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు తహసిల్దార్ రమాదేవి అధ్యక్షతన రానున్న అసెంబ్లీ ఎన్నికల నియమాలు పై బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నియమాలని పాటించాలని అన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వినియోగించుకునేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచనలు పాటించాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, సోషల్ మీడియా మీద పోలీస్ శాఖ నిఘా ఉంటుందని తెలిపారు. నిజా నిజాలు తెలుసుకోకుండా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్ మీద చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు ఉంటాయన్నారు. ఎన్నికల సమయంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి, ఇతర శాఖల సిబ్బందికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వరప్రసాద్, ఎంపీవో భూక్యా శ్రీనివాస్, ఆర్ ఐ లు వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు అనైతికం: తెల్లం వెంకట్రావు



భద్రాచలం ,అక్టోబర్ 18 (వాయిస్టుడే) నైపుణ్యాభివృద్ధి సంస్థకు చెందిన నిధులు దుర్వినియోగం ఆరోపణలపై మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడును అరెస్ట్ చేయడం అనైతికం అని టిఆర్ఎస్ భద్రాచలం అభ్యర్థి తెల్లం వెంకటరావు పేర్కొన్నారు. 73 ఏళ్ల వయసు చంద్రబాబును విచారణ నిమిత్తం 40 రోజులుగా జైల్లో ఉంచడం అనేది చాలా బాధాకరమని,అదే విధంగా ఆయనను కలిసేందుకు లీగల్ ములక్కాత్ తగ్గించటం అన్యాయమని వెంకటరావు పేర్కొన్నారు. బుధవారం రాత్రి ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ విచారణ వేగవంతం చేసి చంద్రబాబు నాయుడు కి బెయిల్ మంజూరు చేయాలని కోరారు .తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భద్రాచలం అభివృద్ధికి అనేక నిధులు మంజూరు చేసి భద్రాచలం అనేక రకాలుగా అభివృద్ధి చేసిందని దాని మూలంగానే ఈరోజు వరదల సమయంలో భద్రాచలం ప్రజలు ఇబ్బంది లేకుండా ఉన్నారని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యం వయసుని దృష్టిలో పెట్టుకుని బెయిల్ మంజూరు చేయాలని కోరారు.



## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి పనులు

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే.మహేందర్ రెడ్డి

ముస్తాబాద్, అక్టోబర్ .18 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవునూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరినట్టు బాల్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరయ్యారు.వారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న యువకులు పలు పార్టీ నాయకులు అనంతరం గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తోనే సమన్యాయం దక్కుతుందని అన్నారు. బిఆర్ఎస్ తొమ్మిది యేండ్ల పాలనలో చేసిందేమీ లేదని అన్నారు.వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తుందని ప్రజలకు ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తుందని పేర్కొన్నారు.అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా కింద పది లక్షల రూపాయలు అందజేస్తామన్నారు.కాంగ్రెస్ పార్టీ చెబితే చేస్తుంది దానికి నిదర్శనమే మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మిర్యాలకార్ శ్రీనివాస్,కిసాన్ సేల్ మండల అధ్యక్షుడు సారగొండ రామిరెడ్డి గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల నవీన్ రామలక్ష్మణ పల్లె గ్రామశాఖ అధ్యక్షుడు చంద్రమౌళి సీనియర్ నాయకులు సిద్దిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సరియైన పత్రాలు లేని సి ఎం ఎస్ వాహనం సీజ్

### కోమళ్ల టోల్గేట్ వద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్న

### రూ. కోటి 37 లక్షల 50 వేల నగదు సీజ్

జనగామ జిల్లా,రఘునాథపల్లి, అక్టోబర్ 18, (వాయిస్ టుడే): మండలం కోమళ్ళ టోల్గేట్ వద్ద బుధవారం సాయంత్రం రూ. ఒక కోటి 37 లక్షల 50 వేలు నగదును పోలీసులు రఘునాథపల్లి పోలీసులు సీజ్ చేశారు. స్టేషన్ఘన్పూర్,శివునిపల్లి, తొర్రూర్ ఎస్బిఐ బ్యాంకుల నుండి సీ ఎం ఎస్ వాహనం ఇన్చార్జి మురళీధర్ రెడ్డి సహా సంబంధిత వాహనం ఎస్కార్ట్ సిబ్బంది ఈ నగదును జనగామ జిల్లా బ్యాంకుకు సిఎంఎస్ వాహనంలో తరలిస్తుండగా సరైన క్యూఆర్ కోడ్ లేనందున సీజ్ చేశారు. ఎన్నికల నియమావళి అనుసరించి బ్యాంకర్లు క్యూఆర్ కోడ్ ద్వారా మాత్రమే నగదును చెస్ట్ బ్యాంకు గానీ,చెస్ట్ బ్యాంకు నుండి ఇతర బ్యాంకులో గానీ తీసుకెళ్లాల్సి ఉంటుంది. అయితే, సరైన పత్రాలు, క్యూఆర్ కోడ్ లేని కారణంగా పోలీసులు సీజ్ చేశారు. అనంతరం ఎలక్షన్ కమిషన్ నియమించబడిన స్థానిక స్క్వాడ్కు ఈ వాహనాన్ని అప్పగించారు. నగదు సీజ్ చేసిన వారిలో రఘునాథపల్లి రూరల్ సీఐ శ్రీనివాస్ రెడ్డి,ఎస్సై రఘుపతి, స్టేషన్ ఘన్పూర్ ఎస్సై. హరికృష్ణ ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు. స్టేషన్ ఘన్పూర్ ఏసిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ నిబంధనల అనుసరించి క్యూఆర్ కోడ్ వివరాలు లేని కారణంగా సిఎంఎస్ వాహనాన్ని సీజ్ చేస్తున్నట్లు ఏసిపి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ వాహనం జనగామలోని త్రీ మెన్ కమిటీ అప్పగించిన అప్పగించడం జరుగుతుందని ఏసీపీ తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లో 50 కార్యకర్తలు చేరిక



చేవెళ్ల..అక్టోబర్ 18(వాయిస్ టుడే)చేవెళ్ల మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామానికి చెందిన మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారు,బిఆర్ఎస్ నాయకులు అవిషిపెట వెంకటేశం,కొంగల్ల రాజు,పుల్లగుల్ల మాధవ రెడ్డి,నదిమింటి రత్నయ్య,అవిషిపేట గోవర్ధన్ గౌడ్ గార్లు మరియు 50 మంది కార్యకర్తలతో.. నియోజకవర్గ నాయకులు షాబాద్ దర్శన్ గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు .. వారందరికీ కాండవ వేసి పార్టీలోకి స్వాధరంగా ఆహ్వానించిన షాబాద్ దర్శన్

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో ఉండలేని వారు వెంటనే ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని పిలుపునిచ్చారు.. ఇప్పుడున్న పరిస్థితుల్లో మన నియోజకవర్గంలో యువకులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపిస్తున్నారు.. పార్టీలో కష్టపడే వారికి తప్పక గుర్తింపు ఉంటుందని,వారి పనితనం బట్టి రాబోయే రోజులలో వారికి తగిన ప్రధాన్యత ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మాలి మాణయ్య , పి ఏ సి ఎస్ చైర్మన్ చంద్రారెడ్డి ,ఎంపీటీసీల ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు పట్నం రామ్ రెడ్డి ,జిల్లా నాయకులు జంగారెడ్డి ,శంకర్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రకాష్ గుప్తా,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మర్రి రవీందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి మీనాజుద్దీన్ ,శ్రీనివాస్ ,మండల కార్యదర్శి వాసుదేవులు ,మండల రైతు సంఘం అధ్యక్షులు బొక్క వెంకట్ రెడ్డి ,మండల కాంగ్రెస్ ఫిషర్మెన్ అధ్యక్షులు బిక్షపతి ముదిరాజ్ ,సీనియర్ నాయకులు గన్నపాగ నర్సింగ్ రావు ,చిన్నమంగళారం గ్రామ అధ్యక్ష్యులు నాగులపల్లి రాములు ,కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి,గడ్డమీది రాజగోపాల్ గౌడ్,మాజీ సహకార సంఘం డైరెక్టర్ దుబ్బ వెంకటేశం,నియాసుద్దీన్,తలారి నరేష్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కోటే ప్రశాంత్, బిసి సెల్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్,సీనియర్ నాయకులు కొంగండ్ల గోపాల్,కాంగ్రెస్ కార్యకర్తలు శివ కుమార్,జాఫర్,ఫయాస్,ఉమర్ జాని,మహమ్మద్,అజీమ్ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## బిఎల్ఓలకు సీనియర్ సిటిజన్ వికలాంగుల ఓటర్ నమోదుపై అవగాహన సదస్సు

### బి ఎల్ ఓ లకు సమావేశ నిర్వహించిన తహశిల్దార్

వాయిస్ టుడే: ఇబ్రహీంపట్నం ప్రతినిధి (శ్రీనివాస్ గౌడ్) అక్టోబర్: 18 ఇబ్రహింపట్నం మండల కేంద్రంలోని బుధవారం రోజున మండలము లోని సమస్త బి ఎల్ ఓ లకు బి ఎల్ ఓ సూపర్ వైసర్స్ లకు ఓటరు నమోదుపై సమావేశం ఏర్పాటు చేసి ఈ విధంగా సూచించారు

1. ప్రస్తుత ఓటరు జాబితాలో నమోదు గల పి డబ్ల్యూ డి వికాలంగుల మరియు 80 సంవత్సరాలు పైబడి నడవలేని స్థితిలో ఉన్న పోలింగ్ బూత్ వరకు రాలేని నడవలేని ఓటర్ లను గుర్తించి వారికి పోస్టల్ బ్యాలెట్ జారీ చేయుట కొరకు పామ్ 12డి నింపి జారీ చేయలని. 2 పోలింగ్ కేంద్రం వరకూ వాహనంలో తరలించి వారి ఓటు హక్కును వినియోగించే విధంగా వారి వివరములు. 3. ఏ ఎస్ డి జాబితా వారి వివరములు కార్యాలయములో సమర్పించలని. 4. వి.ఐ.పి ఓటర్ లను ప్రజా ప్రతినిధులు గుర్తించి వారి వివరములు ఆన్లైన్ యందు నమోదు చేసి కార్యాలయంలో సమర్పించలని తహసిల్దార్ జి. ప్రసాద్ ఆదేశించినారు. ఇట్టి సమావేశములో రెవెన్యూ సిబ్బంది హాజరైనారు.



## అనారోగ్యంతో మృతి చెందిన పూడుకారపు గంగు

### అంతక్రియలలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

వాయిస్ టుడే: ఇబ్రహీంపట్నం ప్రతినిధి( శ్రీనివాస్ గౌడ్) అక్టోబర్: 18 కోరుట్ల నియోజకవర్గంలోని ఆర పేటలో గ్రామంలో బుధవారం రోజున అనారోగ్యం చనిపోయిన పుడుకారపు గంగు చనిపోవడంతో అంతక్రియలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు . ఈ కార్యక్రమంలో వెంకట్రావుపేట్ మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి , వెంకట్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ కుటుంబానికి విరాళాలు అందజేసిన డాక్టర్ సంజయ్ అభిమానులు గ్రామ ప్రజలు



ఇబ్రహీంపట్నం ప్రతినిధి అక్టోబర్ :18 ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కోరుట్ల నియోజకవర్గ బీ ఆర్ యస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ జన్మదిన సందర్భంగా ఇటీవల మృతి చెందిన ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన వీఆర్ఏ చెట్పల్లి గోపి అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబానికి ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన బీఅర్ యస్ నాయకులు డాక్టర్ సంజయ్ అన్న అభిమానులు గ్రామ ప్రజల సహకారంతో 57,800 రూపాయలు విరాళాలు నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బీఅర్ యస్ మండల ప్రధాన నేమురీ సత్య నారాయణ,మండల కో ఆప్షన్ ఏలేటి చిన్నారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు రెబ్బటి రాజేందర్ నాయకులు జేడీ సుమన్, నెమురీ నరేష్,పిట్టల వంశీ, బొమ్మెన గణేష్,మార భుచ్చన్న, నాంపల్లి రమేష్, పాశం విపుల్, గడుసంద రాజేష్,బంగారి ప్రవీణ్,బంగారి హరి దాస్, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి

### -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 18 (వాయిస్ టుడ్యే) అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాలో అధికారులు పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మీటింగ్ హాల్ లో జిల్లా కలెక్టర్ సహాయ వ్యయ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, వి ఎస్ టి, వి వి టి ఎస్, ఎస్ ఎస్ పి, అకౌంటింగ్ బృందాలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో ఈ బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు సెలవు దినాల్లో కూడా నిఘా పెంచాలన్నారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. చెక్ పోస్ట్ ల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని, స్టాటిక్ సర్వేయలెన్స్ అధికారులు ప్రతీ వాహనాన్ని వీడియోగ్రఫీతో తనిఖీ నిర్వహించాలని, వాహనాల తనిఖీ, జప్తు చేసినటువంటి నగదు,ఇతర సమాచారానికి సంబంధించిన రికార్డు సమాచారాన్ని, నిర్దిష్ట ఫార్మాట్ లలో సంబంధిత అధికారుల ద్వారా రోజువారీగా పంపించాలని చెప్పారు. జప్తు చేసిన వాటికి రశీదు ఇవ్వాలని అన్నారు. రాత్రి సమయాలల్లో పలు జాగ్రత్తలతో తనిఖీలు నిర్వహించాల్సిందిగా బృంద సభ్యులకు సూచించారు. ప్రతీ వాహనాన్ని తనిఖీ చేపట్టాలని, డబ్బు, మద్యం, రవాణాను అరికట్టాలని బృంద సభ్యులకు సూచించారు. వ్యయ పరిశీలకులు వచ్చే లోగా మరోసారి సభ్యులకు ట్రైనింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.సమావేశంలో మాస్టర్ ట్రైనర్ ఉపేందర్ , జిల్లా అడిట్ అధికారి స్వప్న, డిప్యూటీ రిజిస్ట్రార్ రామకృష్ణ, ట్రైనింగ్ పర్యవేక్షకులు, సిపిఓ పీబి శ్రీనివాస చారి, తదితరులు పాల్గొన్నారు.

## అన్సార్‌కు మున్సిపల్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు



రాజన్న సిరిసిల్ల , అక్టోబర్ 18 (వాయిస్ టుడే): సిరిసిల్ల పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ అధికారి అన్సార్ బుధవారం మున్సిపల్ కమిషనర్ గా అదనపు బాధ్యతలను స్వీకరించారు.సిరిసిల్ల పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ అధికారి అన్సార్ కు మున్సిపల్ కమిషనర్ గా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఈ నెల 17 వ తేదీన జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ గా పని చేస్తున్న మహమ్మద్ అయాజ్ అనారోగ్య కారణాలతో రెండు నెలల వైద్య సెలవులు పెట్టడంతో మున్సిపల్ కమిషనర్ గా అదనపు బాధ్యతలను అన్సార్ కు అప్పగించారు.సిరిసిల్ల పురపాలక సంఘంలో టౌన్ ప్లానింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్న అన్సార్ కు సమర్థ అధికారిగా పేరుంది. సిరిసిల్ల టౌన్ ప్లానింగ్ బాధ్యతలతో పాటు జిల్లా పట్టణ, గ్రామీణ ప్రణాళిక అధికారిగా, వి టి డి ఏ సెక్రెటరీ గా అన్సార్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గతంలో వేములవాడ ఇంచార్జీ మున్సిపల్ కమిషనర్ గా కూడ ఈయన సేవలు అందించారు. తాజాగా సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ గా అన్సర్ బాధ్యతలు చేపట్టడంతో వేములవాడ ,సిరిసిల్ల పురపాలక సంఘాలకు మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన అధికారిగా ప్రత్యేక గుర్తింపును ఆయన సొంతం చేసుకున్నారు.

## తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్న ఇద్దరు నేరస్తులను అరెస్ట్ చేసిన శంకర్ పల్లి పోలీసులు



చేవెళ్ల...అక్టోబర్ 17(వాయిస్ టుడే) శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో దొంగతనానికి పాల్పడ్డ ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన సంఘటన శంకర్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. డిసిపి జగదీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి మున్సిపాలిటీ శ్రీరామ్ నగర్ కాలనీలో నివసిస్తున్న పంతులు వంశీధర్ రెడ్డి ,తండ్రి శ్రీనివాస్ రెడ్డి 12-10-2023 రోజు వారు మధ్యాహ్నం 14:00 సమయంలో ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చేసరికి తాళం విరగొట్టి ఉండడాన్ని చూసి ఇంట్లోకి వెళ్లి చూడగా బంగారం, వెండి మరియు నగదు చోరీ జరిగిందని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మంగళవారం చోరీకి పాల్పడ్డ ఇద్దరు నిందితులు అరెస్ట్ చేశారు. సంగారెడ్డి జిల్లా కంది మండలం కలివేముల గ్రామానికి చెందిన, లాగుల రాజు గౌడ్, ఎ1,గా, అదే గ్రామానికి చెందిన లాగుల శివ గౌడ్, ఎ2 గా గుర్తించి వారి వద్ద నుండి 12 లక్షల విలువ గల బంగారం నగదును ఒక మోటార్ సైకిల్, రెండు ఫోన్లు మరియు స్మార్ట్ వాచీలు స్వాధీనం చేసుకున్నారు. వీరు విలాసవంతమైన జీవితం గడపాలని దొంగతనాలకు పాల్పడుతూ ఇదివరకే 30చోరీ కేసులలో అరెస్టు అయ్యారు. వీరిని అరెస్టు చేసి వీరు వద్ద ఉన్న బంగారం నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు.









## ఓటు హక్కును సద్వినియోగ పరచుకోవాలి: కలెక్టర్ భారతి

రంగారెడ్డి, అక్టోబర్ 18, వాయిస్ టుడే ప్రతినిధి : రాజ్యంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి అన్నారు. ప్రజాస్వామ్యన్ని పరిరక్షణలో భాగస్వామిలో యువత కీలక పాత్ర పోషించాలని తెలిపారు. అందులో భాగంగానే యువత ఓటుకు ప్రాధాన్యత ఇచ్చి ఓటింగ్లో పాల్గొనాలని తెలిపారు. పోలింగ్ స్టేషన్ లో అన్ని సౌకర్యాలతో ఓటర్లకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందిగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు...

- టీఆర్ఎస్ అభ్యర్థి ఓటమికి సిద్ధమవుతున్న ప్రతిపక్ష నేతలు...
- అభివృద్ధికి నోచుకోని శేరిలింగంపల్లి నియోజకవర్గం...
- దళిత బందులో లుకలుకలు...
- అడుగడుగునా నిలదీస్తున్న ప్రజలు.. సమాధానం చెప్పలేని ఎమ్మెల్యే అభ్యర్థి...



రంగారెడ్డి అక్టోబర్ 18 వాయిస్ టుడే ప్రతినిధి: రంగారెడ్డి జిల్లాలోని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ వర్గ పోరు నువ్వా నేనా అన్న చందంగా తయారైంది. ఎట్టకేలకు టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరికెపూడి గాంధీని ఓటమి కోసం ప్రతిపక్ష పార్టీల నేతలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్టు సమాచారం.

పదేళ్ల పాలనలో టిఆర్ఎస్ అభ్యర్థి గాంధీ ప్రజలకు చేసింది ఏమీ లేదని ప్రతిపక్ష పార్టీలతో పాటు ప్రజలు నిలదీస్తున్నారు. అడుగడుగునా ఆటంకాలు సంకటాలు ఏర్పడడంతో అభ్యర్థి సమాధానం చెప్పలేక నిధులు మంజూరు కాలేదు. కాంట్రాక్టర్లు పారిపోయారు. అందుకే పనులు నిలిచిపోయాయని సమాధానాలు చెప్పి తప్పించుకుంటున్నాడని ప్రజలు వాపోతున్నారు.

గత ఐదు సంవత్సరాల క్రితం ఇవే మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి ఆయన అనుచరులకు దళిత బంధు. ఇతర పథకాలను అందుబాటులో ఉండేలా చేసి చివరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో కూడా ఈ పథకాలు అందిన వారికి ఇవ్వడంతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు కన్నెర్రా చేశారు. ఏది ఏమైనా గత రెండు నెలల క్రితం లింగంపల్లి. చందానగర్ అండర్ పాస్ రైల్వే బ్రిడ్జిలలో వర్షపు నీరు నిండిపోయిన వెంటనే బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేస్తామని. ఎమ్మెల్యే అభ్యర్థి అరికెపూడి గాంధీ హామీ ఇచ్చారు.

నేటి వరకు పనులు ప్రారంభం కాక హామీలతోనే కాలయాపన చేస్తూ ప్రజలను ఓట్ల కోసం మభ్యపెట్టడం నేర్చుకున్న సంగతి ప్రజలకు తెలిసిందే. అయినా తెలంగాణకు చెందిన అభ్యర్థి కాకపోవడంతో తెలంగాణ ప్రజల అభివృద్ధి గురించి ఆలోచన చేయడం లేదంటున్నారు. మాదాపూర్ హైటెక్ సిటీ. గచ్చిబౌలి. కొండాపూర్. మియాపూర్. శేరిలింగంపల్లి డివిజన్లు అన్యాక్రాంతంగా మిగిలిపోయా అన్నారు.

నేటి వరకు అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దళిత బంధం ఇచ్చిన వారికి డబ్బులు బెడ్ రూములు ఇండ్లు మంజూరు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవండి...

### ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మారబోయిన రఘునాథ్ యాదవ్...

రంగారెడ్డి అక్టోబర్ 18 వాయిస్ టుడే ప్రతినిధి: కొండాపూర్ డివిజన్ అంజయ్య నగర్ చౌరస్తా నుండి సిద్ధిఖ్ నగర్ లలో బుధవారం నిర్వహించిన గడప గడపకు రఘున్న కార్యక్రమంలో

శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ పిలుపునిచ్చారు. ప్రజలకు అమలు చేయగలిగే పథకాలు, హామీలనే తమ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టామని కాంగ్రెస్? పార్టీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ యాదవ్ వెల్లడించారు. కొండాపూర్ డివిజన్ అంజయ్య నగర్ చౌరస్తా నుంచి సిద్ధిఖ్ నగర్ లలో గడప గడపకు రఘున్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీగా ప్రజలు తరలివచ్చారు. అభిమానులు, పార్టీ నేతలు, పూలవర్ష%శీ% కురుపిస్తూ భారీ ఎత్తున టపాసులు పేల్చుతు అడుగడుగున్న అభిమానులు ఘణస్వాగతం పలికారు.

ఈ సందర్భంగా రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్



పార్టీ తీసుకువచ్చిన ఆరు గ్యారంటీ పథకాలు సామాన్యులకు అందనున్నా యని చెప్పారు. ఒక్కో వర్గానికి సంబంధించి ఒక్కో ప్రధానాంశాన్ని పార్టీ ఇచ్చే గ్యారంటీలలో చేర్చడం జరిగిందన్నారు. అన్ని వర్గాలను ఆకట్టుకునేలా మేనిఫెస్టో రూపకల్పన కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త పార్టీకి అండగా నిలవాలని రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కష్టపడాలని సూచించారు. వచ్చే ఎన్నికలలో ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇస్తే నియోజకవర్గానికి అభివృద్ధి చేసి చూపిస్తాన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని ఒక్కసారి అవకాశం ఇస్తే నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని రఘునాథ్ యాదవ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, బస్తీ నేతలు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నేతలు, బస్తీ ప్రజలు పెద్ద సంఖ్యలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న బి ఎల్ ఆర్

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి): ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎవరు బుధవారం రోజు ప్రగతి భవన్ లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జి రావుల శ్రీధర్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరిన పీసీసీ మాజీ కార్యదర్శి జితేందర్ రెడ్డి



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి): ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసిన ఉప్పల్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, పీసీసీ మాజీ కార్యదర్శి పూడూరి జితేందర్ రెడ్డి(పిజెఆర్) బీఅర్ఎస్ పార్టీలో చేరారు. గుండ్ల పోచంపల్లిలో జరిగిన బీఅర్ఎస్ పార్టీ బహిరంగ సభలో ఆయనకు ముఖ్యమంత్రి కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఉప్పల్ నియోజకవర్గ బీఅర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మా రెడ్డి సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఉప్పల్ నియోజకవర్గంలో బీఅర్ఎస్ పార్టీ విజయానికి నా వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

### బోడుప్పల్ దేవేందర్ నగర్ కాలనీ, ఇంద్రానగర్ కాలనీలో కాంగ్రెస్ లో భారీ చేరికలు

బోడుప్పల్ అక్టోబర్ 18 (వాయిస్ టుడే) : మేడిపల్లి మండలం బోడుప్పల్ ఫెడరేషన్ చెర్మన్ రాపోలు రాములు ఆధ్వర్యంలో దాదాపు 200 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఫెడరేషన్ ఛైర్మన్ రాపోలు రాములు మాట్లాడుతూ.. 10 సంవత్సరాల నుంచి బిఆర్ఎస్ చేసింది ఏమీ లేదని అవినీతితో అక్రమాలతో టీఆర్ఎస్ నాయకులు చెలరేగిపోతున్నారని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మేడ్చల్ ప్రతినిధి వజ్రేష్ యాదవ్ ను, రేవంత్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెంచాల నర్సింగ్ రావు అధ్యక్షులు, రామకృష్ణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామచందర్, పంగ రమేష్, భగవాన్,ఆరోగ్యం, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కల్లుగీత కార్మిక సంఘం 66వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

### సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డి అంజిబాబు



సూర్యాపేట, అక్టోబర్ 18(వాయిస్ టుడే ప్రతినిధి). సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల భవనంలో విలేకరి సమావేశంలో మాట్లాడుతూ.....

2023 అక్టోబర్19. 20 న జరిగే కల్లు గీత కార్మిక సంఘం 66వ వార్షికోత్సవాలు సభను జయప్రదం చేయాలని 19న గ్రామాల లో జెండా ఆవిష్కరణలు, 20న సుందరయ్య కళా నిలయం హైదరాబాదులో ఈనెల 29న జిల్లా కేంద్రంలోని 66వ వార్షికోత్సవాలు జరపాలని నిర్ణయించడం జరిగింది.

కల్లుగీత కార్మిక సంఘం మొదటి రాష్ట్ర మహాసభ 1957 అక్టోబర్ 19,20 తేదీలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నేటి తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లా గార్ల లో జరిగింది. నేటికి 66 సంవత్సరాలు అయిన సందర్భంగా వార్సికోత్సవాలు గణంగా, జరపాలని గీత కార్మికులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నాము.

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో వివిధ పేర్లతో పిలువబడుతున్న కల్లుగీత కార్మికులను ఒకతాటిపైకి తీసుకువచ్చి సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా ఉద్యమించాలనే లక్ష్యంతో మొదటి మహాసభ గార్లలో జరిగింది. అమరులు బొమ్మగాని ధర్మబిక్షం. యస్.ఆర్ దాట్ల నాయకత్వంలో వేలం పాటలు విదానం రద్దు చేయాలని, సొసైటీలు ఏర్పాటు చేయాలని, మహిపూజ్ విధానం రద్దు చేయాలని, చెట్టుపై హక్కు మాకే ఉండాలని, భూస్వాముల ఆగడాలు అరికట్టాలని, వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఎక్స్రేషియా ఇవ్వాలని తదితర డిమాండ్లపై అనేక పోరాటాలు చేసి విజయం సాదించారు. గీతకార్మికులను సంఘటితం చేసేందుకు సంఘం అనేక ఆటుపోటులను ఎదుర్కొన్నది. ఈ కాలంలో ఎక్స్గ్రేషియో పెంపు, వృత్తి పించన్, సభ్యత్వం, గుర్తింపు కార్డులు, వృత్తి పన్ను రద్దు, నీరా పాలసి తదితర డిమాండ్లు సాదించుకున్నాము. వృత్తి అధునీకరణ, చెట్ల పెంపడానికి భూమి, సంక్షేమానికి బడ్జెట్ లాంటివి సాధించుకోవాల్సి వుంది. అందుకు రాష్ట్ర వ్యాపితంగా ఉన్న గీత కార్మికులందరిని రాజకీయ పార్టీలకతీతంగా సమీకరించేందుకు సంఘం కృషి చేస్తుంది. నివారణ కార్మికులందరికి ద్విచక్ర ఇచ్చిన జీవో నెంబర్ 5 ప్రకారం లక్ష రూపాయల చొప్పున ఎలాంటి షరతులు విధించకూడదు కళ్ళు లోని పోషకాలను ఔషధ గుణాలను ప్రభుత్వమే ప్రచారం చేసి మార్కెట్ సౌకర్యం కల్పించాలి కల్లుగీత కార్పోరేషన్ నుండి వృత్తిలో చనిపోయిన కుటుంబాలకు ఇస్తున్న తక్షణ సహాయం పెంచాలిని సొసైటీ ఎన్నికలు జరుపుకునే 5000 రూపాయలు డిపాజిట్ చేయాలని నిబంధనం తీసివేయాలి గ్రామాల్లో బెల్ట్ షాపులను అరికట్టాలని ప్రతి గ్రామంలో గౌడ గీతా కార్మికుల కమ్యూనిటీ భవనం నిర్మించి ఇవ్వాలని ఆయన తెలిపారు.



## గొండ్రియాల శివాలయం లో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కుటుంబ సభ్యులు

### ముఖ్యమంత్రిగా కేసీఆర్ని, ఎమ్మెల్యే గా నన్ను ఆశీర్వదించండి, కుటుంబ సభ్యునీలా అండగా ఉండి, సేవ చేస్తా...

కోదాడ , అక్టోబర్18 (వాయిస్ టుడే ప్రతినిధి): అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ శివాలయంలో శ్రీ ఉమామహేశ్వర స్వామీ దేవాలయంలో కోదాడ నియోజకవర్గ బి.ఆర్.ఎస్ (భారత రాష్ట్ర సమితి) ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ తో పాటు సతీమణి శ్రీమతి ఇందిరా , కుమారుడు కళ్యాణ్-శ్రీయ ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు చేసారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు, ఆలయ కమిటీ సభ్యులు,ఘన స్వాగతం పలికారు బొల్లం మల్లయ్య యాదవ్ దంపతులను వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాలువాలతో సత్కరించారు. దర్శనానంతరం వేదపండితులు మల్లయ్య యాదవ్ దంపతులకు ఆశీర్వచనం అందించారు, ఆలయ కమిటీ వారికీ తీర్థప్రసాదాలను అందజేశారు. గ్రామంలోని తిరుపతమ్మ దేవాలయం, గంగమ్మ తల్లి దేవాలయం, శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో వాడవాడల ప్రగతియాత్రను చేపట్టారు. వీదుల్లో మహిళాలు స్వాగతం పలకగా పలువురు మహిళలు హరతులతో ఆశీర్వదించారు.

## ప్రపంచ మానవాళికి ఎర్ర జెండా దిక్సూచిగా నిలిచింది

సిపిఎం సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ



సూర్యాపేట: అక్టోబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రపంచ మానవాళికి విముక్తిమార్గం చూయించింది ఎర్ర జెండా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. బుధవారం సిపిఎం సూర్యాపేట జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతుల భాగంగా రెండవ రోజు విగ్నేశ్వర ఫంక్షన్ హాల్ లో జరిగిన శిక్షణ తరగతులలో భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అనే క్లాసును బోధిస్తూ ఆయన మాట్లాడారు. ప్రపంచంలో దోపిడి, పీడన, వివక్షత, అణచివేత ఉన్నంతకాలం కమ్యూనిజం అజేయం గా నిలుస్తుంది అన్నారు. దేశ భవిష్యత్తును మార్చేది సోషలిజమేనని అదే అంతిమ పరిష్కారం అన్నారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గర్జించేది కమ్యూనిస్టులేనని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లోప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నబిఆర్ఎస్ ను ఓడించాలనిపిలుపునిచ్చారు.

## బిఆర్ఎస్ మేనిఫెస్టో.. అన్ని వర్గాలకు మేలు



వాయిస్ టుడే అక్టోబర్ 18 : త్వరలో తెలంగాణలో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం సీఎం కేసీఆర్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా ఉందని చిట్యాల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కొలను సునీత వెంకటేష్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య మంత్రి కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోతో కాంగ్రెస్, బీజేపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బడుగు, బలహీన వర్గాలకు మేలు చేకూర్చేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో ఉండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికే రైతుబంధు కింద ఇస్తున్న పెట్టుబడి సాయం కాకుండా అధికారంలోకి రాగానే ఎకరానికి రూ.13వేలు క్రమంగా ఐదేళ్లు పెంచుతూ గరిష్టంగా ఎకరానికి రూ.16 వేలకు పెంచుతారని ప్రకటించారని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కారు గుర్తుకు ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

## కారు ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు మృతి



చేవెళ్ల, అక్టోబర్ 18 (వాయిస్ టుడే) శంకరపల్లి మండలం జన్వాడ గేటు దగ్గర కారు ఢీకొని ఇద్దరు వ్యక్తులు మృతి చెందిన సంఘటన మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జన్వాడ గ్రామానికి చెందిన రాజు (38) సంవత్సరాలు బైక్ పై వెళుతుండగా వెనుక నుండి అతివేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. మోత్కుపల్లి శ్రీశైలం (25) తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం నగర హాస్పిటల్ తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని డాక్టర్స్ తెలపడంతో మృతుల బాడీ లను పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తున్నారు. ప్రమాదానికి కారు అతివేగమే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 19 అక్టోబరు, 2023



## బిజెపి నాయకుని ప్రధమ వర్ధంతిలో పాల్గొన్న పార్టీ నాయకులు

హన్మకొండ (వాయిస్ టుడే): హన్మకొండ జిల్లా బిజెపి కార్యదర్శిగుండమీది శ్రీనివాస్ ప్రధమ వర్ధంతి సందర్బంగా బిజెపి వరంగల్ జిల్లాఉపాధ్యక్షులు సిద్ధం నరేష్ పటేల్ వారి కుటుంబ సభ్యులనుకలిసి పరామర్శించడం జరిగింది.ఈ కార్యక్రమానికి వరంగల్ బీజేపీ జిల్లా అద్యక్షులు కొండేటి శ్రీధర్, హన్మకొండ బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు (66 డివిజన్ కార్పొరేటర్) గురుమూర్తి శివ కుమార్ మారేపల్లి రాంచందర్ రెడ్డి, తల్లా శ్యామ్, ఎర్రగొల్ల రాజు, మంతుర్తి శ్రీకాంత్, దాట్ల సునీల్, దాసరి రాజు, ఇమ్మడి కరుణాకర్, స్పుతన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## గంభీరావుపేట మున్నూరు కాపు సంఘంలో నేడు కుంకుమార్చన అన్నదాన కార్యక్రమాలు



గంభీరావుపేట అక్టోబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఉమ్మడి మున్నూరు కాపు సంఘ పెద్దలకు బంధువులకు అమ్మవారి భక్తులకు గురువారం రోజున మున్నూరు కాపు సంఘం యందు ఉదయం 10:30 గంటలకి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మేకార్తి శ్రీనివాస్ తెలిపారు. సాయంత్రము ఏడు గంటలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాట్లు చేస్తున్నట్టు శ్రీనివాస్ తెలిపారు. ప్రతి ఒక్క కుటుంబం తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోమేకార్తి శ్రీనివాస్, దేశెట్టి రాజశేఖర్, దేశెట్టి నవీన్, హనుమన్ రాజ్ ,గంద్యాడపు స్వామి, నేతికుంట సతీష్, మేకార్తి భాస్కర్ అక్క పెల్లి సంతు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘాన్ని తాకట్టు పెట్టే అధికారం మీకు ఎవరిచ్చారు?

- ప్రెస్ క్లబ్ లో మాట్లాడిన మున్నూరు కాపు పెద్దలు
- దుమాల శ్రీకాంత్ చేసిన తప్పిదాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి

గంభీరావుపేట అక్టోబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బి.ఆర్. ఎస్. పార్టీ ప్రజా ఆశీర్వాద సభలో రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ జిల్లా మున్నూరు కాపు సంఘం మొత్తం భారత రాష్ట్ర సమితికి మద్దతు ఇస్తున్నమని ఏకగ్రీవ తీర్మానం చేసి ఇవ్వడాన్ని బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఖండించడం జరిగింది.

సంఘం అంటే పార్టీలకు సంబంధం లేకుండా ఉండాలి కానీ సంఘాన్ని తీసుకుపోయి ఒక పార్టీ దగ్గర తాకట్టు పెట్టడం సరైన విధానం కాదని అన్నారు. మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి వెంకంపేట అధ్యక్షులు శీలం రాజు,గంభీరావుపేట మండల బిజెపి అధ్యక్షుడు గంట అశోక్ జిల్లాల మల్లేశం వెంకటాపూర్ ఉపసర్పంచ్ మేడిశెట్టి బాలయ్య మల్లారెడ్డిపేట ఉప సర్పంచ్ గాండ్ల ఆంజనేయులు కొత్తపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ గాండ్ల రాజం వెంకన్న పత్యం ఆంజనేయులు ,మహేందర్ దేవయ్యలు సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో మాట్లాడారు. దుమాల శ్రీకాంత్ చేసిన తప్పిదాన్ని వెంటనే ఉపసంహరించుకొవలని రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరు కాపు సంఘ సభ్యులందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

లేనియెడల రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న అన్ని గ్రామాల్లో మున్నూరు కాపు సంఘాలలోకి గ్రామాలలో ఉన్న సంఘాలలోకి రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మిరి శెట్టి తిరుపతి గారు వెంకంపేట అధ్యక్షులు శీలం రాజుగారు బిజెపి గంభీరావుపేట మండల అధ్యక్షుడు గంట అశోక్ జిల్లాల మల్లేశం వెంకటాపూర్ ఉపసర్పంచ్ మేడిశెట్టి బాలయ్య మల్లారెడ్డిపేట ఉప సర్పంచ్ గాండ్ల ఆంజనేయులు కొత్తపల్లి సింగిల్ విండో వైస్ చైర్మన్ గాండ్ల రాజం వెంకన్న పత్యం ఆంజనేయులు మహేందర్ దేవయ్య సుమారు యాబై మంది మున్నూరు కాపు కుల పెద్దలు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ వీడి 25 మంది బి ఆర్ఎస్ లో చేరిక

వాయిస్ టుడే, బోధన్, ఎడపల్లి, మండలంలో, జైతాపూర్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త గురజాల రామ్ రెడ్డి మరియు 25 మంది కార్యకర్తల తో ఎమ్మెల్యే షకీల్, ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో జైతాపూర్ బి.ఆర్.ఎస్ గ్రామ అధ్యక్షుడు రవి, ఎంపీటీసీ నాగేందర్ రెడ్డి, జాగృతి మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కె.సత్యనారాయణ, ఉప సర్పంచ్ నర్సిములు, తాహిర్అలీ, తదితరులు పాల్గొన్నారు.. కార్యకర్తల చాంద్ పాషా, నరేష్,సంజు,రాకేష్, సత్తయ్య, రాములు,గోపి, అజయ్,రాజు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.




## బిజెపి కార్యాలయంలో ప్రవాస్ యోజన ముఖ్య అతిథి పూణే ఎమ్మెల్యే

బోధన్ పట్టణంలోని (ఎం,పీ,ర్ )కార్యాలయం నందు నిర్వహించిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా బోధన్ నియోజకవర్గనికి ముఖ్య అతిథిగ విచ్చేసిన పూణే శివాజినగర్ ఎమ్మెల్యే సిద్దార్థ్ శిరోలె పుష్ప గుచ్చం ఇచ్చి స్వాగతం పలికిన ఇందూర్ జిల్లా అధ్యక్షులు బస్వలక్ష్మినర్సయ్య ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డి మోహన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి ,అడ్లూరి శ్రీనివాస్ ,అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ , సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి ,అధికార ప్రతినిధి కరణ్ రెడ్డి,వివిధ మండలాల అధ్యక్షులు బాలరాజ్, గోపిక్రిష్ణ, మనోహర్, సరిన్, ఇంద్రకరణ్, ప్రవీణ్, మరియు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## 50 మంది వడ్డీ మోహన్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిక



వాయిస్ టుడే, బోధన్: వీపేట్ మండల్ మహంతం గ్రామానికి చెందిన గ్రామపెద్దలు యువకులు (50) మంది భారతీయ జనతా పార్టీ చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై ఈ రోజు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డి మోహన్ రెడ్డి, ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది.వారిని కండువకప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో నవీపేట్ మండల అధ్యక్షులు సరిన్, బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చాయ్ పై చర్చలో 40 రోజులు కాశయ జెండా ఎగరాలి



వాయిస్ టుడే, బోధన్, రెంజల్ మండలం గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల సందర్బంగా రెంజల్, నీలా, కూనేపల్లి, బాగేపల్లి, దూపల్లి, గ్రామం లో అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నదానం కార్యక్రమం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ మేడపాటి ప్రకాష్ రెడ్డి, అనంతరం గ్రామ పెద్దలతో మాట్లాడుతూ రానున్న 40 రోజుల్లో బోధన్ నియోజకవర్గం లో బీజేపీ జెండా ఎగురావేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రెంజల్ మండల జడ్పీటీసీ మేక విజయ సంతోష్ గ్రామ సీనియర్ నాయకులు ఆఖం కిషన్, సాయన్న, గోసుల రాధ కృష్ణ, యోగేష్, శివ, బోధన్ అసెంబ్లీ ఐటీ సెల్ కన్వీనర్ సాయినాథ్ యాదవ్, శ్రీనివాస్, ప్రకాష్, రవి, బోజేందర్, శ్రవణ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో బతుకమ్మ వేడుకలు



కోదాడ, అక్టోబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి) నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలను ప్రిన్సిపాల్ మన్నెం సోమయ్య ప్రారంభించగా అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులు ఆడి పాడారు. అనంతరం స్థానిక సాగర కాలువలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

## ప్రలోభాలను అడ్డుకోవాలి: జిల్లా ఎస్పీ




కోదాడ, అక్టోబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి): మండలంలోని అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ రామాపురం క్రాస్ రోడ్ నందు బుధవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే వాహనాల తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ తనిఖీలు పక్కాగా చేయాలి అన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రలోభాలను అడ్డుకోవాలని ఆదేశించారు. విలువైన వస్తువులు, నగదు, ఆభరణాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, నార్కోటిక్ పదార్థాలు, అక్రమ మద్యం లాంటివి సీజ్ చేయాలని ఆదేశించారు. ఆంధ్ర నుండి తెలంగాణ రాష్ట్రానికి ముఖద్వారం కావున ఎన్నికల సంఘం సైతం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది కావున అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జీఎస్టీ అధికారులు, ఐటి అధికారులు నిబంధనలు పాటించాలన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ ప్రకాష్,రూరల్ సీఐ రామకృష్ణా రెడ్డి, ఎస్సైలు, సిబ్బంది ఉన్నారు.

# 63,40, 000 హవాలా సొత్తు స్వాధీనం

వాయిస్ టుడే: బుధవారం నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నిజామాబాద్ కల్మేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఏసిపి టాస్క్ ఫోర్స్ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో సీఐలు అజయ్, అంజయ్య మరియు సిబ్బంది రాములు, అనిల్, భూషణ్ లక్ష్మయ్య నమ్మదగిన సమాచారంపై నిజామాబాద్ పట్టణం లో దాడులు నిర్వహించి 63,40, 000 హవాలా సొత్తు. స్వాధీనం చేసుకోనై నది.

ఇట్టి స్వాధీనం చేసుకున్న సొత్తు తదుపరి చర్య నిమిత్తము ఏసిపి నిజామాబాద్ కిరణ్ కుమార్, 3 వ పట్టణ ప్రవీణ్‌కు అప్పచెప్పనైనది.






## శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

కోదాడ /నడిగూడెం: అక్టోబర్ 18(వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామాపురంలో శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మహిళలు, పిల్లలు సప్పట్లు వేస్తూ భజనలు చేస్తూ, సంబరాలు నిర్వహిస్తున్నారు.

## పకడ్బందీగా టి.ఎస్.పి.ఎస్.సి. అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్ష నిర్వహణ

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్ 18(వాయిస్ టుడే): జిల్లాలో పకడ్బందీగా టి.ఎస్.పి.ఎస్.సి. అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్ష నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం పెద్దపల్లి లోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కాలేజీలో టి.ఎస్.పి.ఎస్.సి. నిర్వహిస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్షను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించారు.

టీ.ఎస్.పి.ఎస్.సి. ఆధ్వర్యంలో అసిస్టెంట్ ఇంజనీర్ పరీక్ష అక్టోబర్ 18 నుంచి అక్టోబర్ 19 వరకు కంప్యూటర్ బేస్డ్ నిర్వహించడం జరుగుతుందని, దీనికోసం అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని, పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని, మొదటి రోజు ప్రశాంతంగా పరీక్షలు జరిగాయని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి తహసిల్దార్ రాజ్ కుమార్ , డిప్యూటీ తహసిల్దార్ రాముడు, తదితరులు పాల్గొన్నారు.

## సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రం ప్రారంభం

**– జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్ 18(వాయిస్ టుడే) అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ప్రారంభించారు.

పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ రూమ్ నెంబర్ 101 లో ఎన్నికల సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించిమాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధించి మానిటరింగ్ చేసే అన్ని బృందాలు ఒకేచోట ఉండే విధంగా సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు.

సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రంలో సి-విజిల్ సెల్, 1950 టోల్ ఫ్రీ 24 గంటల కాల్ సెంటర్, జిపిఎస్ మానిటరింగ్ సెల్, సువిధ మానిటరింగ్ సెల్, ఎలక్ట్రానిక్ సోషల్ మీడియా మానిటరింగ్ సెల్, మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ విధులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

సామాజిక మాధ్యమాల్లో ఎన్నికలకు సంబంధించి నిరంతరం పర్యవేక్షణ జరగాలని కలెక్టర్ సోషల్ మీడియా ఇంచార్జి కి సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమాలు, ఉల్లంఘనలపై వచ్చే ప్రతి ఫిర్యాదుకు వెంటనే స్పందించాలని, సంబంధిత బృందాలకు సమాచారం అందించాలని, 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు.

మీడియా సెంటర్ లో మానిటరింగ్ కోసం వెంటనే పూర్తి సదుపాయాలను ఏర్పాటు చేయాలని కలెక్టరేట్ ఏ. ఓ. ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు అయిన సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారి బి.శ్రీనివాస్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మేరాజ్ మహమూద్, డి.పి.ఆర్.ఓ. యం.డి. అయూబ్ ఖాన్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ అధికారి ఎస్. శ్రీధర్, సోషల్ మీడియా ఇంచార్జీ నరహరి అజ్మీర, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, పబ్లిసిటీ అసిస్టెంట్ బి.జగన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలి

**వరంగల్ బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ వెల్లడి**

**వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం...**



గ్రేటర్ వరంగల్, అక్టోబర్ 18 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని బల్దియా అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ అన్నారు. బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో బుధవారం వరంగల్ (తూర్పు )106- అసెంబ్లీ నియోజక వర్గం కు చెందిన గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నియమావళి పై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కమీషనర్ మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన ఓటరు తుది జాబితాను ప్రచురించడం జరిగిందని,ఓటరు జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఫారం-7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘనకు పాల్పడరాదని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి లో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీలు తమ ప్రచార వివరాలను తెలియజేయాలని అన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామని, ఎన్నికలకు సంబంధించిన ఉల్లంఘనలు, సందేహాలు ఉంటే సంప్రదించాలని అన్నారు.

ప్రభుత్వ ఆస్తులపై ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు ఉండరాదని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలకు సంబంధించి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టే ముందు సంబంధిత ఎన్నికల అధికారుల అనుమతులు తప్పనిసరిగా పొందాలని తెలిపారు.

అసంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి కి 40 లక్షల రూపాయల వరకు ఖర్చు పరిమితి ఉందని, ఖర్చుచేసే ప్రతి పైసా ప్రత్యేక బ్యాంక్ అకౌంట్ తీసి అందులోనుండే ఖర్చు చేయాలని అన్నారు. ఎన్నికల ఖర్చుల పుస్తకాన్ని నిర్వహించాలని తెలిపారు. రిజిస్టర్లో బ్యాంకు ఖాతాల ద్వారా జరిగిన జమ లు, ఉపసంహరణలు, నగదు లావాదేవీలు ఖర్చుల రసీదు ల వివరాలు పూర్తిగా నమోదు చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని సహాయ ఎన్నికల పరిశీలకులు షాడో రిజిస్టర్లో నమోదు చేస్తున్న లెక్కలతో సరి చూసుకోవాలని అన్నారు. ఎన్నికల ప్రచార అనుమతుల కొరకు బల్దియా ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన సువిధ సెల్ కు లిఖితపూర్వకంగా 48 గంటల ముందు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అన్ని అనుమతులు 'సువిధ' ద్వారానే జరుగుతాయని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించినట్లు సమాచారం ఉంటే ఫోటోలు, వీడియోలను ఈసిఐ కల్పించిన సి-విజిల్ ద్వారా ఫిర్యాదు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రసార ప్రకటనలను, పోస్టర్లు, ఇతర ప్రచార సామగ్రి ముద్రణకు ముందు జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్లో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుండి ముందస్తు ధ్రువీకరణ పొందాలని చెప్పారు. 12-డి ప్రకారం 80 సం.లు దాటిన వృద్దులు ఇంటి నుండే ఓటు వేసే అవకాశం ఉంటుందని,ఇందుకోసం ముందస్తుగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో 3636 మందిని గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో సెక్రెటరీ విజయ లక్ష్మి, తహశీల్దార్ ఇక్బాలతో పాటు ఎన్నికల డి.టి.మధుసూధన్, ఏ.ఎస్. ఓ.వెంకన్న, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిపేందుకే వాహన తనిఖీలు

**జిల్లాలో ఐదు చెక్ పోస్టలతో పాటుగా ఐదు టీమ్సతో డైనమిక్ తనిఖీలు**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 18 : సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం బుధవారం రోజున వేములవాడ పట్టణం కోరుట్ల బస్టాండ్ వద్ద వాహన తనిఖీల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..అసెంబ్లి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిపేందుకే జిల్లాలో విస్తృత వాహన తనిఖీలు చేపట్టడం జరుగుతుంది అని ప్రజలు, వాహనదారులు ఎన్నికల నియమావళి పాటిస్తూ సహకరించాలన్నారు.జిల్లాలో ఇప్పటివరకూ ఐదు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడంతో పాటుగా 05 టీమ్స్ ఏర్పాటు చేసి జిల్లాలో డైనమిక్ తనిఖీలు నిర్వహిస్తూ అక్రమంగా నగదు, మద్యం, మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని,ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ కరుణాకర్, ఆర్.ఎస్.ఐ శ్రవణ్ పోలీస్ సిబ్బంది ఉన్నారు..

## ఎన్నికల ఫిర్యాదుల పై తక్షణమే స్పందించాలి

**సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం, ఎంసిఎంసీ, మీడియా సెంటర్ ను తనిఖీ చేసిన కలెక్టర్ అనురాగ్ జయంతి.**

**- ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదుల ఉన్న కంట్రోల్ రూం నెంబర్ 08723293024 ఫోన్ చేసి చెప్పండి.**

**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.**

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 18: నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల ఫిర్యాదుల పై వేగంగా స్పందించాలనీ కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం గ్రౌండ్ ఫ్లోర్ లో 24 గంటలు పని చేసే సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం, ఎంసిఎంసీ , మీడియా సెంటర్ ల ను కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ తో తనిఖీ చేశారు. సి - విజిల్, కంట్రోల్ రూం, 1950 , సోషల్ మీడియా ఫిర్యాదుల నమోదును పరిశీలించారు.జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు నిస్వాక్షపాతంగా స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావరణంలో జరగడంలో సమీకృత జిల్లా ఫిర్యాదుల కేంద్రం, ఎంసిఎంసీ , మీడియా సెంటర్ కీలక పాత్ర అన్నారు.

ఎన్నికలలలో ఓటర్లను ప్రలోభ పెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చినా.. మీడియా లో ఫేక్ న్యూస్ ప్రసారమైన, ఓటర్లు ఏదైనా సందేహాల నివృత్తి కి, సమాచారం కోసం సంప్రదించిన వెంటనే స్పందించాలని చెప్పారు.ఎన్నికల ఫిర్యాదుల ఉంటే ప్రజలు కంట్రోల్ రూం నెంబర్ 08723293024 ఫోన్ చేసి చెప్పవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ మామిండ్ల దశరథం , జిల్లా కార్మిక అధికారి రఫీ, ఎస్సీ కార్పొరేషన్ లిమిటెడ్ కార్య నిర్వాహక సంచాలకులు డాక్టర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**ఈ నెల 31 తేదీ వరకు ఓటు నమోదులి**

**ఓటు హక్కు ప్రాధాన్యతను తెలిపే ఆడియో, విడియో సిడిలను ఆవిష్కరించిన కలెక్టర్,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

రాజన్న సిరిసిల్ల , అక్టోబర్ 18 (వాయిస్ టుడే): ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటేనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని కలెక్టర్,జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు."ఓటేద్దాం...రండి!" అనే పేరుతో ఓటు హక్కు ప్రాధాన్యతను తెలియజేస్తూ ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తూ. రూపొందించిన పాటల ఆడియో విడియో సిడినీ బుధవారం సిరిసిల్ల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారధి సంయుక్త ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఈ ఆడియో, విడియో సాంగ్ ను రూపొందించారు.స్వీప్ సౌజన్యంతో జిల్లా పౌర సంబంధాలు అధికారి మామిండ్ల దశరథం పర్యవేక్షణలో ఈ పాటల సిడినీ రూపొందించారు. సిడి లోని పాటలను గడ్డం శ్రీనివాస్ రచించి స్వరకల్పన చేయగా గణేష్ పాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని అన్నారు. మనం వేసే ఓటుతోనే నవసమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు.కొత్తగా ఓటు నమోదు చేసుకునేందుకు అక్టోబర్ 31 వరకు అవకాశం ఉందని కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. సీడీ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాలు అధికారి మామిండ్ల దశరథం, అదనపు డి ఆర్ డి ఓ , స్వీప్ నోడల్ అధికారి కూర నర్సింహులు, తెలంగాణ సాంస్కృతిక సారథి గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .



## ఇందిరాకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

జనగామ జిల్లా,రఘునాథపల్లి, అక్టోబర్ 18, (వాయిస్ టుడే): స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిరని ప్రకటించగా తొలి సారి నియోజకవర్గంకు వచ్చిన సింగపురం ఇందిరకు బుధవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నిడిగొండ వద్దా స్వాగతం పలుకగా అనంతరం రఘునాథపల్లి మండలకేంద్రంలోని డాక్టర్ బిఆర్అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం గోవర్ధనగిరి గ్రామంలోని దర్గాలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేసి బిఆర్ఎస్ అభ్యర్థులను ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలనీ అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, జిల్లా నాయకులు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, మండల ప్రధాన కార్యదర్శి కావటి భాస్కర్ యాదవ్, అధికార ప్రతినిధి జీడికంటి రాజ్ కుమార్, నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు నీలం యువరాజ్, స్థానిక ఎంపీటీసీ పేర్నె ఉషా రవి, గూడెల్లి శిరీష సురేష్, కోఅప్షన్ మెంబెర్ ఎండీ షబ్బీర్ మియా, మహిళా నాయకురాలు పెండ్లి లావణ్య, విజయమేరి, నాయకులు గోల్లూరి పృధ్వి, అశోక్, వెంకటేష్, జెరిపోతుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 18: అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాలో అధికారులు పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని అన్నారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మీటింగ్ హల్ లో జిల్లా కలెక్టర్ సహాయ వ్యయ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు,వి ఎస్ టి, వి వి టి ,ఎస్ ఎస్ టి , అకౌంటింగ్ బృందాలకు దిశా నిర్దేశం చేశారు.ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో ఈ బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు సెలవు దినాల్లో కూడా నిఘా పెంచాలన్నారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తనిఖీలు చేపట్టాలన్నారు.ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. చెక్ పోస్ట్ ల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని, స్టాటిక్ సర్వేయలెన్స్ అధికారులు ప్రతీ వాహనాన్ని వీడియోగ్రఫీతో తనిఖీ నిర్వహించాలని, వాహనాల తనిఖీ, జప్తు చేసినటువంటి నగదు,ఇతర సమాచారానికి సంబంధించిన రికార్డు సమాచారాన్ని, నిర్దిష్ట ఫార్మాట్ లలో సంబంధిత అధికారుల ద్వారా రోజువారీగా పంపించాలని చెప్పారు. జప్తు చేసిన వాటికి రశీదు ఇవ్వాలని అన్నారు. రాత్రి సమయాలల్లో పలు జాగ్రత్తలతో తనిఖీలు నిర్వహించాల్సిందిగా బృంద సభ్యులకు సూచించారు. ప్రతీ వాహనాన్ని తనిఖీ చేపట్టాలని, డబ్బు, మద్యం, రవాణాను అరికట్టాలని బృంద సభ్యులకు సూచించారు. వ్యయ పరిశీలకులు వచ్చే లోగా మరోసారి సభ్యులకు ట్రైనింగ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో మాస్టర్ ట్రైనర్ ఉపేందర్ , జిల్లా అడిట్ అధికారి స్వప్న, డిప్యూటీ రిజిస్ట్రార్ రామకృష్ణ, ట్రైనింగ్ పర్యవేక్షకులు,సీపీవో పీబి శ్రీనివాస చారి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాలని బీజేపీ పార్టీ అధిష్టానాన్ని కోరిన సామాజిక కార్యకర్త ఏగోలపు సదయ్య గౌడ్

**సామాన్యులకు సైతం ఎమ్మెల్యే టిక్కెట్లు ఇస్తున్న బీజేపీ**



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ అక్టోబర్18(వాయిస్ టుడే): సుల్తానాబాద్ పట్టణం ద్వారకనగర్ లో నివాసం ఉంటున్న సామాన్య కుటుంబానికి చెందిన ఏగోలపు సదయ్య గౌడ్ భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నారు.రెండు వేల ఇరవై వ సంవత్సరం జనవరిలో బీజేపీ కోర్ కమిటీ మెంబర్ మాజీ ఎంపి వివేక్ వేంకటస్వామి ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు,పార్టీ నిర్వహించిన పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారు,ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలలో సాల్టోర నియోజకవర్గం చందన బౌరి హిమాచల్ ప్రదేశ్ లో చాయ్ వాలాకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించిన ఘనత బీజేపీ పార్టీది అని అన్నారు,బడుగు బలహీన వర్గాలకు చెందిన సామాన్యులు వారు చేస్తున్న సేవలు గుర్తించి రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, ఎంపీ,ఎమ్మెల్యేలుగా ఉన్నత స్థానంలో కూర్చో పెట్టింది అని కొనియాడారు, వచ్చే ఎన్నికల్లో బీజేపీ జెండా.బీసీలకు అండా నినాదంతో ముందుకు వెళ్తున్న సందర్భంగా పెద్దపల్లి నియోజకవర్గంలో పంతొమ్మిది సంవత్సరాల నుంచి చేస్తున్న సేవా కార్యక్రమాలు గుర్తించి తనకు బీజేపీ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని పార్టీ అధిష్టానాన్నీ సామాజిక కార్యకర్త ఏగోలపు సదయ్య గౌడ్ కోరారు, పెద్దపల్లి నియోజకవర్గంలో రెండు వేల నాలుగు సంవత్సరం నుంచి పెద్దపల్లి నియోజకవర్గంలో ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు పేరుతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్. ఆపదలో ఉన్న వారిని అదుకుంటు ఎన్నో నిరుపేద కుటుంబాలను అక్కున చేర్చుకుంటు ఆర్థిక సహాయ సహకారాలు అందజేస్తూ చదువుకునే పేద విద్యార్థులను ప్రోత్సహిస్తు వారికి కావాల్సిన స్టడీ మెటీరియల్ అందజేస్తూ,యువత చెడు మార్గాల్లో వెళ్లకుండా వారికి అవసరమైన క్రీడా కిట్లు అందజేస్తూ క్రీడల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తు ,నిరుపేద అమ్మాయిల పెళ్ళిలకు మేన మామల తన వంతు సహాయం అందజేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు,గత సంవత్సరం కరోన కష్ట కాలం లో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సేవలు అందించిన ఎనిమిది వందల పదిహేడు మంది ఏ ఎన్ ఎం లకు,ఆశ కార్యకర్తలను ఘనంగా సన్మానించిన ఘనత ఏగోలపు సదయ్య గౌడ్ అన్నారు,కరోన సమయంలో ప్రభుత్వ బడులు మొదలైన తర్వాత పిల్లలు ఎవరు కరోన బారిన పడవద్దనే సంకల్పంతో పదిహేను వేల మంది విద్యార్థులకు ముప్పై వెలన్ మాస్కుల ఇచ్చిన ఘనత అతనిది. పెద్దపల్లి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్టు కు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో సేవాభావమున్న బీజేపీ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ కు బీజేపీ బీసీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే గెలుపు కాయం అంటున్న ప్రజలు, రాజకీయ విశ్లేషకులు, అభిప్రాయపడుతున్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్ గౌడ్,ముస్కు విజయ్, శ్రీకాంత్,వీరగొని కిరణ్ గౌడ్, కదురు రంజిత్, పెండ్లి అజేయ్,మంద అన్వేష్,ఇల్లందుల అంజి గౌడ్ మరియు గౌడ సంఘం నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్,తాళ్ళ తిరుపతి గౌడ్,పుల్ల శ్రీనివాస్ గౌడ్,బాలసాని సదయ్య గౌడ్,కెక్కర్ల రాజు గౌడ్,పూరేళ్ళ మణికంఠ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం, 19 అక్టోబరు, 2023



## ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

కరీంనగర్ అక్టోబర్ 18(వాయిస్ టుడే)నగరంలోని స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మీటింగ్ హాలులో కరీంనగర్ జిల్లా ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులకు, పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు బస్తీ దవాఖాన వైద్యాధికారులకు, హెల్త్ వెల్నెస్ సెంటర్ వైద్యాధికారులకు అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ లలితాదేవి మాట్లాడుతూ..(ఎన్సీడీ) అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం గూర్చి, క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం, మాతా శిశు సంరక్షణ కార్యక్రమం, ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్ఫారమ్ గూర్చి పూర్తిస్థాయిలో సమీక్షించి వైద్యాధికారులకు తగు సూచనలు ఇచ్చారు. ఆయుష్మాన్ భారత్, హెల్త్ వెల్నెస్ కేంద్రాలు, జాన్ కమిటీ లపై ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ సాజిదా ఆతహరి, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, ఎపిడమియాలజిస్ట్ డాక్టర్ జ్యోతి, డబ్ల్యూహెచ్ కన్సల్టెంట్ అతుల్ నిగమే, జిల్లా ప్రోగ్రామ్ అధికారి రవీందర్, వైద్యాధికారులు పాల్గొన్నారు.




## ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలి

### -జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి

కరీంనగర్ అక్టోబర్ 18(వాయిస్ టుడే)అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లను పూర్తి చేసుకొని సిద్ధంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి తెలిపారు. బుధవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రభుత్వ మెడల్ రెసిడెన్సియల్ పాలిటెక్నిక్ మహిళా (ఎస్సీ) కళాశాలలో ఏర్పాటు చేసిన మానకొండూర్ నియోజక వర్గం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బి.గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. కళాశాల వద్ద వాహనాల పార్కింగ్ కోసం స్థలాన్ని చదును చేయాలని అన్నారు. అనంతరం మానకొండూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సి-విజిల్, సువిధ, కంట్రోల్ రూం లలో ఏర్పాట్లను పరిశీలించి ఆనంతరం తిమ్మాపూర్ మండలంలోని కొత్తపల్లి వద్ద గల స్టాటిక్ సర్వే లైన్ చెక్ పోస్టు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, తహసీల్దార్ కనకయ్య, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



## విట్స్‌లో బతుకమ్మ సంబరాలు

కరీంనగర్, అక్టోబర్ 18(వాయిస్ టుడే)నగరంలోని స్థానిక విట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు బుధవారం నిర్వహించారు. రంగు రంగుల పూలతో విద్యార్థినులు బతుకమ్మలు పేర్చి కళాశాల ఆవరణలో కోలాటాలతో నృత్య ప్రదర్శనలు చేశారు. బీటెక్, డిప్లొమా చదువుతున్న విద్యార్థినీలందరూ బతుకమ్మ పోటీలలో పాల్గొన్నారు. బతుకమ్మ పోటీలలో ప్రథమ, ద్వితీయ విజేతలకు నగదు పురస్కారాలను కళాశాల అడిషనల్ డైరెక్టర్ బి.గోవిందరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.మురళి లు అందజేశారు. కళాశాల ఏఓ సాగి సుధాకర్ రావు విజేతలను అభినందించారు. బతుకమ్మ కో ఆర్డినేటర్ యూ.మాధవి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్



భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే18): సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టుల వద్ద ముమ్మరంగా తనిఖీలు తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళి ప్రకారం అంతరాష్ట్ర మరియు అంతర్ జిల్లా చెక్పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలను చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ డా. వినీత్.జి ఐపిఎస్ వెల్లడించారు.అక్రమంగా నగదు మద్యం మరియు మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు జిల్లాలో అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు.జిల్లాలో 12 అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్టులను,10 అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేసారు.ఈ పది రోజులలో చేపట్టిన తనిఖీలలో జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 1,24,55,800/-ల రూపాయల నగదును, రూ.25,00,000/- ల విలువ గల గంజాయి, రూ.1,77,900/-విలువ గల అక్రమ బెల్లం ను స్వాదీనం చేసుకోవడం జరిగిందని వివరించారు.ఈ రోజు జులూరుపాడు,భద్రాచలం,బూర్గంపాడు,అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన సరిహద్దు చెక్ పోస్టులను సందర్శించి అక్కడ విధులలో ఉన్న అధికారులు,సిబ్బందికి తగు సూచనలు చేశారు.

## అసిస్టెంట్ ఇంజినీర్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్

భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే 18) తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు అసిస్టెంట్ ఇంజినీర్ల పోస్టుల భర్తీ కొరకు CBRT (Computer Based Recruitment Test) ద్వారా ఈ రోజు మరియ రేపు పరీక్షలను నిర్వహిస్తుంది. ఇం శాపందులో భాగంగా ఈ రోజు జిల్లా ఎస్పి డా.వినీత్.జి ఐపిఎస్ సుజాతనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అబ్దుల్ కలాం కళాశాలను సందర్శించి పరీక్షా సరళిని,భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.

# కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకున్న గంగుల

## నాలుగోసారి విజయం సాధించడం ఖాయమంటున్న ప్రజలు



కరీంనగర్ అక్టోబర్ 18(వాయిస్ టుడే)రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ బుధవారం హైదరాబాద్ లో బీఫామ్ అందుకున్నారు. వరుసగా కరీంనగర్ నుంచి మూడు పర్యాయాలు హాట్రిక్ విజయాలు సాధించిన గంగుల మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా పార్టీ బీ ఫామ్ అందుకోవడం విశేషం. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో కరీంనగర్ నుంచి పోటీకి అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే ప్రచారంలో దూసుకుపోతూ ప్రతిపక్షాలకు అందనంత దూరంలో నిలవడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన మార్కుతో రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దిన గంగుల గెలుపు భారీ మెజార్టీతో ఉంటుందని స్థానిక ప్రజలు అంటున్నారు.



## మంత్రి కేటీఆర్‌కు స్వాగతం



కరీంనగర్ అక్టోబర్ 18(వాయిస్ టుడే)కరీంనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్ ప్రజా ఆశీర్వాద సభకు విచ్చేసిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ కి నగర డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్, బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ లు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి మొక్కను అందజేశారు. మంత్రి కేటీఆర్ కి హెలిప్యాడ్ వద్ద బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా చైర్మెన్ జీవీ రామకృష్ణారావు స్వాగతం పలికారు. అనంతరం మొక్కను అందజేశారు. అలాగే ఆశీర్వాద సభలో ద ఇండియన్ ఐటీ బ్రాండ్ అంబాసిడర్ రామన్నను 44వ డివిజన్ కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్ మర్యాదపూర్వకంగా కలిసారు. జయహో రామన్న ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ గిఫ్ట్ ఇచ్చారు.

## ఆకారం గ్రామంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పర్యటించారు



దుబ్బాక (వాయిస్ టుడే) అక్టోబర్ 18, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం ఆకారం గ్రామానికి చెందిన బిజెపి మరియు కాంగ్రెస్ పార్టీలకు రాజీనామా చేసి బి ఆర్ ఎస్ పార్టీలోకి ఎంపీ సమక్షంలో 30 మంది యువకులు గులాబీ కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు మరియు దుర్గామాత మండపాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మరియు ఎంపీటీసీ లక్ష్మీనారాయణ గౌడ్ సర్పంచ్ నాగభూషణం ఉప సర్పంచ్ మహేందర్ గౌడ్ సొసైటీ డైరెక్టర్ బాల్ రెడ్డి సీనియర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రొట్టె రాజమౌళి పంతులు మరియు గ్రామానికి సంబంధించిన పూజారి శాలువాతో సన్మానించారు, అంతేకాకుండా అబ్బరబోయిన నర్సింలు విద్యుత్ షాక్ తో మరణించిన విషయం తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేశారు మరియు ఎల్లవేళల మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా కల్పించారు గ్రామ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి మాజీ సర్పంచ్, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణలో కాంగ్రెస్ రావాలి

పోటీ పరీక్షలను సరిగ్గా నిర్వహించలేని అసమర్థుడు కేసీఆర్...
కెసిఆర్ మాటలు నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరు...
ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి అందుబాటులో ఉంటా...
మార్నింగ్ వాక్ లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్...



చిగురుమామిడి (వాయిస్ టుడే): సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, ఇచ్చిన హామీలను మాట తప్పకుండా నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని కరీంనగర్ మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ స్పష్టం చేశారు. మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి సుందరగిరి గ్రామాల్లో 6గ్యారంటీ కార్డులతో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యలను తెలుసుకుంటూ, ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ మార్నింగ్ వాక్ ను పొన్నం విజయవంతం చేశారు. అనంతరం పొన్న ప్రభాకర్ గౌడ్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 10సంవత్సరాలుగా నిరుద్యోగుల పోటీ పరీక్షలను సరిగా నిర్వహించలేని అసమర్ధ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మాట ఇచ్చిన అమలు చేసిందని, అబద్దాలకోరు కేసీఆర్ మాటలు నమ్మవద్దని మరోసారి కోరారు.కెసిఆర్ లాగా గాలి మాటలు చెబుతూ పూటకో మాట మార్చే కేసీఆర్ ప్రభుత్వంలాగా కాంగ్రెస్ కాదన్నారు.మార్పు రావాలని,సీఎం కేసీఆర్ గద్ద దిగాలని యువత పెద్ద ఎత్తున కోరుకుంటున్నారని అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6గ్యారంటీ కార్డులను తప్పకుండా అమలు చేస్తుందని,ఒక్కసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి చూడాలని పొన్నం ప్రజలను కోరారు.ఈ మార్నింగ్ వాక్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి,పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిటుమల్ల రవీందర్,జిల్లా అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్,అయి రెడ్డి సత్యనారాయణ రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న,కిసాన్ సెల్ అధ్యక్షులు కాంతాల మహిపాల్ రెడ్డి,మైనార్టీ సెల్ అధ్యక్షులు షాబో ద్దీన్,పూల లచ్చిరెడ్డి,యువజన జిల్లా కాంగ్రెస్ సెక్రటరీ బోయిని నరేశ్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పొన్నం సంపత్,కోహెడ మండల పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య, కోహెడ సీనియర్ నాయకుడు బందెల బాలకిషన్,కోహెడ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దూలం శ్రీనివాస్,చిగురుమామిడి, చిన్న ముల్కనూరు,రామంచ, ముది మాణిక్యం, పీచుపల్లే, సుందరగిరి,కొండాపూర్, రేకొండ, నవాబుపేట గ్రామ శాఖ అధ్యక్షులు వంగ కనకయ్య, పూదరి వేణు, వంటకాల సంపత్ రెడ్డి, కుదుబోద్దిన్,ఎనగందుల లక్ష్మణ్, నరాల రాజయ్య, వడియాల సుధాకర్ రెడ్డి, ఇనుగాలా శ్రీనివాస్ రెడ్డి, గాదేపాక సునీల్, బోడిగ పరుశురాములు, అందే సురేష్, నరసింహ రెడ్డి, కాత తిరుపతి,బొమ్మగాని వెంకటేశం గౌడ్,బొమ్మగాని పరశురాములు, కూతురు రవీందర్, రెడ్డి ఠాగూర్ నరేందర్ సింగ్, పిల్లి కొమరయ్య,గందె రాజయ్య, శ్రీమూర్తి శ్రీనివాస్,గంధం చంద్రయ్య,ఎనగందుల శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, కొక్కిస శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గట్టు ప్రశాంత్,బిక్షపతి,బోమ్మగాని రాజు, ఠాకురు రాణా ప్రతాప్ సింగ్,రఘు బాబు,వివిధ గ్రామాల నుండి సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయము నందు బతుకమ్మ సంబురాలు



భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే18): సింగరేణి కాలరీస్ కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యం లో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఈ రోజు సింగరేణి ప్రధాన కార్యాలయంలో ప్రధాన కార్యాలయము మరియు కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్ లలో పని చేసే మహిళా ఉద్యోగులు వైభవముగా బతుకమ్మ సంబురాలలో బతుకమ్మ ఆటాపాటలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా డైరెక్టర్ (ఈ&ఎం) డి.సత్యనారాయణ రావు గారు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ (ఈ&ఎం) డి.సత్యనారాయణ రావు తెలంగాణ ఆడపడుచులు అపురూపంగా జరుపుకునే గొప్ప వేడుక బతుకమ్మ అని, మన సంస్కృతికి ఇది దర్పణంగా నిలుస్తుందని అన్నారు. సింగరేణి లో కంపెనీ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్ శ్రీధర్ గారి ఆదేశాల మేరకు అన్ని ఏరియాల్లోనూ ఈ పర్వ దినాలను కంపెనీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ఈ రోజు అట్ల బతుకమ్మ ను నిర్వహించుకుంటున్నామని తెలిపి బతుకమ్మ సంబురాలను ప్రారంభించారు.

అనంతరం జిఎం( పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి కే బసవయ్య గారు మాట్లాడుతూ మహిళలు గౌరమ్మను పూజిస్తూ ప్రకృతి విపత్తుల నుంచి అందరినీ కాపాడాలని ఆకాంక్షిస్తూ పూజలు చేస్తారన్నారు. ప్రకృతి లో లభించే పూలను పూజిస్తూ ఆరాధించే ఏకైక పండుగ ఇదేనన్నారు. జిఎం (పర్సనల్), ఈఈ సిఎస్ఆర్ కవితా నాయుడు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులందరికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ ఇంతమంది మహిళలు ఒక్క చోట ఈ బతుకమ్మ పండుగ లో పాల్గొనటం చాలా సంతోషం అని అన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులతోపాటు బతుకమ్మ ఆటాపాటలో పాల్గొన్నారు.

తదుపరి ఈ బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న మహిళలు తెచ్చిన బతుకమ్మలలో న్యాయ నిర్ణేతలు ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు పాల్గొన్న అందరికీ ప్రోత్యహక బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమములో డైరక్టర్ (ఈ%డ%ఎం) డి.సత్యనారాయణ రావు తో పాటు జిఎం (పర్సనల్) వెల్ఫేర్ ఆర్సి కే బసవయ్య, జిఎం (పర్సనల్) ఈఈసిఎస్ఆర్ కవితా నాయుడు, సిఎంఓ పి.సుజాత, ఏజిఎం(పర్సనల్) కే.శ్రీనివాస రావు, డిజిఎం(పర్సనల్) నారాయణ రావు, ఏసిఎంఓ సునీల, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డివై.పిఎం లు సుశీల్ కుమార్, కే.శివ కుమార్, జికే.కిరణ్ కుమార్, కమ్యూనికేషన్ ఆఫీసర్ టి.శ్రీనివాస రావు, అధికారులు, ఉద్యోగులు , సెక్యూరిటీ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

# పేదల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా బీ.ఆర్.ఎస్ పార్టీ మ్యానిఫెస్టో!

పెద్దపల్లి జిల్లా: అక్టోబర్. 18 (వాయిస్ టుడే) గోదావరిఖని. ఎమ్మెల్యే కోరుకంటి చందర్.. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి యైటింక్లైన్ కాలనీలో మంగళవారం రాత్రి బస్తీ నిద్ర చేసి, బుధవారం కాలనీలోని 15, 16, 17, డివిజన్లలో 'ప్రజా అంకిత యాత్ర' చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేనిఫెస్టోతో ప్రజలు కలగనున్న సంక్షేమం గురించి వివరించడం జరుగుతోందన్నారు. ఏ ఇంటికి వెళ్లినా, ఎవరిని కదిలించినా బిఆర్ఎస్ మేనిఫెస్టో పట్ల సంతోషాన్ని, సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారన్నారు. బతుకు భారంగా ఉన్న తమకు బతుకు పై భరోసా కల్పిస్తూ 'సౌభాగ్య లక్ష్మి, కేసీఆర్ బీమా-ప్రతి ఇంటికి ధీమా, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్' వంటి పథకాలు ప్రకటించినందుకు మహిళలు సంతోషం వ్యక్తం చేయగా, గతంలో 200 ఉన్న పెన్షన్ ను రెండు వేల రూపాయలకు పెంచిన కేసీఆర్ తమ పెద్ద కొడుకుగా భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రిని చేసామని, ఇప్పుడు పెన్షన్ 5 వేలకు పెంచడం పట్ల తామెంతో సంతోషిస్తున్నామని, తామే స్వచ్ఛందంగా ప్రచారం చేసి కేసీఆర్ భారీ మెజార్టీతో మరోమారు గెలిపించుకుంటామని వృద్ధులు హామీ ఇస్తున్నారన్నారు.



రైతులు, దివ్యాంగులు రైతుబంధు, ప్రతిపక్ష నాయకుల మ్మోసపూరిత మాటాలతో ప్రజలను మ్మోసం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నరని వాటిని ప్రజలు తిప్పి కోట్టాలన్నారు.

కాగా ప్రజా అంకిత యాత్ర చేపట్టిన ఎమ్మెల్యే, బిఆర్ఎస్ అభ్యర్థి చందర్ కాలనీ ప్రజల నుండి ఘన స్వాగతం లభించింది. మహిళలు అడుగడుగునా మంగళహారతులతో నీరాజనం పట్టారు. సంక్షేమ ప్రభుత్వానికే తమ మద్దతని, మీ గెలుపు తథ్యమని ఆశీస్సులు అందించారు. అన్నారు

ఇంకా ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సాగంటి శంకర్ మందల కిషన్ రెడ్డి నాయకులు అయులి శ్రీనివాస్ మేడిసదయ్య తాళ్ల రాజయ్య గౌస్ పాషా గంపుల ఓదెలు యాదవ్ మారెల్లి రాజి రెడ్డి గుడెల్లి రాంచెందర్ విజయ చంద్ర శేఖర్ పులి రాకేష్ కుమార్ నాయక్ సారయ్య నాయక్ దశరథం రాజేష్ నాయక్ రాజయ్య కటకం సతీష్ ఓరుగంటి శంకర్ గోపాల్ రావు దాసరి బాలరాజు రోజా స్వరూప ముద్దసాని సంధ్యా రెడ్డి ఓదెలు ఉదయ్ బాదె రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి వాహనాన్ని తనిఖీ చేసిన పోలీసులు

దుబ్బాక( వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 18, సిద్దిపేట జిల్లా భూంపల్లి అక్బర్ పేట మండలం పోలీసులు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి వాహనాన్ని తనిఖీ చేశారు ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు దుబ్బాక అసెంబ్లీ బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రయాణిస్తున్న వాహనాన్ని ఎన్నికల అధికారులు పోలీసులు తనిఖీ చేశారు అక్బర్ పేట భూంపల్లి పోలీసులు వాహనాన్ని ఆపాలని కోరిన వెంటనే ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి వాహనాన్ని నిలపడడంతో వాహనంలో ఏవైనా వస్తువులు డబ్బులు ఉన్నాయని శూన్యంగా పరిశీలించారు వాహనాన్ని నిలిపి అధికారులకు కొత్త ప్రభాకర్ రెడ్డి వాహనాన్ని పూర్తిగా సహకరించడంతో అధికారులు ఏమి కనిపించకపోవడంతో వెళ్లాలని సూచించారు.



ఈరోజు కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందించిన బీబీనగర్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు మూడవత్ రాజేందర్ నాయక్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ రాములు నాయక్ ఎస్టీ సెల్ మండల కార్యదర్శి నునవత్ లింగ నాయక్ ఎస్టి సెల్ గుర్రాల దండి గ్రామ ST సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు బనోత్ కిషన్ నాయక్ ఉపాధ్యక్షులుబానోత్ శ్రీనునాయక్ రైతులు మహిళలుపాల్గొన్నారు.

## యాదగిరిగుట్టలో బిఅరెస్ పార్టీకి షాక్...

### బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన సినియర్ బిఅరెస్ పార్టీ నాయకుడు సలీమ్



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బీర్ల ఐలయ్య చేస్తున్నటువంటి సేవలను చూసి ఆకర్షితులై బుధవారం రోజు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అలేరు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి మాజీ టౌన్ అధ్యక్షులు ఎస్ డి సలీం,ప్రహ్లాద ఆటోలి యూనియన్ సభ్యులు 35 మంది తో పాటు సుమారు 300 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ లోకి చేరారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

**బీర్ల ఐలయ్యకు బ్రహ్మరథం పట్టిన మోటకొండూర్ ప్రజలు**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు పట్టణ కేంద్రంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య ఎన్నికల ప్రచారం పెద్ద ఎత్తున నిర్వహించారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి,డప్పు,డోల్లా,చప్పుళ్లు,కళాకారుల నృత్యం లా మధ్య మోటకొండూరు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.అనంతరం మండలంలోని పలు గ్రామాల నుండి సుమారు 600 మంది ఇతర పార్టీల నుండి కాంగ్రెస్ లోకి చేరారు.

## టిఆర్ఎస్ పార్టీ నుండి దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి బారీ చేరికలు



నర్సంపేట(వాయిస్ టుడే): చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీకి చెందిన 100కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం

### ఖమ్మం, పాలేరు వేరు కాదు రెండు ఒకటే..

### మాజీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



నేలకొండపల్లి: ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి నా ప్రధాన లక్ష్యమని మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు .ఖమ్మంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నేలకొండపల్లి మండలానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న పది స్థానాలు అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం నియోజకవర్గం పాలేరు నియోజకవర్గ వేరువేరు కాదని రెండు కూడా నా దృష్టిలో ఒకటేనని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ఇందిరమ్మ రాజ్య స్థాపన కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని సూచించారు. అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయాన్ని అందాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని అన్నారు .కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి భారీ మెజార్టీ చూపించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ..కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేంతవరకు ప్రతి కార్యకర్త కష్టపడాలని సూచించారు. 40 రోజులపాటు కష్టపడితే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ,స్వర్ణకుమారి సాధువు రమేష్ రెడ్డి, ఎన్ కే జానకి రామయ్య చిదుముల జాన్ రెడ్డి ,నెల్లూరి భద్రయ్య , కళ్ళెం కృష్ణా రెడ్డి, , వెన్నపూసల సీతారాముల, సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఖనిలో ఘనంగా బాల్క సుమన్ పుట్టినరోజు

పెద్దపల్లి జిల్లా: అక్టోబర్, 18 (టుడే వాయిస్) గోదావరిఖని. ఈరోజు స్థానిక తిలక్ నగర్ లోని ధర్మశాస్త్ర నిత్య అన్నదాన వేదిక లో బిఆర్ఎస్ పార్టీ రామగుండం నియోజకవర్గం యువజన విభాగం అధికార ప్రతినిధి మోహిద్ సన్నీ ఆధ్వర్యంలో చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు కేకును కట్ చేసి అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దిడి బాలరాజు, నారదాసు మారుతి, పాముకుంట్ల భాస్కర్, నేరటి శ్రీనివాస్, యాచర్ల తిమోతి, చింతగింజ సంపత్, గంగరాజు, కిట్టు, కారం వినయ్, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.



## కారు దిగి.. కమలం గూటికి కందుల జడ్పీటిసి సంధ్యరాణి...!

పెద్దపల్లి జిల్లా: అక్టోబర్ 18 (వాయిస్ టుడే) గోదావరిఖని. పాలకుర్తి ZPTC కందుల సంధ్యా రాణి కమలం గూటికి చేరారు. బిఆర్ఎస్ కు రాజీనామా చేసిన కందుల సంధ్యా రాణి, హైదరాబాద్ లో,బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి బిజెపి పార్టీ కండువా కప్పారు. పార్టీలోకి అహ్వానించారు. కందుల సంధ్యారాణి మాట్లాడుతూ... నేను రాజకీయాల్లో అడుగుపెట్టి. మూడు దశాబ్దాలుగా ఆరుసార్లు ఓటమి ఎరుగకుండా. ప్రజా సేవ చేస్తున్న అన్నారు బిజెపి ప్రభుత్వం వస్తే పేద ప్రజలకు మోడీ అందించే పథకాలు ప్రజలకు అందుబాటులో తీసుకు వస్తానని ఆమె అన్నారు మోడీ మహిళా కు 33 శాతం, రిజర్వేషన్ అందించిన బిజెపి ప్రభుత్వానికి మహిళలంతా ఏకమై తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వచ్చే విధంగా ఓటు వేయాలని ఆమె కోరారు. రామగుండం నియోజకవర్గం నుంచి సంధ్యా రాణి బిజెపి అభ్యర్థిగా పోటి చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లుగా తెలుస్తోంది..



## అభివృద్ధి చేస్తున్న 'పెద్ది' కే మా ఓటు.

నర్సంపేట (వాయిస్ టుడే): చెన్నరావుపేట మండలం అక్కల్ చెడ గ్రామం నుండి బీజేపీ ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరిక గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి . బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంతోమంది గులాబీ దళంలో చేరడం రివాజుగా మారింది. కేసిఆర్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం అనేది నానుడిగా మారింది. అందుకే అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అవుతుందని జనం బలంగా నమ్ముతున్నారు. ఈ నమ్మకంతోనే తాజాగా చెన్నరావుపేట మండలం అక్కల్ చెడ గ్రామం నుండి కాంగ్రెస్ ,బిజెపి పార్టీలకు చెందిన పలువురు ముఖ్య నాయకులు, కుటుంబాలు బిఆర్ఎస్ లోకి చేరడం జరిగింది.నూతనంగా చేరిన వారికి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువాను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్ ఎస్ ఎస్ రాష్ట్ర డైరెక్టర్, కన్వీనర్, క్లస్టర్ భాద్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు ఫాల్గొన్నారు.

# ప్రజలకు సేవకుడను... ప్రజల ప్రేమాభిమానాలకు దాసుడను

## చీఫ్ విప్ వినయ్ భాస్కర్

హనుమకొండ (వాయిస్ టు డే) : ప్రజా ఆశీర్వాద యాత్ర లో భాగంగా ఆయన 52వ డివిజన్ రాంనగర్ పరిధిలో బుధవారం రోజున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి తలుపు తడుతూ... ప్రతి గడప గడపకు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలను వివరిస్తూ వెళ్లారు. ఈ సందర్భంగా ప్రజలు, మహిళలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. వీర తిలకాలు దిద్ది, మంగళ హారతులు, మేళతాళాలతో, డప్పు చప్పులతో పూల వర్షంతో సాదరంగా స్వాగతించారు ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ...దాదాపు 3 దశాబ్దాలుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్నానని, సేవకు ఎల్లప్పుడు సిద్దంగా ఉన్న సేవకుడనని, ప్రేమాభిమానాలకు దాసుడని అని అన్నారు



బీఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏండ్లలో అన్ని వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు. అన్ని కులాలకు, మతాలకు సముచిత స్థానమిస్తూ... పండుగలను ఘనంగా నిర్వహించదని అన్నారు. రైతుబంధు, రైతు బీమా, ఉద్యోగులకు, కార్మికులకు, ఇంటింటికి తాగునీరు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని తెలిపారు. నాడు ఉమ్మడి రాష్ట్రంలో నియోజకవర్గానికి 5 కోట్ల నిధులు 5 ఏండ్ల కాలంలో రాకపోయేవని, కానీ నేడు తెలంగాణ పాలనలో నియోజకవర్గంలోని ఒక్కో డివిజన్కే 20 నుంచి 30 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేశామని వివరించారు. కరోనా కాలంలోనూ, వర్షాలు వచ్చినప్పుడు నియోజకవర్గ ప్రజల వెంటే ఉన్నానని అన్నారు.

**దొందూ దొందే...**

70 ఏండ్ల పాలనలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఎన్నడూ ప్రజలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. రైతులు, కార్మికులు, ఉద్యోగులకు తీరని అన్యాయం ఈ రెండు పార్టీ చేశాయని వివరించారు. తెలంగాణ ఉద్యమాన్ని అణచివేసిన కాంగ్రెస్, రాష్ట్ర అభివృద్ధిని సైతం అంగీకరించకుండా నిత్యం తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటున్న బీజేపీ పార్టీలకు ప్రజలు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు. స్థానికంగా అనునిత్యం ప్రజల్లో తనను ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేవలం ఓట్లప్పుడు మాత్రమే వచ్చే కాంగ్రెస్, బీజేపీని నమ్మవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు సుగుణాకర్ రెడ్డి, పశ్చిమ నియోజకవర్గ కన్వినర్ జనార్ధన్ గౌడ్, డివిజన్ ఇంచార్జ్ వీరేందర్, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.